www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 08 పుటలు : 52

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి మార్గశిర బహుళ పాడ్యమి

16-22 డిసెంబర్ 2024

వెల : ₹20/-



## తెలుగు కథకు 120 ఏళ్లు

## జాగృతి చారిత్రక కథా కథనం

## విశ్వేశ్వరుడి రాక కోసం..

మరికొన్ని పుస్తక పరిచయాలు

పుస్తకోత్సవాలు, భారత చిన్నకథా దినోత్సవ ప్రత్యేక సంచిక

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

# ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్

జింగుర్తి (గ్రా), తాండూర్ (మం.). వికారాబాద్ జిల్లా., తెలంగాణా - 501 141

## మరియు విజ్ఞాన విహార పాఠశాలలు

విజయవాడ, నూతక్కి, విశాఖపట్టణం


## ఉద్యోగ ప్రకటన

**తేది: 25.11.2024**

| క్ర.సం. | ఉద్యోగం | అర్హతలు | వేతనం | పని స్థానం |
|---|---|---|---|---|
| 1 | క్రయ విక్రయాల నిర్వహకులు (Marketing Administrator) | • MBA (Agri/Finance/Marketing)<br>• కనీసం 2 సం.ల పని అనుభవం<br>• 35 సం.ల వయసు లోపు | రూ. 40,000* | ఉభయ తెలుగు రాష్ట్రాలు |
| 2 | వ్యవసాయం నిర్వాహకులు (Agriculture Field Supervisor) | • B.Sc /M.Sc (అగ్రికల్చర్/తత్సమానం)<br>• సేంద్రియ వ్యవసాయం పై కనీసం 1-2 సం.ల పని అనుభవం<br>• 35 సం.ల వయసు లోపు | రూ. 20,000* (ఉచిత వసతి సౌకర్యం కల్పించబడును) | వ్యవసాయ క్షేత్రం, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి |
| 3 | గ్రామీణ అభ్యుదయ ఉద్యోగులు (Volunteers for Progress of the villages) | • B.Sc /B.Com/B.A /తత్సమానం<br>• 30 సం.ల వయసు లోపు<br>• గ్రామీణ ప్రాంతాల్లో పని చేయడానికి కట్టుబడి ఉండటం<br>• తెలుగులో మాట్లాడటం & రాయడం వచ్చి ఉండాలి. | రూ. 20,000<br>శిక్షణ కాలం: 1 నెల (శిక్షణ కాలంలో కేవలం భోజనం & వసతి సదుపాయం కల్పించబడును) | ఉభయ తెలుగు రాష్ట్రాలలోని గ్రామీణ ప్రాంతాలు. |
| 4 | ఉపాధ్యాయులు (గణితం) | • సంబంధిత విషయాలలో / విభాగాలలో డిగ్రీ/ పిజి ఉత్తీర్ణతతో పాటు B.Ed పూర్తి చేసి ఉండాలి.<br>• పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత | రూ. 15,000-40,000 ( అనుభవం & నైపుణ్యత ఆధారంగా) | 1. సాందీపని గురుకులం, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి<br>2. శ్రీ నివేదిత గురుకులం, ఉంగుటూరు, గన్నవరం, కృష్ణ జిల్లా (ఆం.ప్ర.)<br>3. శ్రీ విజ్ఞాన విహార పాఠశాలలు, విజయవాడ, నూతక్కి, విశాఖపట్టణం |
| 5 | ఉపాధ్యాయులు (ఆంగ్లము) | | | |
| 6 | ఉపాధ్యాయులు (చరిత్ర) | | | |
| 7 | ఉపాధ్యాయులు (సంస్కృతం) | | | |
| 8 | గోశాల నిర్వాహకులు (Goshala Skilled Worker) | • కనీసం 1-2 సం.ల పని అనుభవం<br>• చదవడం, రాయడం వచ్చి ఉండాలి. | రూ. 15,000* (ఉచిత వసతి సౌకర్యం కల్పించబడును) | వ్యవసాయ క్షేత్రం, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి & కృషి విజ్ఞాన కేంద్రం – తునికి |
| 9 | హెర్బల్ ఉత్పత్తుల సాంకేతిక కార్మికులు (Skilled workers) | • 10th<br>• కుటీర పరిశ్రమలలో పని చేయగలిగిన వారు.<br>• శిక్షణ ఇవ్వబడును | రూ. 10,000<br>శిక్షణ కాలం: 1 నెల (శిక్షణ కాలంలో కేవలం భోజనం & వసతి సదుపాయం కల్పించబడును) | ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి & కృషి విజ్ఞాన కేంద్రం – తునికి |
| 10 | నైపుణ్యం కలిగిన కార్మికులు (Skilled Workers) | • వ్యవసాయ క్షేత్రంలో పూర్తి కాలం పనిచేయుటకు వ్యవసాయ అనుభవం కలిగిన వ్యక్తులు కావలయును.<br>• చదువుతో నిమిత్తం లేదు | రూ. 20,000-30,000 (వ్యవసాయం అనుభవం కలిగిన దంపతులకు ఉచిత వసతి సౌకర్యం) | వ్యవసాయ క్షేత్రం, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి & కృషి విజ్ఞాన కేంద్రం – తునికి |
| 11 | పంచకర్మ తెరపిస్ట్ (Panchakarma Therapist) | • 10+2 మరియు పంచకర్మ తెరపి కోర్సు సర్టిఫికేట్ కలిగి ఉండాలి. | రూ. 20,000-30,000 | ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి |
| 12 | కంప్యూటర్ అసిస్టెంట్ (Computer Assistant) | • ఏదైనా డిగ్రీ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.<br>• MS Office, Excel లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత<br>• MCA చేసిన వారికి ప్రాధాన్యత | రూ. 25,000-30,000 | ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి |

* అనుభవం మరియు అర్హత ఆధారంగా వేతనం పెంచే అవకాశం ఉంది. * శిక్షణ కాలంలో ఎటువంటి జీతం చెల్లించబడదు.

* ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తును (Resume) పోస్టు ద్వారా లేదా ఈ-మెయిల్ (contact@egvf.org) కు ఉద్యోగ ప్రకటన విడుదల అయిన నెలరోజుల లోపు పంపించగలరు.


* చిరునామా: చైర్మన్, కార్యనిర్వాహక భవనం, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్, జింగుర్తి (గ్రా), తాండూర్(మం.), వికారాబాద్ జిల్లా., తెలంగాణా - 501 141, ఫోన్.నెం : +91 91547 95529

చైర్మన్,
ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్,
జింగుర్తి

# దీపావళి నుండి సంక్రాంతి వరకు

## జాగృతి కానుక !

త్వరపడండి..

ధర్మరక్షణ కోసం, ఈ మట్టి పరిమళంతో వెలువడుతున్న పత్రిక జాగృతి...
1948లో ప్రారంభమై 77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ భావాల పత్రిక..జాగృతి..
గర్వించదగిన తెలుగు వారపత్రిక... ఎన్నో ప్రత్యేక సంచికలను వెలువరిస్తున్నది.

**ఇలాంటి పత్రికలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుతున్నాము**

~~850/-~~ 750/-

**నవంబర్ 1 నుంచి జనవరి 15 వరకు**
**సం॥ర చందాలో రూ.100/- మరియు**
**5 సం॥రాల చందాలో రూ.500లు**
**ప్రత్యేక తగ్గింపును అందిస్తుంది.**

~~4000/-~~ 3500/-

**కావున వెంటనే మీరు చందాదారులుగా చేరండి.. చేర్పించండి...**

సంవత్సర చందా రూ.750/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే
గూగుల్ లెన్స్‌తో స్కాన్ చేయండి.
లేదా క్రిందనున్న లింక్‌లను ఉపయోగించండి.

5 సం.రాల చందా రూ.3500/-
http://payit.cc/S18973

సం.ర చందా మ్యాగ్జిన్ పోస్టు
వెల : రూ.1374/-
https://payit.cc/S32796

**Jagriti Bank A/c details**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,
Hyderabad. IFSC : UTIB0002157,

వివరాలకు సంప్రదించండి
సర్క్యులేషన్ మేనేజర్ :
040-2756 1453
99599 97013

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించదానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.3500 సంవత్సర చందా రూ.750

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

రెండు మూడు దశాబ్దాల కాలంలో వచ్చిన నోబెల్ సాహిత్యం పురస్కారం, బుకర్ బహుమానం జాబితా ఒకసారి చూస్తే చాలా సంతోషిస్తాం. చరిత్ర పట్ల, చరిత్రను సృజనాత్మక రూపాలలో ఈ తరానికి మరింత చేరువ చేయడంలో వారికి ఉన్న శ్రద్ధ అందుకు కారణం. పురస్కారానికి ఎంపికైన రచనలలో 90 శాతం చారిత్రక నవలలే ఉంటాయి. మధ్య యుగాల నాటి చారిత్రక సంఘటనలతో నవలలు అందించినవారు కొందరు. సమకాలీన చరిత్ర ఆధారంగా రచనలు చేసినవారు మరికొందరు. వీటిలో భారతీయుల పేరు లేకపోవచ్చు. అయినంత మాత్రాన ఇక్కడ ఆ ఇతివృత్తాలతో నవలలు, కథలు రాలేదని కాదు. భారతదేశ చరిత్ర, సంస్కృతి, జీవన వైవిధ్యానికి, సంఘర్షణకి, సంక్షోభాలకి తగ్గట్టు మాత్రం రాలేదంటే అంతా ఒప్పుకోవాలి. జరిగిన ఆ ప్రయత్నం చాలదని కచ్చితంగా చెప్పవచ్చు.

ఇక్కడ చర్చిస్తున్నది ఫిక్షనల్ హిస్టరీ గురించి కాదు. పూర్తిగా సృజనాత్మక రచనల గురించే. చారిత్రక సందర్భాలు, ఆ సందర్భాలలో కీలకంగా ఉన్న చరిత్రపురుషులు, పరిణామాలు ఆధారంగా నవలగా అందించడం ప్రపంచమంతటా వెలుగొందుతున్న ప్రక్రియ. సామాజిక స్పృహ వంటి గీటురాళ్లకు తూగినా ఇక్కడ మాట్లాడేది పూర్తి కాల్పనిక సాహిత్యం గురించి కాదు. సమాజంలోని ఒక సమస్యను తీసుకుని స్థలకాలాలని ప్రస్తావించకుండా ఎక్కువ నవలలు సాగుతూ ఉంటాయి. వాటికి చదువరుల సంఖ్య కూడా తక్కువేమీ కాదు. కానీ సామాజిక పరిణామాలనూ, చారిత్రక పరిణామాలనూ వర్తమాన దృష్టితో నవలీకరించడం మంచి అభిరుచి. వాటిని చదవడం కూడా అలాంటిదే. 'వేయిపడగలు' నవల ఒక గొప్ప సామాజిక మార్పును ఆవిష్కరించింది. భూస్వామిక వ్యవస్థ నుంచి పెట్టుబడిదారి వ్యవస్థకు భారతీయ సమాజం రంగు మార్చుకుంటున్న సందర్భాన్నే విశ్వనాథ వారు చర్చించారని విమర్శకులు అంటారు. అందుకే ఆ మహా నవలలో విలువల పతనం గురించి ఎక్కువగా కనిపిస్తుంది. అందులో రచయిత బాగా గురిపెట్టిన అంశం కుటుంబ జీవనమే. అసలు మిగిలిన భారతీయ నాగరికత, సంస్కృతి ఏమైనా కుటుంబం అనేది ఉంటుంది అని ఆయన విశ్వాసం ప్రకటించారు.

**శాలివాహన 1946 శ్రీ క్రోధి మార్గశిర బహుళ పాడ్యమి**

## లోపలి పేజీలలో...




6లో

ముఖపత్ర కథనం

**జాగృతి చారిత్రక కథా కథనం**

ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి




26లో

ప్రత్యేక వ్యాసం
**గోదాదేవీ! నమోస్తుతే..**



50లో

# జాగృతి

## సంపాదకీయం

# చారిత్రక రచనలు అవసరం

పూర్తిగా చారిత్రక అంశాలతోనే నవలలు రాసినవారు అడవి బాపిరాజు, నోరి నరసింహశాస్త్రి వంటివారు కనిపిస్తారు. గోన గన్నారెడ్డి (బాపిరాజు) కాకతీయుల కాలం మీద వచ్చిన చారిత్రక నవల. 'నారాయణరావు' గాంధీజీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైన వ్యక్తి నాయకుడిగా చిత్రించిన నవల. నోరి నరసింహశాస్త్రి కవిద్వయం, రుద్రమదేవి, నారాయణభట్టు వంటి నవలలు కూడా అలాంటివే. చరిత్రలో కాలాన్ని, ఆ కాలం పాత్రలనీ కూడా స్వీకరించి వీరు రాసిన నవలలు ఉన్నాయి. 'మాలపల్లి' స్వాతంత్ర్యోద్యమ ఛాయలు కలిగిన నవల. అలాంటి నవల చిత్రించిన ఉన్నవ కలం నుంచి మరెన్నో వచ్చి ఉండవలసిందని అనిపిస్తుంది. మహీధర 'కొల్లాయి గట్టితేనేమి!' గాంధీజీ జాడ మాత్రమే ఉన్న నవల. వట్టికోట ఆళ్వార్‌స్వామి 'ప్రజల మనిషి' నిజాం నిరంశకుశత్వం గురించి కొద్దిగానే పరిచయం చేస్తుంది. వీటన్నిటికి పరిమితులు ఉన్నాయనే అనిపిస్తుంది. కథ, నవల కంటే నాటక సాహిత్యమే చారిత్రక వస్తువులను ఎక్కువ స్వీకరించింది. పల్నాటి యుద్ధం, బొబ్బిలి యుద్ధం, అల్లూరి వంటి చరిత్ర ఘట్టాలు రంగస్థలంతో కొంత మేర తెలుగువారికి పరిచయం చేశాయి.

మొత్తం భారతదేశంలో, లేదా దక్షిణాదిన, ముఖ్యంగా తెలుగు ప్రాంతాలలో ఎన్నో గొప్ప చారిత్రక పరిణామాలు చోటు చేసుకున్నాయి. వీటి స్వరూప స్వభావాలను పరిపూర్ణంగా చర్చిస్తూ, చిత్రిస్తూ వచ్చిన నవల ప్రాచుర్యం పొందిన దాఖలాలు మాత్రం లేవు. ఇందుకు దేశ విభజన ఉదంతం మినహాయింపు. ఆ పరిణామం మీద, అందులోని విషాదం మీద విశేషంగా సృజనాత్మక సాహిత్యం వచ్చింది. చరిత్రకు ఛాయ సాహిత్యం అన్న సూత్రం ఈ సాహిత్యానికి సరిగ్గా సరిపోతుంది. ఈ సందర్భంగా మనం కొన్ని ప్రశ్నలు వేసుకోవచ్చు. సమీప గతంలో, అంటే ఈస్టిండియా కంపెనీ, తరువాత బ్రిటిష్ ఇండియాలో ఎన్నో పోరాటగాథలు ఉన్నాయి. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం 1857 విస్తృత కాన్వాస్ ఉన్న పరిణామం. దక్షిణ భారతదేశంలోను దాని ప్రభావం కనిపించింది. జలియన్ వాలా బాగ్ మీద దేశమంతటికీ తెలిసిన నవల ఏదీ రాలేదు. ఇది ప్రపంచంలోనే అత్యంత విషాద ఘట్టంగా నమోదైంది. గాంధీజీ జీవితం ఆధారంగా మంచి నవల వచ్చిందని చెప్పలేం. నెహ్రూ, పటేల్, సావర్కర్, నేతాజీ బోస్, అంబేద్కర్.. వీరందరి జీవితాలు ఆధారంగా నవలలుగా వస్తే ఎంతో బాగుండునని అనిపిస్తుంది. ఇక రైతాంగ పోరాటాలు, గిరిజన పోరాటాల సంగతి చెప్పనక్కర లేదు. వీటిలో బీర్సా ముండా గాథకు మినహాయింపు. మహాశ్వేతాదేవి మంచి నవల అందించారు. చాలా చరిత్రలు ఇంకా ప్రజలకు చేరువ కావలసి ఉంది.

శంకరాచార్య సుదూర గతంలోని వారు. అయినా చక్కని నవలలు వచ్చాయి. ఆయన ఆత్మను అద్భుతంగా ఆవిష్కరించారు రచయితలు. ఇటీవలి చరిత్ర ఇతివృత్తంగా నవలలు రావడం లేదు, ఎందుచేత? చరిత్ర గ్రంథాలు కార్యకారణ సంబంధాన్ని చెబుతాయి. తేదీలు, వరస క్రమం, ఫలితాలే అవి చూస్తాయి. కానీ నవల అంత పెద్ద విషాదంలో ఒక చిన్న కుటుంబం, ఒక చిన్న బాలుడు, ఒక తల్లి, ఒక వృద్ధుడు వంటివారి వ్యక్తిగత జీవితాన్ని నమోదు చేస్తుంది. ఏ సృజనాత్మక రచన అయినా ఈ పని చేస్తుంది. ఒక చారిత్రక పరిణామం ప్రభావం కాలం మీద సుదీర్ఘంగా ఉంటుంది. దేశ విభజన ఫలితాలు ఇప్పటి వరకు భారత్‌ను వెంటాడుతూనే ఉన్నాయంటే సత్యదూరం కాదు. కచ్చితమైన వాస్తవం. కాబట్టే చారిత్రక ఘట్టాల ఆధారంగా సృజనాత్మక రచనలు రావలసిన అవసరం ఎప్పుడూ ఉంది. మనిషి గతం నుంచి నేర్చుకుంటూనే ఉండాలి కదా! అది కాంతా సమ్మితంగా చెబితే మంచిది. ★

16 డిసెంబర్ 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




32లో

కథ

**విజయదశమి**

– రత్నం





| | | |
|---|---|---|
| చిన్నకథ (కథానిక) | – | 16 |
| తెలుగు కథకు 120 ఏళ్లు | – | 18 |
| తెలుగు కథల్లో ఈనాటి ధోరణులు | – | 23 |
| ప్రపంచ పోటీకి వెళ్లిన తెనుగు కథలు | – | 28 |
| జ్ఞాన కౌముదిలో పుస్తకాల పండుగ | – | 36 |
| భారత జిమ్నాస్టిక్స్ 'ధీర' దీప కర్మాకర్! (క్రీడ) | – | 43 |
| బాంగ్లాదేశ్ హిందువులకు సంఘీభావంగా.. | – | 44 |
| బాలజాగృతి | – | 46 |
| వారఫలాలు | – | 48 |
| పదరసం | – | 49 |

# జాగృతి

**చరిత్ర ఆధారంగా సృజనాత్మక సాహిత్యం నిర్మించుకోవడం అత్యున్నత రచనా ప్రక్రియగా చెబుతారు. మన వైభవానికీ, సామాజిక, రాజకీయ సమస్యలకీ మూలాలు చరిత్రలోనే లభిస్తాయి. ముందు తరం ఆత్మను, అది పడిన క్షోభను, వినిపించిన ఘోషను మన కాలం మీద నిలబడి ఆలకించడమే చరిత్ర రచన అంటే. వైభవం ద్వారా స్ఫూర్తినీ, చరిత్ర మిగిల్చి వెళ్లిన సమస్యల నుంచి పాఠాలనీ గ్రహించడం వర్తమాన తరాల బాధ్యత. అప్పుడే చారిత్రక రచనలకు సార్థకత. చరిత్రకు సాహిత్యం ఛాయ వంటిదంటారు. అలాగే గతంతో వర్తమానం సంభాషిస్తూనే ఉంటుంది. గతపు హృదయంతో, వర్తమాన కాల హృదయాన్ని సంయోగించే శక్తి చరిత్రకు ఉంది. తేదీలూ, కార్యకారణ సంబంధాలతో ఉండే చరిత్ర మేధస్సుకు పరిమితం. చరిత్రకు ఛాయగా చెప్పే సాహిత్యం లేదా సృజనాత్మక రచన హృదయాన్ని తాకుతుంది.**

జాగృతి వారపత్రిక స్థాపనకు చరిత్రాత్మకమైన నేపథ్యం ఉంది. చరిత్ర పాఠాల నుంచి స్వతంత్ర భారత నిర్మాణం జరగాలన్న ఆశయంతో ఆవిర్భవించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆశయానికి అక్షరరూపం ఇచ్చే ఉద్దేశంతో, ఉడతా భక్తిగా సాయమందించే లక్ష్యంతో ఆరంభమైన పత్రిక ఇది. అందుకే చరిత్రకు ప్రత్యేక స్థానం ఇచ్చింది. చరిత్ర వ్యాసాలే కాదు, చరిత్రతత్త్వం గురించీ, రచనా విధానం గురించీ, అందులోని ధోరణుల గురించీ కూడా జాగృతి రచనలను అందించింది. తెలుగులో ఏ పత్రికా ప్రచురించనన్ని చారిత్రక కథలను ఉద్యమ స్ఫూర్తితో జాగృతి ప్రచురించిందంటే అతిశయోక్తి కాదు. డిసెంబర్ 18, 1948న జాగృతి తొలి సంచిక వెలువడింది. వెనువెంటనే (గాంధీజీ హత్య నేపథ్యంలో) నిషేధించారు. నాలుగు వారాల తరువాత నిషేధం తొలగి 22.1.1949న సంచిక వెలువడింది. తొమ్మిది పేజీలతో వచ్చిన ఈ సంచికలో ఒకటిన్నర పేజీ (టాబ్లాయిడ్ సైజు) కథకు కేటాయించారు. అది కూడా చారిత్రక కథ. అదే 'ఆహుతి'. రచన కీసర యోగానందశర్మ. బహుశా ఇదే జాగృతి వెలువరించిన తొలి కథ. తొలి చారిత్రక కథ కూడా.

ఆ కథలను పరామర్శించడానికి వెళ్లే ముందు ఒక్క అంశం పరిగణనలోనికి తీసుకోవాలి. చరిత్ర ఆధారంగా చేసే సృజనాత్మక రచనలు ప్రధానంగా రెండు ధోరణులలో ఉంటాయి. ఇతివృత్తంగా తీసుకున్న కాలఖండం, అప్పటి వ్యక్తులతోనే, కాస్త కల్పన జోడించి, అందివ్వడం. సృజనాత్మక రచనగా మలచడానికి ఆ మాత్రం స్వేచ్ఛ రచయిత తీసుకోవడం పరిపాటి. ఒక కాలాన్ని గాని లేదా చారిత్రక ఘట్టాన్ని కాని తీసుకుని కల్పిత పాత్రలతో దానికి కథ లేదా నవల రూపం ఇవ్వడం మరొక పద్ధతి. చరిత్రపురుషులను పాత్రలుగా స్వీకరించి నేపథ్యాన్ని రచయిత ఇష్టం మేరకు తీసుకునే పద్ధతి కూడా ఉంది. చరిత్ర రచనలో కొన్ని పంథాలు ఉన్నట్టే, చరిత్రను సృజనాత్మక రచన ద్వారా ఆవిష్కరించి నప్పుడు కూడా కొన్ని ధృక్పథాలు సహజంగానే చోటు చేసుకుంటాయి. లేకుంటే ఆత్మను కోల్పోతాయి. అందులో జాతీయవాద స్పృహ ఒకటి. వాస్తవానికి భారతదేశ చరిత్ర ప్రధానంగా విదేశీయుల మీద జరిగిన పోరునే ఆవిష్కరిస్తుంది. ఈ పోరుకు నేపథ్యం మళ్లీ ఇక్కడి అనైక్యత. ఆ ఘట్టాలలో జాతీయవాదం ఏదో ఒక రూపంలో వ్యక్తం కావడం అనివార్యమే కూడా. జాగృతి ప్రచురించిన చారిత్రక కథలు జాతీయవాద దృక్పథంలోనే సాగాయి. చరిత్ర అంటే పాఠాలు నేర్పేదిగా చూడడం, నువ్వు ఎక్కడకి వెళ్లాలో తెలియాలంటే ఎక్కడ ప్రయాణం ఆరంభించావో తెలియాలన్న సూత్రాలను నమ్మి నడిచాయి.

ప్రతి కథ ఒక చారిత్రక మలుపును చూపుతుంది. చర్చిస్తుంది. చరిత్ర నుంచి తీసుకోవలసిన ప్రధాన పాఠం జాతి ఐక్యత అన్న తాత్త్వికతనే అందిస్తుంది. మనం కోల్పోయినదేమిటో తెలుసుకోవాలని ప్రబోధిస్తుంది. తప్పంతా విదేశీయుల మీదకు నెట్టడమే కాదు, మన బంగారం మేలిమిని చెబుతూ గీటురాయి పాత్రను కూడా పోషించాయి. కథలలో కనిపించే ఆ సత్యనిష్ఠ వందనీయం. మొదటి కథల ద్వారానే జాగృతి చారిత్రక కథల ఉద్దేశం ఏదో ప్రకటించుకున్నారు.

## వరసగా ఎనిమిది కథలు

'ఆహుతి' తరువాత వరసగా ఏడువారాలు ప్రచురించిన కథలన్నీ చారిత్రిక ఇతివృత్తాలతో కూడినవే కావడం చరిత్ర అనే అనాలి. అవి– 'గురు ముక్తేశ్వర్' (రత్నం/29.1.1949, 5.2.1949 రెండువారాలు), 'ఆత్మార్పణ' (రత్నం/ 12.2.1949), 'మౌనసందేశం' (రత్నం/19.2.1949), 'వీరబైరాగి' (వి. జయరామ్/ 5.3.1949), 'పరంపరాగతం' (రత్నం/12.3.1948). 19.3.1949 సంచికలో కథ ప్రచురించలేదు. 'త్యాగం' (రత్నం/ 30.3.1949), 'ఇందుపుర దుర్గము' (దాశరథి కృష్ణమాచార్యులు/ 9.4.2949). తొమ్మిదో కథ 'మంగళసూత్రాలు' సాంఘిక ఇతివృత్తం. మళ్లీ పదో కథ 'న్యాయం' (మధుకర్ ఖేర్ హిందీకథకు రత్నం స్వేచ్ఛానువాదం/ 30.4.1949).

మరాఠా రాజ్యంలో శివాజీ తరువాత మూడోతరం పాలకుల కాలం నాటి ఇతివృత్తంతో



# చారిత్రక కథా కథనం

కీసర యోగానందశర్మ అందించిన కథ 'ఆహుతి'. ఈ ధర్మం కోసం, ఈ దేశం కోసం శివాజీ మళ్లీ మళ్లీ పుడుతూనే ఉండాలి. కానీ పక్క ఇంట్లో పుట్టాలి అన్నది మరాఠా నేల మీద వినిపించే నానుడిగా చెబుతారు. దీనిని పూర్వపక్షం చేసే రచన ఆహుతి. తన మనుమడు ఖండూతో కలసి వచ్చిన వృద్ధురాలు సుఖూబాయి పేష్వాతో అన్నమాటలే ఇందుకు నిదర్శనం. 'స్వాతంత్ర్య పోరాటానికి నా యింటివాడు ఒక్కడూ లేకపోతే ఎలా?' అన్నదామె. ఇంతకీ ఖండూ ఒక బాలుడు. అతడి తాత శివాజీ రక్షణలో చనిపోయాడు. తండ్రి పోయిన యుద్ధంలోనే శివాజీ వారసుని రక్షణ కోసం మరణించాడు. ఇక మిగిలింది ఈ కుర్రవాడు. మంచి ఎత్తుగడ, ముగింపులతో, సరళమైన భాషతో కథను నడిపించారు.

'గురు ముక్తేశ్వర్' పెద్ద కథ. రచయిత రత్నం (బుద్ధవరపు వెంకటరత్నం, జాగృతి వ్యవస్థాపక సంపాదకులు. పత్రిక కథా సాహిత్యానికి ఎనలేని సేవ చేశారు). పశ్చిమ పంజాబ్‌లో ఫిరోజ్‌పూర్ దగ్గరి గురు ముక్తేశ్వరం లేదా ముక్తి సరస్సు వెనుక ఉన్న రక్తతర్పణం గురించి చెప్పే గాథ. మొగలు సేనాని వజీర్‌ఖాన్‌తో గురు గోవింద్ సింగ్ శిష్యులు చేసిన సమరమే ఇందులో ఇతివృత్తం. మొగలుల సేనాని సిక్కు విప్లవకారుల వెంట పడగా, తట్టుకోలేని నలభయ్ మంది గురువును వదిలి ఇళ్లకు వెళ్లి పోయారు. కానీ వారి ఇల్లాళ్లు మీ కత్తులు మాకు ఇవ్వండని చెప్పి వారే యుద్ధానికి వెళ్లారు. వెంట ఆ నలభయ్ మంది కూడా ధైర్యం తెచ్చుకుని వెళ్లారు. అంతా మరణించారు. మొదటి రెండు కథలూ హిందూధర్మం మీద మొగలుల దాష్టీకాల గురించి, దానికి ప్రతిఘటన ఎదురైందన్న వాస్తవాన్ని వర్ణించాయి.

12.2.1949 సంచికలో ప్రచురించిన కథ 'ఆత్మార్పణ'. ఇది కూడా సిక్కుల వీరత్వాన్ని చెప్పింది (రచన, రత్నం). గురుగోవిందుని కుమారులు ఇద్దరూ ఆనందదుర్గం దగ్గర చూపిన ధైర్య సాహసాలతో శత్రుసేనలు వెన్ను చూపడం ఇందులో ఇతివృత్తం. మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ మతోన్మాదం ఎలా ఉండేదో, నాటి రాజపుత్రులలో ఆత్మగౌరవం ఎలా నీరు గారిపోయిందో చెప్పే కథ 'వీర బైరాగి'. బందా బహదూర్ అనే ఈ సిక్కు వీరుడి కొడుకుని మొగల్ దర్బారులోనే నరికి చంపడం ఇందులో ఇతివృత్తం. 1949, ఫిబ్రవరి 19, 26 తేదీల సంచికలలో వెలువడిన మరొక పెద్ద కథ 'మౌన సందేశం'. ఇది కూడా రత్నం రచనే. ఇందులో దుర్గం చేత కథ చెప్పించడం విశేషం. సింహగఢ్‌ను స్వాధీనం చేసుకోవడంలో తానాజీ పాత్ర, యశ్వంత్ అనే ఉడుం పాత్రలను అద్భుతంగా చిత్రించారు. స్వధర్మ కోసం శివాజీ చేస్తున్న ప్రయత్నంలో ఉడుం నిర్వహించిన పాత్రను, రామసేతువు నిర్మాణంలో ఉడుత చేసిన సాయంతో రచయిత పోల్చారు.


'పరంపరాగతం' కథ (12.3.1949) మరాఠా వీరుల మధ్య ఆంగ్లేయుల మూలంగా తలెత్తిన విభేదాలు, తరువాత సర్దుబాట్లు వర్ణించింది. శివాజీ నుంచి సాహూ మహరాజ్ వరకు అన్నీ తెలిసిన ఒక వృద్ధుడి చేత రచయిత రత్నం ఈ కథ చెప్పించారు. శివాజీ ధర్మనిష్ఠ గురించి చెప్పే కథ 'న్యాయం' (30.4.1949). మన ధర్మానికి పూర్తి రక్షణ ఉండాలంటే ముస్లింలను ఈ దేశం నుంచి పంపించివేయాలని అంటాడు శంభాజీ. అది హిందూ ధర్మ మౌలికతకే విరుద్ధమని అందుకు శివాజీ సమాధానం. అలాగే అనంతరావ్ అనే సర్దార్ వ్యాపారులను వేధించినందుకు కొరడా దెబ్బలు శిక్షగా విధించాడు శివాజీ.

ఒక సంక్షుభిత దేశంలో, విచ్ఛిన్న మవుతున్న సాంస్కృతిక రక్షణోద్యమంలో కుటుంబం ఎంతటి విషాదాన్ని భరిస్తూ మనుగడ సాగిస్తుందో చెప్పిన కథ 'త్యాగం'. వృద్ధాప్యం పేరుతో ఒకరిని పేష్వా ఉద్యోగం నుంచి తొలగిస్తాడు. అతడు పేష్వాను తన ఇంటికి భోజనానికి పిలుస్తాడు. ఉద్యోగం నుంచి తీసేసినా ఆతిథ్యం ఇవ్వగోరడం ఏమిటో పేష్వాకి అర్థం కాదు. అయినా వెళతాడు. ఉద్యోగం నుంచి తొలగించిన ఆ వృద్ధుడి ఏడుగురు కోడళ్లు వడ్డిస్తారు. ఏడుగురూ వితంతువులే. వారి భర్తలంతా మరాఠా రక్షణ కోసం జరిగిన యుద్ధాలలో కన్ను మూసినవారే. ఇది కూడా రత్నం రచనే. నిజాం, రజాకార్ క్రౌర్యం గురించిన ఒక జైలు జ్ఞాపకమే– 'ఇందుపుర దుర్గము' కథ. రచన దాశరథి కృష్ణమాచార్యులు.

### అలెగ్జాండర్‌తో ఆరంభం

అలెగ్జాండర్ మొదటిగా భారత్ మీద దండయాత్రకు వచ్చాడు. ఇతడు విశ్వవిజేత బిరుదం కోసం అర్రులు చాచేవాడని చరిత్ర చెబుతుంది. విశ్వమంతా జయించినా ఇక్కడ విజయం సాధించ లేదని, భగ్న హృద యంతో వెనుదిరి





చాణక్య-చంద్రగుప్త

గాడని ఒక వాదన. ఆ అంశాన్ని తీసుకుని రాసిన కథ ‘పరాజయం’ (లంక నారాయణరావు/5.10.1960). జాన్ ఓ హింద్ రచనకు స్వేచ్ఛాను వాదం. అలెగ్జాండర్‌కు నిరాశే మిగిలిందనీ, విజయం సాధించకుండానే వెనుదిరిగాడనీ, ఇందుకు చంద్రగుప్తమౌర్యుడి వ్యూహం కారణమనీ ఈ కథ చెబుతుంది.

‘వీరులు’ కథ (జి.ఆంజనేయులు/3.5.1963) కూడా అలెగ్జాండర్ దండయాత్ర కాలం నాటిదే. ఇందులో చరిత్ర కంటే కల్పనదే పైచేయి. అలెగ్జాండర్‌కు అంభి మోకరిల్లిన సంగతి నిజం. ఆయన చెల్లెలు (అమర)ను పురుషోత్తముని భార్యగా చిత్రించి కథ నడిపారు. చివర అమరను అలెగ్జాండర్ సోదరి అని సంబోధించి, యుద్ధాలు విరమిస్తానని చెబుతాడు. నిజానికి అలెగ్జాండర్ అస్త్ర సన్యాసానికి అమర మాత్రమే కారణం కాదు. అనతికాలంలోనే చనిపోతావని ఒక యోగి జోస్యం చెప్పినట్టుగా రచయిత సన్నివేశ కల్పన చేశారు. ఆది నుంచి ఉన్న అంతర్గత వైరాలు విదేశీ పాలనకు ఎలా దోహద పడుతున్నాయో చెప్పడమే కథకుని ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తుంది. ‘మరువదగని యాత్ర’ (కేఆర్‌కే మోహన్/21.12.1962)కు కూడా అలెగ్జాండర్ దండయాత్రే ఇతివృత్తం. ఈ కథలో ఇచ్చిన సమాచారం విస్తుగొలుపుతుంది. అలాగే అలెగ్జాండర్‌కు భారత్ మీద ఎంతో గౌరవం ఉన్నట్టు చిత్రించారు రచయిత.

**చాణక్య-చంద్రగుప్తుల అనుబంధం**

అలెగ్జాండర్ దండయాత్ర పెద్ద పరిణామమా? లేక మగధలో నందవంశాన్ని నిర్మూలించి చాణక్యుడు మౌర్య వంశాన్ని ప్రతిష్ఠించడం పెద్ద మలుపా? యవనులు పంజాబ్ దాటి రాలేదు. హిందూ రాజుల అనైక్యత ఆది నుంచి ఉన్న రుగ్మతేనని చెప్పడం వరకే ఆ దండయాత్ర ఫలశ్రుతి. ఏమైనా మౌర్య వంశ స్థాపన ఘట్టాన్ని చరిత్ర పుస్తకాలలోనే కాకుండా, తరం తరువాత తరం స్మరించుకుంటున్నది మాత్రం చాణక్య-చంద్రగుప్త చారిత్రక కథనాలనే. ‘అర్థశాస్త్రం’ రచయితగా చాణక్యుడు లేదా కౌటిల్యుడి ప్రాసంగికత నేటికీ అనివార్యమౌతున్నది కూడా. ఆ కాలం, పరిణామాల జాడ చరిత్ర మీద అంత దీర్ఘంగా ఉంది. ‘తండ్రీకొడుకులు’ (మార్తి శ్రీనివాసరావు/13.10.1949), ‘మహామంత్రి’ (వీటూరి రాధాకృష్ణశర్మ/1.2.1957), ‘మారణాస్త్రం’ (జి.ఆంజనేయులు/18.5.1962) మౌర్య వంశ స్థాపన ఘట్టాలను, పాలనను వర్ణించిన కథలు. ‘తండ్రీకొడుకులు’ కథలో వ్యక్తి లేదా దేశం- ఏది ముఖ్యం అన్న చర్చను రచయిత తీసుకువచ్చారు. ఇంద్రసేనుడు, అజిత్‌సేనుడు తండ్రీకొడుకులు. చాణక్యుడి అఖండ రాష్ట్ర స్థాపన ఉద్దేశం అర్థం కాలేదంటాడు అజిత్‌సేనుడు. వ్యక్తికి ఉన్న ప్రాముఖ్యాన్ని గుర్తించే వరకు సమాజానికి మహత్వం ఎలా సిద్ధిస్తుంది అని ప్రశ్నిస్తాడు. ఇందుకు వ్యక్తుల అభిప్రాయాల కంటే వారి మధ్య పరస్పర ఆత్మీయతనే తాను కోరుకుంటున్నానన్నది చాణక్యుడి సమాధానం. ఇదే మన సంస్కృతికి ఆదర్శం అంటాడు కూడా. అయితే సెల్యూకస్ భారత్‌పై దండయాత్రకు వచ్చినప్పుడు అజిత్ రాజద్రోహం తలపెడతాడు. అంతిమంగా ఆత్మహత్య చేసుకుంటాడు. ‘మారణాస్త్రం’ కథ విషకన్య పాత్ర ఆధారంగా రాశారు. ‘మహామంత్రి’ కథ చాణక్యుని ప్రతిభ, సెల్యూకస్ దండయాత్రలతో సాగుతుంది.

మౌర్య వంశ పాలకుడు అశోకుడి చరిత్ర గురించి నిగూఢమైన విషయాలు ఉన్నాయి. అయినా కళింగయుద్ధం భారతదేశ చరిత్రలో, బౌద్ధం వ్యాప్తి విషయంలో కీలకమైనదే. ఒక మహా రక్తపాతం తరువాత అహింసామూర్తి బయటి ప్రపంచానికి తెలిశాడు. ఆ రక్తపాతానికి కారకుడైనట్టు చెప్పే అశోకునితో అది జరగడమే వైచిత్రి. అశోకుడు పదవికి రావడం మీద కూడా వివాదం ఉంది. సోదరులను చంపి వచ్చాడు కాబట్టి కాలాశోకుడు, చండాశోకుడు అన్న అనధికార బిరుదులు వినిపిస్తాయి కూడా. ‘కఠినశిల కరిగింది’ (సీహెచ్ చౌదరి/7.9.1962) కథ కళింగ యుద్ధానంతర దృశ్యాన్ని సృజనాత్మక పరిధిలో బలంగా ఆవిష్కరించే ప్రయత్నం చేసింది. సమరోత్సాహంతో ఉన్న అశోకుడి దగ్గరకి ఒక మహిళ వస్తుంది. మహా విజేతవి కాబట్టి ఒక కానుక తెచ్చాను అంటుంది. చూస్తే అదొక చిన్నారి మృతదేహం. అసలు యుద్ధం ఎందుకో తెలియని అమాయకుల శవాలు రణస్థలమంతా పడి ఉన్నాయి. వాళ్లు ఒక విశ్వాసంతో చనిపోయారు. ఈ చిన్నారి తండ్రి మీద బెంగతో చనిపోయింది. మారిన మనసుతో వెళ్లిన అశోకుడు శవాలను, క్షతగాత్రులను చూసి రెండు కన్నీటిబొట్లు రాల్చినట్టు చెప్పి కథ ముగించారు.

అశోకుని చరిత్రలో మరొక వివాదం- ముదిమిలో ఆయన ఒక యౌవనవతిని వివాహం చేసుకున్నాడు. ఆమే తిష్యరక్షిత అంటుందీ కథ (‘తిష్యరక్షిత’, వీటూరి రాధాకృష్ణశర్మ/3.6.1955). పటుత్వంతో సాగే కథ. అశోకుడు నిత్యం గంటల తరబడి పూజించే బోధివృక్ష శాఖ విరిగి కనిపిస్తుంది. ఆరా తీస్తే ఆ పని ముద్దుల భార్య తిష్యరక్షిత చేసినట్టు బయటపడుతుంది. ‘బౌద్ధ న్యాయస్థానం’లో ఆమెను బంధించి విచారిస్తారు. ఆ పని తానే చేశానని అంగీకరిస్తూ, ఎందుకు చేయవలసి వచ్చిందో తిష్యరక్షిత వివరిస్తుంది కూడా. నిజానికి ఇదంతా బౌద్ధం మీద తిరుగుబాటు. బౌద్ధం స్వీకరించిన నాటి నుంచి చక్రవర్తికి రాజ్యం పట్టిందా? రాణులు పట్టారా? అన్నదే ఆమె ప్రశ్న. అహింస పేరుతో సైన్యాన్ని తగ్గించారు. ఫలితం రాజద్రోహుల కుట్రలు పెరిగాయి. తిరుగుబాటు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇదే కొనసాగితే భారతదేశానికి భవిష్యత్తు లేదు, అందుకే చక్రవర్తి మనసు మళ్లించడానికి ఈ పని చేశానని చెప్పింది. అయినా ఆమెకు బలవంతపు మరణం విధిస్తాడు అశోకుడు. మీరు విధించనక్కర లేదు, నేనే మరణం తెచ్చుకుంటానని, తనను బంధించిన స్తంభాన్ని బలంగా ఊపుతుంది. దాని మీది నుంచి ఒక శిల పడి ఆమె తల పగిలిపోతుంది. ఈ కథ అంతంలో రచయిత రాసిన వ్యాఖ్య అద్భుతమే. అది-చరిత్రలో మరుగున పడిన కథనాలు ఎన్నో! తిష్యరక్షిత జోస్యం అనుకున్నా లేదా శాపం అనుకున్నా మౌర్యవంశం పతనమైంది. ఆ వంశాన్ని కూల్చి శుంగులు రాజ్యానికి వచ్చారు. వీరు వేద ప్రమాణాన్ని అంగీకరించిన పాలకులు. బౌద్ధం వెనుకపడి, వైదికధర్మం ముందుకు వచ్చింది.

‘రాగజ్యోతి’ (పురాణపండ రంగనాథ్/15.1.1968) పుష్యమిత్రశుంగుని కాలంలో జరిగిన కళాపోషణ గురించి ప్రధానంగా చెబుతుంది. అయితే ఇందులో సౌందరనందనం (బుద్ధ చరిత్ర) రాసిన అశ్వఘోషుడు, ప్రభాదేవి ప్రేమకథ మరొక పార్శ్వం. నిజానికి ప్రభాదేవి పుట్టుకతో హిందూ వనిత కాదు. గ్రీకు జాతీయురాలు. వ్యాపార నిమిత్తం వచ్చి మగధలో స్థిరపడిన ఆ కుటుంబం ఈ సంస్కృతిలో మమేకమైందని చెబుతారు రచయిత. కవితాత్మకంగా కథ నడిపారు.



అలెగ్జాండర్

## శాతవాహనులు, బౌద్ధం

తెలుగువారి చరిత్ర, సామాజిక, సాంస్కృతిక, మత పరిణామాలే ఇతివృత్తాలుగా జాగృతిలో అనేక కథలు ప్రచురించినవారు ముదిగొండ శివప్రసాద్. ప్రధానంగా బౌద్ధం పతన దశలను ఆయన కథలుగా మలిచారు. శాతవాహనుల చరిత్ర నుంచి కూడా ఇతివృత్తాలు స్వీకరించారు. 'హోలాక' (25.4. 1966) కథ బౌద్ధం మీద వైదిక మతం తిరుగు బాటును చెబుతుంది. విజయపురి (నేటి నాగార్జున కొండ) రాజధానిగా తెలుగు ప్రాంతాలను మూడు నాలుగు శతాబ్దాలలో ఏలినది ఇక్ష్వాక వంశం. వీరు ప్రధానంగా శైవమతాన్ని ఆదరించి పోషించారు. హోలాక ఒక పండుగ. అదే రోజు ఈ కథాకాలం నాటి పాలకుడు వీరపురుషదత్తుడి జన్మదినం కూడా. అందుకే భిదంతపద్మపాదుడనే బౌద్ధపండితుడు రాసిన 'వీపురుషదత్త విజయము' అనే నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఆ నాటకశాల భరతముని సిద్ధాంతం ప్రకారం రంగశీర్షమనే పద్ధతిలో నిర్మాణం కాలేదు. కొంత శకుల వాస్తు ఉంది. అందుకు కారణం పట్టపురాణి భట్టారిక శకుల ఆడపడుచు. ఆ నాటక ఇతివృత్తం బౌద్ధులు శైవమతాన్ని ధ్వంసం చేయడం. దీనితో తిరుగుబాటు జరిగింది. ఏనుగు మీద రాజు వెళ్లే దృశ్యంతో నాటకం ముగుస్తుంది. మొదట రాజు వచ్చిన ఏనుగు మీద ఎవరో మండిం చిన గుడ్డలు వేశారు. అది బెదిరిపోయింది. ప్రజల ఆగ్రహాన్ని భరించలేక రాజు దాని మీద ఎక్కాడు. రచయిత రాసినట్టే ముగిసింది నాటకం. కానీ రాజు తల తెగి పడింది.

ఆచార్య ముదిగొండ అందించిన ఇతర చారిత్రక కథలు–'అంటియోకస్' కథ (11.4.1966) శాతవాహనుల కాలపు ఇతివృత్తంతో వెలువడింది. 'సప్తశతి' (9.5.1966) హాలుని గాథే. 'మహామాంత్రి కుని కథ' (30.5.1966), 'ఘనీభవించిన స్వప్నం' (11.7.1966), 'కాలకుని కుట్ర' (18.7.1966), 'భూకంపానికి ముందు' (25.7.1966), 'ఆహుతి' (22.3.1966).

బౌద్ధం పతనం మీద ముదిగొండ రాసిన మరొక కథ 'మాధ్యమిక' (28.3.1966). ఆంధ్రదేశం నుంచి బౌద్ధం అంతర్ధానం కావడానికి బాటలు వేసిన ఒక సమావేశం ఈ కథకు ఆధారం. పారావత విహారంలో ఆచార్య నాగార్జునుడు, గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి వంటి చరిత్రపురుషులంతా ఆ సభకు వచ్చారు. ఇతర దేశాల నుంచి కూడా వచ్చారు. బ్రాహ్మణమతం దాడికి తట్టుకోలేక చతికిల పడుతున్న బౌద్ధాన్ని రక్షించడానికి సూచనలు చేయమని కోరతాడు శాతకర్ణి. రాను రాను సభ రణరంగమైంది. ఆరామాలు ఎందుకు పతన మైనాయో కూడా అవమానకరమైన తీరులో అక్కడి నుంచి వచ్చినవారు ఏకరువు పెడతారు. చివరికి బ్రాహ్మణమత మనుగడ



వెనుక రహస్యం విగ్రహా రాధనేనని నాగార్జునుడు తేలుస్తాడు. తాను రాసిన 'మూల మాధ్యమిక శాస్త్ర శూన్యసప్తాధి' అదే ప్రతిపాదిస్తున్నదని ప్రకటిస్తాడు. దీనిని ఆయన శిష్యుడే వ్యతిరేకించి, బౌద్ధం మరణానికి ఇదే నాంది అంటాడు. శాతకర్ణి మరణం తరువాత అదే జరిగిందని ముగించారు కథ.

'అమరావతి' (జి.ఆంజనేయులు–10.8.1962) గౌతమీ పుత్రశాతకర్ణికి జీవితానికి చెందినదే. చని పోయిన ఆయన భార్యకు సౌగత స్తూపం కట్టడానికి ప్రతికృతి చేయని శిల్పాచార్యుని పట్ల శాతకర్ణి చూపిన కాఠిన్యం ఇందులో కథావస్తువు. 'బలిదానము' (జగన్–25.5.1962) పెడమార్గంలో పడిన కొందరు బౌద్ధులు మహమ్మద్ బీన్ కాశిం మనుష లకు ఎలా సాయపడ్డారో, చివరికి అరబ్బులంతా హిందువులను, బౌద్ధులను కూడా ఎలా నాశనం చేశారో చెబుతుందీ కథ. సింధు ప్రాంతం నేపథ్యంలో జరిగిన కథ. దాహిర్‌సేన్‌తో పోరి ఓడిన కాశిం దొంగదెబ్బతో గెలవాలని అనుకున్నాడు. బౌద్ధం సంఘం ఏర్పాటు చేసిన సమావేశానికి పేరుతో ముస్లింలకు అనుకూలురైన చాలామంది బౌద్ధులు వచ్చారు. అంతా కలసి హిందూ రాజ్యాల మీద దండెత్తారు. ఇది 1962 నాటి కథ. బౌద్ధులకు హిందువులు శత్రువులు కాబట్టి బౌద్ధులకు వేరే రాజ్యం అవసరమన్న నినాదం వినిపిస్తారు కొందరు. నిజానికి ఇస్లాంతో రాజీపడిన బౌద్ధులు కొందరు భారతదేశానికి తలపెట్టిన హాని గురించి వీడీ సావర్కర్ కూడా తన హిందూ పద పాద్‌షాహీ గ్రంథంలో వివరించారు. ఒక నాటి భారతదేశంలో బౌద్ధం పరిస్థితి, అది హిందూధర్మంతో సంఘర్షిస్తున్న క్రమం వర్ణించిన కథ 'సంఘం శరణం గచ్ఛామి' (మత్తి భానుమూర్తి 14.11.2022).

## క్రీస్తుశకం 7వ శతాబ్దం

'పునరావృత్తం' అన్న కథ (జగన్/ 9.12.1963) ఒక విస్తృత చారిత్రక పరిణామాన్ని ఆవిష్కరించింది. హూణుల దండయాత్రల నేపథ్యంలో బౌద్ధం, వైదిక



పృథ్వీరాజ్ చౌహాన్

భోజరాజు

ధర్మాల సంఘర్షణను రచయిత జగన్ అందించే గొప్ప ప్రయత్నం చేశారు. హర్షవర్ధనుని చెల్లెలు రాజ్యశ్రీ ఇందులో కీలకపాత్ర. ఈమె కోసం యుద్ధాలు జరిగాయి. భారతదేశ చరిత్రలో ఈమె స్థానానికి సరైన ప్రాధాన్యం దక్కలేదు. హర్షుడిని రెండో పులకేశి ఓడించడంతో కథ ముగుస్తుంది. పులకేశి వైదిక ధర్మాభిమాని.

'సంభవామి యుగే యుగే' (బలిజేపల్లి రాఘవ రావు/ 25.12.1967) కథ శ్రీహర్షుడి కాలానిదే. హర్షవర్ధనుడు చేస్తున్న సర్వస్వదాన వ్రతంలో వైదిక ధర్మంతో విభేదించదలిచిన బౌద్ధులకూ, వైదిక పండితులకూ జరిగిన చర్చ ఇందులో ఇతివృత్తం. చివరికి వైదిక మతానుయాయులు గెలుస్తారు.


## భోజరాజు బాల్యం గురించి

మంజుడు కథ (పబ్బరాజు గోపాలరావు/ 17.5.1963). ఇది భోజుని చిన్ననాటి గాథ. ఇలాంటివి జానపద కథలలో వింటాం. మంజు అనే ఒక నమ్మకస్థుడికి భోజుడు పెంపకం బాధ్యత అప్పగిస్తాడు తండ్రి. భోజుడు భూమి మీద పడగానే తల్లి చనిపోతుంది. తండ్రి కూడా అంతుపట్టని వ్యాధితో అవసానదశకు చేరాడు. అయితే మంజులో స్వార్థపెరిగి, భోజుడిని చంపమని ఆదేశిస్తాడు. తలారులు చంపకుండా దాచిపెడతారు. తరువాత మంజు దేశం విడిచి వెళ్లిపోతాడు.


## ముస్లిం దండయాత్రలు

సింధ్‌ను పాలించిన ఆఖరి హిందూ పాలకుడు రాజా దాహిర్ (క్రీస్తుశకం 663–712). 711లో దాహిర్‌సేన్ మీద అరబ్ ఉమయ్యాద్ ఖలాఫత్ మహమ్మద్ బిన్ కాసిం నాయకత్వం దండయాత్ర చేసింది. దాహిర్ మరణించాడు. భారతదేశ చరిత్రలో పెద్ద మలుపు వంటి ఈ ఉదంతం ఆధారంగా రాసినదే 'బలిదానం' కథ (జగన్/ 25.5.1962). తరువాత ఘజనీ, ఘోరీ దండ యాత్రలు జరిగాయి.

'భారతీయధర్మం' (జి. ఆంజనేయులు/ 12.10.1970) కథలోని ఇతివృత్తం దాదాపు ప్రతి భారతీయుడికి తెలుసు. అదే కనౌజ్ పాలకుడు జయచంద్రుడు, ఢిల్లీ పాలకుడు పృథ్వీరాజ్ చౌహాన్ కుటుంబ వైరం ఈ దేశంలో ముస్లింల పాలనకు



Books of National Interest
PRABHAT PRAKASHAN PVT. LTD.
4/19 ASAF ALI ROAD, NEW DELHI-110002
011-23289777
E-mail : prabhatbooks@gmail.com
Website : www.prabhatbooks.com
www.facebook.com/prabhatprakashan

ప్రముఖ రచయిత, రాజకీయ-సామాజిక విశ్లేషకులు, కాలమిస్టు, అద్భుత వక్త
డా.పి.భాస్కరయోగి రచించిన విశ్లేషణాత్మక గ్రంథాలు
హిందువుల పండుగలు
అలుపెరుగని పరుగులు పెట్టే జీవితానికి కాసింత తెరపినిచ్చి, అప్పుడప్పుడూ అయినవాళ్ళతో కలిసి ఉల్లాసంగా, ఆనందంగా గడపడానికి అవకాశం కలిగించేవి మన పర్వాలు, పండుగలు. మన ప్రతీ పండుగలో కొన్ని ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, చారిత్రిక, ఆరోగ్య అంశాలు అంతర్లీనంగా, సందేశాత్మకంగా ఉంటాయి. ఆ పండుగలు జరిపే విధానాలను విశ్లేషిస్తూ సాగే అద్భుత సాహితీ స్రవంతి
'హిందువుల పండుగలు'
- పుటలు 600, వెల రూ.799
సమత్వసాధనలో సౌజన్యమూర్తులు
భారతదేశంలో కులతత్వాన్ని నిర్మూలించడానికి, మానవతా తత్వాన్ని నెలకొల్పడానికి కృషి చేసిన ఎందరో సంఘ సంస్కర్తల సాహిత్యం, వారి జీవితాల గురించిన బృహత్ గ్రంథం
'సమత్వ సాధనలో సౌజన్యమూర్తులు'.
హిందీ భాషలో కూడా లభిస్తుంది.
పుటలు 365, వెల రూ.300
ఎవరిది జాతీయవాదం ?
Right vs Left
కులం, మతం, ప్రాంతం, భాషలకతీతంగా మనమంతా భారతీయులం, మనది భారతదేశం అని తెలియచేస్తూ; నేటి, రాబోయే తరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలు, జాతీయవాదం గురించి స్పష్టంగా, ఉదాహరణలతో సహా చక్కగా తెలియచేసే విలువైన పుస్తకం
'ఎవరిది జాతీయవాదం?'
పుటలు 384, వెల రూ.500


ఎలా దారి చూపిందో చెబుతుంది. అదే ఇందులో ఇతివృత్తం. జయచంద్రుడి దగ్గరకి మహమ్మద్ ఘోరీ సేనాని కుతుబుద్దీన్ (ఐబక్) రాయబారం తెస్తాడు. పృథ్వీరాజ్‌ను 'మీరు ఓడిస్తే మేము సాయపడతాం. లేదా మేము ఓడిస్తాం, మీరు సాయపడండి' అంటాడు. దీనికి జయచంద్రుడు ఒప్పుకుంటాడు. కానీ సేనాని సమరశ్రీ, గురువు చంద్రజూటాస్వామి వద్దని వారిస్తారు. తరువాత ఏం జరిగిందో అందరికీ తెలుసు. కానీ పృథ్వీరాజ్ కూడా కొన్ని భ్రమలలో ఉన్నాడన్న విషయం రచయిత చెప్పే ప్రయత్నం చేశారు. జయచంద్రుడు బహిష్కరించడంతో తన వద్దకు వచ్చిన సమరశ్రీని ఖాజా మొయినుద్దీన్ ఆశీస్సులు తీసుకోమని పృథ్వీరాజ్ సలహా ఇవ్వడం కొసమెరుపు. అందుకు సమరశ్రీ విస్తుపోతాడు. ఈ చారిత్రక అంశంతో జాగృతి వెలువరించిన మరొక కథ 'చందా వరదాయ్' (శండిల/21.5.1954). పృథ్వీరాజ్ రాసో అనే చరిత్ర గ్రంథం రాసిన ఢిల్లీ పాలకుడి ఆస్థాన పండితుడు చందా వరదాయ్.

**కాకతీయులు**

రుద్రమదేవి గురించి రమణీయ గాథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అవి చారిత్రక సత్యాలను మించి జనం నాల్కల మీద తాండవిస్తూ ఉంటాయి కూడా. కొంత చరిత్ర, కొంత జానపద గాథలో భాగం కలిపి రచించిన కథ 'ప్రేమముత్యం' (ఎస్.కృష్ణ కుమార్– 7.12.1962). ఇందులో రామప్ప అనే మహాశిల్పి జీవితం, అతడికి యక్షకన్య ప్రత్యక్షం కావడం, గణపతిదేవుడు, జాయపసేనాని, యువరాజు రుద్రమదేవుడు (రుద్రాంబిక) కలిసి ఆలయ నిర్మాణం బాధ్యత అప్పగించడం ఇందులో కథాంశం. రామలింగేశ్వరుడు కొలువైన రామప్ప దేవాలయం, రామప్ప తటాకం ఇవన్నీ ఆ శిల్పి పేరు మీద వచ్చాయి. ఇతడినే రుద్రమ వరించింది. జాయప సూచన మేరకు నిడదవోలు సంస్థానానికి రామప్పను చాళుక్య వీరభద్రేశ్వరుడు పేరుతో అధిపతిని చేసి వారిద్దరికి వివాహం చేస్తాడు గణపతిదేవ మహారాజు. తొలిరేయి గదిలోకి వచ్చిన యక్షకన్యను చూసి విస్తుపోతాడు రామప్ప. కానీ తాను యక్షకన్యను కానని, రుద్రమనని గుడి నిర్మాణం సమయంలో అలా చెప్పానని చెబుతుంది రుద్రమ. చాలా చక్కగా రాసిన కథ. ఈ రాజ్యం ప్రతాపరుద్రుడి కాలంలో బానిన సుల్తాన్‌ల చేతిలో పతనమైంది.



రుద్రమదేవి



రాణి లక్ష్మీబాయ్

హిందూ రాజులు విడిపోయి పతనమైనారు అని చెప్పడానికి మాలికాఫర్ దండయాత్రలను ఉపయోగించుకుని చెప్పిన కథ 'దేవగిరి ముట్టడి' (వీటూరి రాధాకృష్ణశర్మ/ 28.5.1954). ఓరుగల్లులో ప్రతాపరుద్రుడు, దేవగిరిలో రామచంద్ర దేవుడు పాలకులు. ఈ ఇద్దరికీ ఒకనాడు సత్సంబంధాలు ఉండేవి. ఆ సమయంలో దాడికి వచ్చిన అల్లావుద్దీన్ ఖిల్జీ సేనాని మాలికాఫర్‌కి శృంగ భంగం జరిగింది. తరువాత వీరశైవుడైన ప్రతాపరుద్రుడు తన రాజ్యంలోని జైనులను నిర్లక్ష్యం చేశాడని, దీనితో వారంతా దేవగిరి తరలిపోయారని కథకుడు చెబుతారు. రామచంద్రదేవుడు జైన పక్షపాతి. జైనులే ఆ ఇద్దరు దక్షిణాది చక్రవర్తుల మధ్య తంపులు పెట్టారని, అదే అదనుగా మాలికాఫర్ మళ్లీ దండయాత్రకు వచ్చాడు. ఒక మఠాధిపతి సలహా మేరకు ప్రతాపరుద్రుడు తన సైన్యాన్ని దేవగిరి రక్షణకు పంపించాడు. కానీ ఓరుగల్లు సేన కూడా వచ్చి పడుతున్నదన్న అపోహతో రామచంద్రదేవుడు మాలికాఫర్‌తో ఒప్పందం చేసు కున్నాడు. అయినా ఖిల్జీ సేనలు దేవగిరి రాజ్యాన్ని నాశనం చేసి రామచంద్రదేవుని ఢిల్లీ పట్టుకుపోవడం ఇందులో ఇతివృత్తం. 'రాజతంత్రం' (నిడదవోలు లింగమూర్తి/ 18.12.1959) అందించిన కథ. రుద్రమ పుట్టుక, పురుషరూపంలో పెరగడం, పెళ్లి కూడా చేయడం, చివరికి అసలు విషయం బయట పడడం, నిజంగా పెళ్లి చేయడం ఇందులో కథాంశం.


అల్లావుద్దీన్ ఖిల్జీ ఘోరాల మీద ఎన్నో కథలు ఉన్నాయి. వాటిలో చిత్తూర్ వీరగాథలకు చెందిన 'మధురాణి'(బొండాడ రామారావు/2.8.1971) ఒకటి. వారం క్రితం మధువాణిని పెళ్లి చేసుకున్న చూడావత్ సింగ్ రాణాలు యుద్ధానికి పిలిచినా భార్య కోసం తటపటాయిస్తూ ఉంటాడు. అతడి ద్వైదీభావాన్ని తొలగించడానికి మధురాణి తన శిరస్సును ఖండించుకుంటుంది.

అల్లావుద్దీన్ ఖిల్జీ కాలంలో క్రూరమైన గాథగా ప్రసిద్ధిగాంచిన పద్మిని కథ 'చిత్తూరు పద్మిని' (తటవర్తి/ 5.10.1962).

**మొగలులు**


భారతదేశాన్ని 1526 నుంచి 1857 వరకు మొగలులు పాలించారు. అయితే తొలి ప్రధాని నెహ్రూ, కొందరు మార్క్సిస్టు చరిత్రకారులు వర్ణించినట్టు వారి చరిత్ర అంత ఘనమైనది కాదని ఇటీవలి పరిశోధనలు చెబుతున్నాయి. విలియం డాల్రింపుల్ వంటి వారు కూడా ముస్లింల చరిత్రతో పాటు, శ్వేతజాతి యుగాలను కూడా ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంత దృష్టి అనివార్యమైంది. కానీ ఆరు దశాబ్దాల క్రితమే జాగృతి మొగలుల చరిత్రలోని చీకటి కోణాలను ఆవిష్కరిస్తూ సాహిత్యం ప్రచురించింది.

'పాపానికి సాక్ష్యం' (భమిడిపాటి అనంతకృష్ణ మూర్తి/13.1.1964). మొగలాయి చక్రవర్తులలో ప్రముఖుడు అక్బర్‌కు చరిత్రలో ఎంత ఘనమైన స్థానం ఇచ్చినా, కొందరు చరిత్రకారులు అతడు హిందూ స్త్రీల పట్ల అనుచితంగా వ్యవహరించిన సందర్భాలు ఉన్నాయని రాశారు. కొమర్రాజు లక్ష్మణరావు రాసిన 'మహమ్మదీయ మహాయుగం'లో కూడా దీని ప్రస్తావన కనిపిస్తుంది. నవరోజ్ ఉర్సు ఉత్సవంలో అతడికి హిందూ స్త్రీల నుంచి అవమానం ఎదురైందని కథనం. అందుకు సంబంధించినదే ఈ కథ. అక్బర్ ఆస్థానంలో పనిచేసే పృథివి భార్య జోషి ఆ ఉత్సవానికి వెళ్లి, పాదుషా మీద తిరగబడి గాయపరిచి ఇంటికి వస్తుంది. మరునాడు చేతికి కట్టుకట్టుకుని దర్బారుకు వస్తాడు. అదే అతడి పాపానికి సాక్ష్యం. ఇంకా ఈ కాలంలో జరిగిన అకృత్యాలే ఇతివృత్తాలుగా వచ్చిన కథలు చరిత్రగతి (బలిజేపల్లి రాఘవరావు/ 17.2.1969/ అక్బర్, బైరామ్‌ఖాన్), తొమ్మిదోరాత్రి (ఎస్. భాష్యం,23.9.1960 అక్బర్), ముజ్జామాల (శివపూజన్ సహాయ్, అను, 21.9.1962, మొగలులు), ధర్మదీక్ష (జి. రామాంజనేయులు/22.1.1966, అక్బర్ కాలం), పచ్చలపాత్ర (జి. ఆంజనేయులు 14.11.1966,




రామప్ప దేవాలయం





హరిహరరాయలు, బుక్కరాయలు



1857: ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం

దుర్గావతి), పునస్సమాగమం (పుట్టా సూర్యారావు– 6.7.1962 మొగలులు).

గోండ్వానా రాణి దుర్గావతి గాథ ఆధారంగా 'పచ్చలపాత్ర' కథ రాశారు. మొగలుల చేతిలో మరణించిన హేము అనే వీరుడి తండ్రి పురాణమల్ గోండ్వానా రాజ్యంలో మనుమరాలితో కలసి తలదాచుకుంటాడు. ఆ సాకు చూపి అక్బర్ దుర్గావతి రాజ్యం మీద అక్బర్ దండయాత్ర చేశాడు. ఆమె చనిపోయింది. పురాణమల్‌కు పచ్చల పాత్రలో విషం ఇచ్చి చంపుతారు. మనుమరాలు జౌహర్ వ్రతం పాటిస్తుంది. దీన్ ఇ ఇలాహీ అంటూ, సర్వమత సారం అంటూ ధర్మోపన్యాసాలు చేసిన అక్బర్, తాను యుద్ధం చేస్తే జిహాద్ పేరు పెట్టేవాడని అంటారు రచయిత.

**కవిపండితుల కథలు**

కళింగ ప్రాంతంలో ప్రసిద్ధుడైన గోకులపాటి కూర్మనాథకవి జీవితం ఆధారంగా రాసిన కథ 'తెమ్మదల మెట్ట' (జి.ఆంజనేయులు– 28.12. 1962). ఆయన రాసిన 'దివ్యదేవ విలాసం' గ్రంథం అంకితం ఇవ్వవలసిందిగా వీరదేవ గజపతి అడిగి భంగపడతాడు. తరువాత పశ్చాత్తాపపడడం, కులీనాయబ్ అనే ముస్లిం దురాక్రమణదారు తమ్ముడు మీర్జా నించి గజపతి సోదరిని కవి రక్షించడం ఇందులో ఇతివృత్తం. కవులూ పండితుల నేపథ్యం గురించి రమణీయగాథలు ప్రజానీకంలో ఉంటాయి. 'మల్లినాథ సూరి' (పురాణపండ కమల/12.7.1971) అలాంటిదే. 'సౌదామిని' (ఎ.మహదేవశాస్త్రి / 8.6.1962) పతంజలి ఆశ్రమం నేపథ్యంగా సాగిన కథ. సౌదామిని ఆయన మనుమరాలు. 'ఆదర్శమంత్రి' (కొల్లూరి నారాయణరావు/22.4.1960) కూడా కవి గాథే. అందునా మహాభారతం 15 పర్వాలు అనువదించిన తిక్కనామాత్యునిది. ఆయన మనుమసిద్ధి దగ్గర మంత్రి.

**విజయనగర నగారా**


హంపీ విజయనగర చరిత్రకు తగినట్టుగానే విశేష గౌరవం ఇచ్చింది జాగృతి. విజయనగర రాజ్య స్థాపన ఉద్దేశం వైదిక ధర్మాన్ని పునఃప్రతిష్ఠించడమే. కాకతి ప్రతాపరుద్రుడి వద్ద కోశాధికారులుగా పని చేసిన హరిహరరాయలు, బుక్కరాయలు తుంగభద్ర తీరాన విద్యారణ్యస్వామివారిని కలుసుకోవడమే ఇతివృత్తంగా వచ్చిన కథ 'పండిన కల' (బృందావనం రంగాచార్యులు/2.3.1964). విజయనగర ప్రభువులలో ఘనుడు శ్రీకృష్ణదేవరాయుల జీవిత ఘట్టం ఆధారంగా రాసిన కథ 'తెలుగుదొర' (జి. ఆంజనేయులు– 16.9.1960). 'కృష్ణరాయుల దీక్షశక్తి' (గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు/19.8.2019) కథాంశం కూడా అలాంటిదే. మహామంత్రి తిమ్మరుసు ఘనతను చాటే కథ 'కేలిక' (ఎస్‌డీవీ అజీజ్–10.12. 2018),'ఒక్కక్షణం' (ర్యాలి సూర్యనారాయణ/15.4.1960) ఆ సామ్రాజ్య చరిత్ర ఘట్టాలే ఇతివృత్తాలుగా వచ్చాయి. విశ్వనాథ నాయకుడు, నాగమనాయకుడి జీవితాల ఆధారంగా వచ్చిన కథలు 'విశ్వనాథ నాయకుడు' (పరిమి సాంబశివరావు/ 8.4.1960), వీరవిజయం (తోలేటి/ 28.9.1962).

ఛత్రపతి శివాజీ వంటివారు కారణజన్ములు. అటు హిందూ ధర్మ రక్షకునిగా, ఇటు పరిపాలనా దక్షునిగా కూడా ఆయనకు చరిత్రలో స్థానం ఉంది. హిందూ ధర్మరక్షకుడు అన్న కోణం లేకుండా శివాజీనీ, మరాఠా చరిత్రనూ చదవడం సాధ్యం కాదు. జాగృతి ఆ చరిత్ర ఇతివృత్తంతో వెలువరించిన పలు కథలు ఇదే చెబుతాయి. 'వినాయకుడు' (విజయ– 27.7.1970), 'ఆకాంక్ష' (బులుసు సీతారామమూర్తి 1964), 'సమావేశం' (ర్యాలి సూర్యనారాయణ/ 31.8.1962), 'శ్రీకారం' (బొడ్డపాటి చంద్రశేఖర్/ 23.7.2018), 'మౌన సందేశం' (రత్నం–19.2. 1949). ఆహుతి (అనువాద కథ 16.8.1957), 'న్యాయం' (రత్నం/30.4.1949), 'ఆహుతి' (అనువాద కథ/31.7.1959), బలిదానం (డి.సీతారామారావు/18.3.1960) వివిధ కోణాల నుంచి మరాఠా రాజ్యస్థాపన, శివాజీ గాథలను ఇతివృత్తాలుగా తీసుకుని రచించిన కథలు. వీటిలో ఎక్కువ ఇతివృత్తాలు బాగా ప్రాచుర్యం కలిగినవే.

**కంపెనీల రగడ**

బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ, ఫ్రెంచ్ ఈస్టిండియా కంపెనీల రగడ భారతదేశ రాజకీయ వ్యవస్థను కొత్త మలుపు తిప్పింది. ఆ క్రమంలో ఇక్కడి పాలకులను మభ్యపెడుతూ ఉండేవారు. వీరి అండ చూసుకుని నైజాం ఆలీ రెచ్చిపోయి, తాను పేష్వాలకు చౌథ్, సర్దేశ్‌ముఖీ కడుతున్నానన్న సంగతి కూడా విస్మరించాడు. దీని మీద పేష్వా ప్రతినిధి నైజాం ఆలీని కలుసుకుని బకాయిలు చెల్లించమన్నాడు. మీరు గట్టిగా మాట్లాడితే, యుద్ధం చేస్తే మీ పేష్వాను లంగోటా కట్టించి కాశీయాత్రకు పంపుతామని దివాన్ మషీర్ ఉల్ ముల్క్ వదరుతాడు. ఫలితమే 1795 నాటి ఖార్ధా (అహ్మద్‌నగర్ సమీపం) యుద్ధం. నైజాం దారుణంగా ఓడిపోయాడు. మషీర్ బందీగా చిక్కాడు. కొన్ని లక్షలరూపాయలు చెల్లించాడు నైజాం. అప్పటి నుంచి హైదరాబాద్ సంస్థానంలో చాలా మంది నైజాం ఆలీ, మషీర్ కాశీయాత్రకు వెళ్లివచ్చారని ఎద్దేవా చేసేవారు. ఈ అంశాన్నే 'కాశీయాత్ర' పేరుతో చక్కని కథగా మలిచారు సిద్ధాంతి మల్లికార్జునం (13.11.1967).

టిప్పు సుల్తాన్ గురించి ఇప్పుడు పెద్ద వివాదమే జరుగుతున్నది. నిజానికి ఇతడు కొందరు



శివాజీ



మంగళ్‌పాండే నానా సాహెబ్ తాతియా తోపే



కట్టబొమ్మన్


చరిత్రకారులు చిత్రించినంత యోధుడు కాదు. మతోన్మాది మాత్రమే. ఈ విషయం చెప్పే కథ 'పారాహుషార్'. (1.11.2021, దీపావళి సంచిక) జాగృతి ప్రచురించింది. మేల్కోటే అనే ఊరిలో ఒక నరక చతుర్దశికి మొత్తం శ్రీవైష్ణవులను అతడు చంపడం ఇందులో ఇతివృత్తం.

**1857: ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం**

ఆధునిక భారతదేశ చరిత్రలో 1857 విశిష్టమైన సంవత్సరం. ఒక ప్రత్యేక లక్ష్యంతో భారతీయులంతా పోరాటానికి దిగిన ఘటన అది. అంతకు ముందు కూడా స్వేచ్ఛకోసం పోరాటాలు ఎన్నో జరిగినా 1857 నాటి ఘట్టానికి ఉన్న ప్రత్యేకత వేరు. ఇది దేశవ్యాప్త ఉద్యమం. తరువాతి పోరాటాలకు ప్రేరణ ఇచ్చిన ఉదంతం. అన్ని వర్గాలు ఏకం కావలసిన వాస్తవాన్ని మొదటిసారి భారతీయులకు తెలియచెప్పిన చారిత్రక పరిణామం. ఈ అంశం మీద కూడా జాగృతి కథలు ప్రచురించింది. కొవ్వుతూటా–(వరహాగిరి/14.9.1962), ప్రతిజ్ఞాంజలి–(డి.సీతారామారావు/21,9, 1964),జన్మభూమి ఋణం–(దే.నంజయ్య/15.8.1962) కథలు ఆ అంశాన్ని చర్చించాయి.

సిపాయి కలహంలో తొలి తూటా పేల్చినవాడు మంగళ్‌పాండే. ఆ ఉదంతం ఆధారంగా రాసిన కథ 'కొవ్వుతూటా'. ఆవు, పంది కొవ్వులు తూటాలకు పూసి అటు హిందువులను, ఇటు ముస్లింలను కూడా మోగించిన కంపెనీ ప్రభుత్వం తగిన ఫలితమే చెల్లించవలసి వచ్చింది. మే 10న జరగవలసిన జాతీయ స్థాయి ప్రతిఘటన పాండే కారణంగా ముందు చోటు చేసుకుంది. ఈ సిపాయి ఆవేశం వెనుక ఉన్నది ధర్మం కోసం ఆరాటమేనని చెబుతారు రచయిత. ఆఖరికి ఏప్రిల్ 8, 1857న పాండేని ఉరి తీశారు.

'ప్రతిజ్ఞాంజలి' (డి.సీతారామారావు/ 21.9.1954) ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం (1857) నాటి అనేక ఘట్టాలలో ఎక్కడిదో తీసుకుని ఈ కథ రాశారని అనిపిస్తుంది. విఠలపురంలోని నానా సాహెబ్ వేసవి విడిదిని కంపెనీ జనరల్స్ హే, అవుట్రామ్ కూల్చివేయడం ఇందులో కథాంశం. ఈ దేశంలో విదేశీ పాలనను అంతం చేస్తామని విప్లవకారులంతా ప్రతిజ్ఞ చేసిన కాళికాలయం కూడా ధ్వంసమైంది. అంతకు ముందే విప్లవ నాయిక, నానా సాహెబ్ కుమార్తె మైనాకుమారిని రామసింహుడు అనే యోధుడు తప్పిస్తాడు. దారుణ హింస జరిగింది. అప్పుడు వచ్చిన తాతియా తోపే అవుట్రామ్‌ను చంపుతామని అందరితో ప్రతిజ్ఞ చేయించడంతో కథ ముగుస్తుంది.



ఝాన్సీరాణి

'జన్మభూమి ఋణం' గంభీరంగా సాగిన ఒక వేశ్య కథ. ఆమె పేరు అజీజన్. ఈమె నృత్యమంటే ఆంగ్లేయులు ప్రాణమిస్తారు. మంగళ్‌పాండేను ఉరి తీశారు అన్న వార్త విన్నా కూడా చలించని ఈమె హఠాత్తుగా మనసు మార్చుకుంటుంది. అప్పటికే ఆమె నానా సాహెబ్ చేతులు మీదుగా సత్కారం పొందింది. ఝాన్సీరాణి, కున్వర్‌సింగ్, తాతియా తోపే వంటి వారి త్యాగాలు ఆమెకు కర్తవ్యాన్ని బోధిస్తాయి. ఒక కర్నల్ గురించి విప్లవకారులకు వివరాలు అందించి, గంగ ఒడ్డున చంపిస్తుంది. అతని కూడానే ఉన్న అజీజన్‌ను ఆ కర్నల్ గొంతు నొక్కి తాను మరణించి, ఆమెను చంపుతాడు. కేవలం ఉన్నత కుటుంబాల నుంచో, విద్యావంతులో చేసే స్వాతంత్ర్య పోరాటాలే చరిత్రకు ఎక్కడానికి అర్హమైనవి అన్న పరిధిని దాటుకుని జాగృతికి వచ్చిన కథ ఇది. అజీజన్ పాత్ర చిత్రణ రమణీయంగా ఉంది.

ఇంకా–వీరదుర్గాదాసు (చిటిప్రోలు కృష్ణమూర్తి–30.9.1960), కానుక (తిరుపతి లక్ష్మీనారాయణ/11.11.1960), శకారి (ఘనశ్యామల–22.6.1962, సముద్రగుప్తుడి కాలం), మాంచాలి (వి.తోలేటి/29.6.1962), పల్నాటి వీరచరిత్ర (సోమరాజుశరశ్చంద్రశర్మ/13.7.1962), అనపోతు (తారక, 27.9.1965/ పల్నాటి గాథ), మహాప్రసాదం (నవగిరినంద/15.8.1966), మహోద్యమం (జి. ఆంజనేయులు/1971/రాజరాజ నరేంద్ర), మహోద్యమం (జి. ఆంజనేయులు/25.10.1971/ రాజరాజ), అమ్మంగదేవి (వీటూరి రాధాకృష్ణశర్మ/8.3.1957/ రాజరాజ నరేంద్ర), పోతుగడ్డ/కేఆర్‌కే మోహన్/27.9.1971/ రాణాప్రతాప్ కాలం) మాతృఋణము(మా.సు. శర్మ/4.5.1964), విప్లవబీజం (మాస్టర్ తోలేటి–9.8.1965/ పాలకొండ తిరుగుబాటు గాథ), అమర వీరులు (వసంతరావు రామకృష్ణారావు/23.11.1964), ప్రతీకారం (బలిజే పల్లి రాఘవ రావు, 23.3.1964/ హర గోవింద్ సింగ్), ఆత్మా ఋణం (రత్నం– 12.2.1949/ గురుగోవింద్ సింగ్), అమర్‌సింహ్ రాథోడ్ (వేంబు/4.12.1953) జయ్ మహాకాల్ (అను–31.5.1957), శక్తిసింహుడు (అను–7.6.1957/రాణాలు), దుద్ధా (అను/2.8.1957/ రాణాలు), అహమ్(అను/9.8.1957/ దుద్ధా, అహమ్ పాంచజన్య నిర్వహించిన చారిత్రక కథల పోటీలో ప్రథమ, ద్వితీయ బహుమతి గెలిచినవి), కట్టబొమ్మన్ (నీరంరాజు/6.9.1957), ఉమ్మడొరై (తంగిరాల కేశవశర్మ/24.6.1955/ ఈయన కట్టబ్రహ్మన సోదరుడు. అన్న మరణం తరువాత కంపెనీ మీద యుద్ధం చేశాడు), చితాభస్మము (అను–13.9.1957/ మొగలులు) త్రిశైలి (చిగురుపాటి ఆశీర్వాదరావు/18.10.1957) పరాజయము (అను/25.9.1959/ యుగధర్మ నిర్వహించిన పోటీలో ద్వితీయ బహుమతి పొందిన కథ), విముక్తి (ఏఎల్ నరసింహామూర్తి/1.1.1960/హూణులు),అస్తమయం (జి.రామాంజనేయులు/26.12.1960), యుగాది (జి.ఆంజనేయులు, 28.3.1960/ హరిహర బుక్క), తొమ్మిదో రాత్రి (23.9.1960/అను), రవి అస్తమయం (శైలేంద్ర శుక్లా/30.9.1968/రాణా సంగా), ఖండోబల్లాల్ (కిరణ్, 9.10.1949), ఉపగుప్తుడు (జె. లక్ష్మీనారాయణ/ 7.9.1954), వేలుతంబి (తంగిరాల కేశవశర్మ, 7.10.1955), కృపారాణి, (అను/7.9.1956) వంటి కథలు అందించింది జాగృతి.

కాలగతిని నమోదు చేస్తే చరిత్ర. చరిత్ర ఆత్మను అన్వేషిస్తే అది సాహిత్యం. ఒక జాతి వేయేళ్ల పాటు పడిన వేదన, చవిచూసిన సంక్షోభాలను సత్యనిష్ఠతో కథా రూపంలోనూ జాగృతి నమోదు చేసింది. 1949 నుంచి నేటి వరకు ఈ యజ్ఞం సాగుతున్నది. ఇందులో పాలు పంచుకున్న నాటి,నేటి రచయితలకు, నాటి సంపాదకమండలికి నమశ్శతములు.

ఈ వ్యాసంలో దాదాపు వంద చారిత్రక కథల పరామర్శ ఉంది.

– డా. గోపరాజు నారాయణరావు

# సమకాలీన చరిత్ర ఆధారంగా...






దేశ విభజన నాటి గాథలు, దానికి ప్రత్యక్ష బాధితులు మన ప్రాంతంలో తక్కువే. కానీ లేకపోలేదు. పంజాబ్ ప్రజలకు తగిలిన విభజన గాయం మీద వందలాది రచనలు వచ్చాయి. భీష్మ సహానీ, గుల్జార్, అమృతాప్రీతమ్, కుష్వంత్‌సింగ్, కుల్దీప్ నయ్యర్ వంటి ఎందరో ఆ గాథలకు అక్షరరూపం ఇచ్చారు. జాగృతి వెలువరించిన 'నిర్వాసులు' కథ (రత్నం/ 19.6.1949) అలాంటిదే. ఆగస్ట్ 14,1947 రాత్రి అటు ప్రథమస్వాతంత్ర్య దిన వేడుకలు, ఒక ఆసుపత్రిలో శరణార్థుల మూల్గులు నేపథ్యంలో కథ నడిపించారు. లాహోర్‌లో అత్యాచారానికి గురైన మహిళ సీత కథ ఇది. ఢిల్లీలోని ఒక ఆసుపత్రిలో సుశీల అనే నర్సు ద్వారా సీత గాథ చెప్పించారు రచయిత. తన గాథను రక్తంతో రాసుకుంటుంది సీత. నాటి రక్తచరిత్రను ఈ ప్రతీకతో రచయిత అద్భుతంగా ఆవిష్కరించారు. ఆమె భర్త రామారావు లాహోర్‌లో బీమా సంస్థ ఉద్యోగి. అల్లర్లలో గాయపడిన ఇతడిని కూడా ఢిల్లీ తీసుకువస్తారు. ఆయన చనిపోతాడు. ఆ విషయం విని సీత కూడా మరణిస్తుంది. ఆగస్ట్ 15న ఆ భార్యభర్తలకు అంత్యక్రియలు జరుగుతాయి. కాంగ్రెస్ చేసిన పాపానికి మనలాంటి అమాయకులం బలైపోయాం అంటుంది ఈ కథలో ఒక అపరచిత స్త్రీ పాత్ర. అలాంటి అభిప్రాయం ఇప్పుడు చాలామంది వ్యక్తం చేస్తున్నారు.

నిజాం, రజాకార్ల క్రౌర్యం గురించి చెప్పిన కథ 'ఇందుపుర దుర్గము' (దాశరథి కృష్ణమాచార్యులు/ 9.4.1949). సత్యాగ్రహులను వరంగల్లు సెంట్రల్ జైలు నుంచి నిజామాబాద్ దగ్గర ఒక పాత కోటకు తీసుకురావడంతో కథ మొదలయింది. ఆ కోట ఒకనాడు శివాజీ అనుచరుడు రఘునాథ్ నివసించినది. అక్కడ ఒక తటాకం కూడా ఉంది. దాని పేరు రఘునాథ తటాకం. ఆగస్ట్ 15న విందు చేసుకున్నందుకు డాక్టర్ భోగరాజు వేంకటేశ్వరరావు అనే మరొక కాంగ్రెస్ సభ్యుడిని తరువాత ఇక్కడికే తీసుకువచ్చారు. నువ్వూ వచ్చావా బావా అంటాడు, అంతకు ముందు వచ్చిన ఆయన. నీ చేత ఈ కోట మీద పద్యాలు రాయిద్దామని వచ్చాను అంటాడు వేంకటేశ్వరరావు. వందేమాతరం పాడుతుంటే పాడడం కుదరదు అంటాడు అక్కడికే వచ్చిన ఒక ముస్లిం ఖైదీ. తాగి ఉన్న ఆ ముస్లిం ఖైదీ మాటలతో ఘర్షణ జరుగుతుంది. హిందువు లందరినీ పోలీసులు వచ్చి చావగొడతారు. ఈ బందీలు పరిపాలనలోకి వస్తే ఈ కోటను పునరుద్ధరిస్తాం, అంతదాకా ఈ సైన్యమే అంటూ కథ ముగించారు రచయిత. హిందువులే లక్ష్యంగా సాగిన హింసాకాండను రచయిత ఇందులో చర్చించారు.

'విజయదశమి' కథ (రత్నం/ 1.10.1949) గాంధీజీ హత్య నేపథ్యంతో చెప్పినది. గాంధీజీని కాల్చి చంపిన నాథూరామ్ గాడ్సేని ఆర్‌ఎస్ఎస్ సభ్యునిగా చిత్రించి, ఆ పేరుతో దేశంలో భారత జాతీయ కాంగ్రెస్, కమ్యూనిస్టులు చాలా చోట్ల స్వయంసేవకుల మీద దాడులు చేశారు. మహారాష్ట్రలో గాడ్సే ఇంటిపేరు ఉన్నవారిని చాలామందిని చంపారు. ఆ సామాజిక వర్గం వారిని కూడా పెద్ద సంఖ్యలో హత్య చేశారు. అంత తీవ్రంగా కాకున్నా ఆ సమయంలో విజయవాడలో కూడా కమ్యూనిస్టులు ఆర్ఎస్ఎస్ సభ్యులను వెంటాడారు. పైగా ఆర్ఎస్ఎస్ శిబిరం జరుగుతుండగా, నాటి సర్‌సంఘ చాలక్ గురూజీ రావలసి ఉండగా గాంధీ హత్య వార్త తెలిసింది. ఆ సమయంలో కనిపించకుండా పోయిన ఒక స్వయంసేవక్ తల్లి మానసిక క్షోభను, ఆ ఘట్టాల నేపథ్యంలోనే ఇందులో వర్ణించారు రచయిత.

9.1.1959 నుంచి 23.1.1959 వరకు నాలుగు వారాలు ప్రచురించిన 'కథానిక' 'కర్మయోగం'. రచన జె. పరబ్రహ్మం. ఇదొక నవలిక అనిపిస్తుంది. స్వతంత్ర భారతదేశ తొలినాళ్లలో ఇద్దరు స్వాతంత్ర్య సమరయోధుల అనుభవం ఇందులో వర్ణించారు. స్వాతంత్ర్య సమరయోధులకు తరువాత భూవసతి కల్పించారు. అది ఎంత ప్రహసనప్రాయంగా జరిగిందో ఈ కథ హృదయ విదారకంగా చెబుతుంది. ఆచార్యులు గారు, శర్మ రెండు దశల స్వాతంత్ర్యోద్య మానికి ప్రతినిధులు. ఆచార్యులు తిలక్ కాలం నుంచి ఉప్పు సత్యాగ్రహం వరకు ఉద్యమాలలో పాల్గొన్న వారు. చేతి మీద లాఠీ దెబ్బలు ఉన్నాయి. జైలుకు వెళ్లి వచ్చారు. ఆయన ఏకాకి. ఒక గుడి అరుగు








మీద ఆయన నివాసం. దానికి ప్రజలు ఆనందవనం అని పేరు పెట్టారు. మరొక దశ అంటే క్విట్ ఇండియా ఉద్యమ దశకు శర్మ ప్రతినిధి. ఆచార్యులు గారు నాకు స్వాతంత్ర్య సమరయోధునిగా కానుకలు అవసరం లేదని అంటారు. శర్మ తనకు ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల కోసం తరువాత అన్వేషణకు వస్తాడు. అది జంగారెడ్డిగూడెం అడవులలో ఉంది. ఆచార్యులు గారు పురాణాలు చెప్పుకుంటూ ఒక కుగ్రామంలో కన్నుమూస్తారు. 'నిజం చెప్పాలంటే "లాఠీదెబ్బల" రోజుల్లో మాత్రమే ఇటువంటి వ్యక్తుల అవసరం మన దేశానికి వుంది. తర్వాత వారి పాండిత్యం గాని, విజ్ఞానం గాని, గుణ సంపద గాని లేదా ఆ వ్యక్తి ఉనికి గాని మనకనవసరం. ఆచార్యులు గారికీ విషయం బహుశా తెలిసే ఉంటుంది. అందుచేత వారు ఐచ్ఛికంగా తమ జీవితాన్ని తెరమరుగుకు ఉపసంహరించుకున్నారు' అనుకున్నాడతడు. శర్మకు జంగారెడ్డిగూడెం మన్యంలో భూమి ఇస్తారు. దాని అన్వేషణలో ఉండగానే ఆచార్యులుగారి మరణవార్త తెలుస్తుంది. "ఇంతకూ ఆచార్యులు గారికి లోకజ్ఞానం కూడా హెచ్చు. ఒకవేళ




ప్రయత్నించినప్పటికీ ఎటువంటి భూములు లభ్యమౌతాయో వారికి తెలుసు. కొందరు పుట్టుకతోటే సంపన్నులు. వారు చేసే త్యాగానికి విలువ ఎక్కువ వుంటుంది. అటువంటి వారికి ఊరిపక్క పొలాలలో, ఊరి మధ్య స్థలాలలో లభ్యమౌతాయి." అంటారు రచయిత. దేశం కోసం జరిగిన త్యాగాలన్నింటినీ ఒకే తీరున గౌరవించలేని దౌర్భాగ్య పరిస్థితి ఆనాడు ఉన్నమాట నిజం.

సమకాలీన కథల ప్రచురణలోను జాగృతి ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని చెప్పడానికి మరొక ఉదాహరణ 'మీరు కాకపోతే ఎవరు?' (గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు, 21.10.2019). భారతదేశ రాజకీయ దిశను మార్చిన అత్యవసర పరిస్థితి ఘట్టాన్ని (1975) ఈ కథలో ఒక స్వయంసేవక్ జీవితం ద్వారా పరిచయం చేశారు రచయిత.

– జాగృతి డెస్క్


జాగృతిలో...

# చారిత్రక నాటకం, నాటిక, శ్రవ్య నాటిక, ఏకపాత్రలు

**చరిత్ర అంశంతో విరివిగా కథలు, నవలలే కాదు; నాటకం, నాటిక, శ్రవ్య నాటిక, ఏకపాత్రలను కూడా జాగృతి ప్రచురించింది. మన్యంవీరుడు అల్లూరి మీద 1962లోనే జాగృతి ఒక ఏకాంకిను ప్రచురించింది. ఈ ప్రక్రియల పట్ల కూడా నాటి సంపాదకమండలి చూపిన వైవిధ్యం, శ్రద్ధాసక్తులు స్పష్టంగా కనిపిస్తాయి. శ్లాఘనీయం కూడా. చారిత్రక రచనలతో హిందీ సాహిత్యాన్ని ఉత్రూతలూగించిన ద్విజేంద్రలాల్‌రాయ్ రచనలో ఇందులో విరివిగా ఉండడం కూడా విశేషమే. జాగృతి ప్రచురించిన కొన్ని రచనల పేర్లు ఇక్కడ ఇస్తున్నాం.**

'పరివర్తన' (గొల్లపూడి కేశవరావు/ 7.5.1949/ మొగలుల కాలం ఇతివృత్తం), 'కర్తవ్యం' (రత్నం,22.5.1949/శివాజీ కాలం), సంస్కారం (నరుసు, 13.11.1949/గజనీ), సాంప్రదాయం (పెమ్మరాజు- 19.3.1950, హరిహర-బుక్కరాయ), రంప పితూరీ (శిరీష- 20.7.1962, అల్లూరి శ్రీరామరాజు మన్యంపోరు).

'మేవాడ్' (ద్విజేంద్రలాల్‌రాయ్- 24.5.1963/ రాణాలు), నిజమైన ధర్మం- (భాస్కరశ్రీ-8.8.1966/ శంభాజీ), బొబ్బారెడ్డి (వింజమూరి శివరామారావు-17.10.1953/ కాకతీయ), తానాజీ మాల్సూరే(వావిలాల సోమయాజులు/ 23.10.1953), బాజీ ఫసల్కర్ (తంగిరాల కేశవశర్మ-13.11.1953/శివాజీ), నానా ఫర్నవీస్ (వావిలాల సోమయాజులు/ 22.1.1954/ పేష్వాలు), సారస్వతేష్టి (బెల్లంకొండ చంద్రమౌళిశాస్త్రి-18.5.1962), విద్యాపీఠాలు (గొట్టిముక్కల కృష్ణమూర్తి-29.6.1962), శంభాజీ (పి. శంకరయ్య - 27.7.1962), మహామల్లీయం (ముదిగొండ శివప్రసాద్-23.11.1962), వీరపత్ని( మధురాంతకం రాజారాం - 14.1.1955/ రాణీ సంయుక్త), రాజనీతి (శండిల- 8.4.1955, శివాజీ), విజయ శిథిలాలు (ముదిగొండ శివప్రసాద్), పిశాచాలరాత్రి (ముదిగొండ శివప్రసాద్-24.5.1965,అక్బర్-ప్రతాప్), జైభారత్ (మహమూద్ -28.6.1965, పృథ్వీరాజ్), సమిధ (పురాణపండ రంగనాథ్, 10.3.1969), విద్యాపతి (కారుమంచి కొండలరావు/ రాయల కాలం), ఛాయ (అను/సుదర్శన్, 7.8.1959, చాణక్య-చంద్రగుప్త), దుర్గాదాస్ (ద్విజేంద్రలాల్ రాయ్/ 3.7.1959), శంభాజీ (పి. శంకరయ్య- 27.7.1962), నాగార్జునశిల్పాలు (కాలెపు వీరభద్రుడు,13.3.1972), ప్రబల (అను- 23.8.1957), భరతపురం కోట ముట్టడి (శ్రవ్య నాటిక, 26.6.1959, వెల్లస్లీ -మరాఠాల ఘర్షణ),. తిమ్మరుసు (ఏకపాత్ర, చేబ్రోలు చిన్మయ బ్రహ్మము, 15.3.1965).



– జాగృతి డెస్క్

కథానిక



ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

మనిషి కన్ను తెరచి మాటలాడడం ఎప్పుడు నేర్చుకున్నాడో అప్పుడే కథ పుట్టిందనుకుంటాను. చమత్కారం, కళలూ, శాస్త్రాలూ క్రమంగా పెంచుకుని మనిషి ఎంత మనీషి అయినా కథ మీద తన సహజ రుచిని చంపుకోలేకపోయాడు. దీనికి ఫలితమే కాబోలు కథ అంటే జీవితానికి పర్యాయపదం అయిపోయింది.

మానవులు ఏ దశలో వాళ్ళుగానీ–ఇద్దరు తటస్థపడ్డారంటే చాలు కథ ప్రారంభమయిందన్న మాటే. "ఏమిటోయ్, ముసిముసి నవ్వులు నవ్వుతూ, ఏమిటి కథ?" అని ఒకడు చనువుగా తన స్నేహితుణ్ణి పలకరిస్తే అతను కిలకిలలాడి "ఆఁ ఏముంది? మొన్న... వినలేదూ?" అని జీవనఖండంలోని వైచిత్రిని చలాకీగా చెప్పడం ప్రారంభిస్తాడు.

లుబ్ధావధాన్లు రామప్పంతుల్ని ఒక ప్రసంగంలో (మధురవాణితో) "నీ గిరీశం అన్నారేం?" అంటే రామప్పంతులు "అది వేరేకథ" అని దానికి తాళం వేసి బిగించేశాడు. కథ అనగానే దాన్ని వెలుగులోకి లాగాలనే కోరిక అవధాన్లుని ఎంత బాధించినా పాపం, అడిగే ధైర్యం లేక ఊరుకున్నాడు.

ఇలా ఎందరి గుండెల్లో – ఈ ప్రశ్నలూ, కథలూ తాళాలు పడి ఉండిపోయాయో గదా అని దిగులు పుడుతుంది.

ఇంకోచోట సౌజన్యారావు గిరీశాన్ని "నెపోలియన్! తక్షణం ఇంట్లోంచి వెళ్లిపో!" అంటే గిరీశం "డామిట్! కథ అడ్డంగా తిరిగింది" అని జాలిగా తలవంచుకుని వెళ్లిపోతాడు. కానైతే – తాత్కాలికంగా జాలి కలిగినా కథ అడ్డంగా తిరగడంలో ఎంత రక్తి ఉంది! కథలోనూ జీవితంలోనూ కూడా సుడిగుండాలు, మలుపులు, వంకరలు లేకపోతే ఏమి మాధుర్యం ఉంటుంది?

ప్రతి జాతీ, ప్రతి సాహిత్యం, మనిషి మనస్సుకు దగ్గరి చుట్టమైన కథను విడిచిపెట్టి ఏ పనీ చెయ్యలేదు. వేదకాలపు మహర్షి దగ్గర నుంచి పేదరాసి పెద్దమ్మ దాకా తమ శ్రోతల్ని రక్తిగా ఆకట్టడానికి కథను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు.

తెలుగుదేశంలో ఏడేళ్ల కుర్రాళ్ళ దగ్గర నుంచి ఇష్టంగా చెప్పుకునే ఏడు చేపల కథ ఎంత ఒడుపుగా నడిచింది! ఈ సుప్రసిద్ధ కథకు నాయకులైన ఏడుగురు కొడుకులను గన్న ఆయన ఏ దేశానికి మహారాజో! అంతఃపురములో ఇంతటి ఆందోళన కలిగించిన ఈ కథ తాలూకు పరిష్కారం ఒక చీమ చేతిలో ఉండటం ఎంత చక్కని నిర్వహణ!

ఇట్లా జాతిలో స్థిరపడ్డ బాలకథల్లోనే తెనుగు కథానికకు బీజావాపం జరిగిందన్న మాట.

తర్వాత కొంతకాలానికి తెనుగు సాహిత్యంలోనే చిన్నకథ ఒక ప్రత్యేకత సంపాదించి వృద్ధిలోకి వచ్చింది.

తెలుగులో చిన్నకథ పుట్టడానికి అనేకం కారణం అయ్యాయి. మొదటి నుంచి ఉన్న సంస్కృత కథల పరంపరా, పక్కగా అందివచ్చే బెంగాలీ కథల తోడుపాటూ, ఇన్నీ కలిసి తెనుగు చిన్న కథను తీర్చిదిద్దాయి.

ఈనాడు చిన్నకథకు పెద్ద స్వాగతం! నేడు చిన్నకథకున్నంతమంది పాఠకులు మరే సాహిత్య శాఖకు లేరేమో? ఏ పత్రిక చూచినా, ఏ గ్రంథాలయానికి వెళ్లినా అన్ని కళ్లూ చిన్న కథల కోసం వెదకడం చూస్తాం. అయితే ఏమిటీ చిన్నకథ విశేషం?

ఇంచుమించు అన్ని దేశాల్లోనూ నవీన రచయితలు చేసిన విచిత్రకృషి చిన్న కథ. పండితులూ, అపండితులూ, బాలురూ, స్త్రీలూ కూడి కొద్దిసేపు చదివి ఏ జీవితం మెరుపునో, రసమయ సన్నివేశాన్నో చూచి చటుక్కున ఆనందించడానికి వీలయిన చిన్న రచన యిది.

అగ్నిపురాణంలో గద్యరచనా విభాగాలను వివరిస్తూ కథానిక అని ఒకటి చెప్పాడు. అది సరిగ్గా మన చిన్నకథకు సరిపోతుంది. "భయంకరాలూ, సుఖకరాలూ అయిన ఘట్టాలు ప్రధానంగా ఉంటాయి. కరుణం ప్రముఖంగా ఉండవచ్చు. చెప్పదలచింది క్లుప్తముగా ఉండాలి. అప్రధాన విషయాలు పెరిగిపోగూడదు. అది కథానిక" అని చెప్పాడు.

ఈ కథ నిర్వచనంతో ప్రసిద్ధ విదేశ రచయితల నిర్వచనం కూడా ఇంచుమించు సరిపోతుంది.

ఎడ్గార్‌ఎలన్‌పో, హెచ్.జి.వెల్స్ ఇద్దరూ గూడా "కథానిక ఒక్కసారి కూర్చుని 15 నిమిషాల నుంచి 50 నిమిషాలలోగా చదివెయ్యదగినదిగా ఉండా" లన్నారు. జెరాల్డు బుల్లెట్ ఇట్లా అన్నారు. "చిన్న కథ ఒక ఉజ్జ్వల సౌందర్యాన్నో, భయంకర దృశ్యాన్నో, కరుణాద్భుత సన్నివేశాన్నో ఆధారం చేసుకుని నిలబడుతుంది." ఇప్పుడు కథానిక అంటే ఒక విధంగా మనం అవగాహన చేసుకోవచ్చు.

కథానిక ఎంత క్లుప్తంగా ఉంటే అంత మంచిది. అంటే రచయిత తలచిన ప్రయోజనం దాటి ఏ విధంగానూ బలిసి పోగూడదన్నమాట. ఇందులో నవలలాగ, నాటకంలాగ జీవిత ప్రపంచం అంతా ఇమిడ్చి లాభం లేదు. ఒకే ఒక్క ఉద్దేశంతో ఇది తారాజువ్వలా ఎగసి పగిలి పువ్వులు రాల్చి ఊరుకోవాలి. పాఠకుడికి స్ఫురింపజెయ్యడం దీని పనిగాని నాలుగువైపులూ చిత్రించి చూపడం దీని పనిగాదు. మొత్తంమీద – నవల ఒక ఉదాత్త తృప్తి అయితే కథానిక ఒక ఉత్సాహగుళిక–

తెలుగునాట 1911 నుంచి ఈ రచనకు విఘ్నేశ్వరపూజ జరిగింది. నాటి నుంచి పలువురు ప్రముఖులు ఈ క్షేత్రంలో కృషిజేసి, చక్కని కథానికలు వ్రాసి తెలుగు సరస్వతికి సమర్పించారు.

నవసాహిత్య ప్రపంచానికి తొలిపూజ చేసిన శ్రీ గురజాడ అప్పారావుగారు రెండు గొప్ప కథలు వ్రాశారు. 1. దిద్దుబాటు, 2. దేవుడు చేసిన మనుష్యుల్లారా... అనేవి.

'దిద్దుబాటు' ఘటనా సౌందర్యంలో దొడ్డది. భర్త చెడు నడతకు భార్య చెప్పిన పాఠం ఇందులో జీవం. నౌకరు రామునితో యజమాని సంభాషణ గిలిగింతలు పెట్టి వదులుతుంది.

ఇక – రెండవ కథలో రచయిత కల్పించిన రామతీర్థాల వాతావరణం, ప్రకృతి అందం కథకు ఉపాధిగా అమరాయి. సాతాని మనవాళ్లయ్య, మునసబు, నాయుడు, ఆచార్యులుగారి కోడలు మొదలైన నాటి జీవిత పాత్రలతో, అచ్చపు తెలుగు వాడుకభాషతో మతాల మూర్ఖం వెలుగు నీడలతో సమగ్ర సుందరంగా నడచింది.

ఆంధ్ర కథకుల అగ్రపీఠానికి చెందే కథకుల్లో శ్రీచలంగారు ఒకరు.

ఏమీ ప్రయత్నం చెయ్యని ఒక శక్తిమంతమైన భావంతో సాటిలేని వాతావరణం సృష్టించి రకరకాల పాత్రలతో కథ నిర్వహించడం ఈయన సొమ్ము.

'హంపీ కన్యల్లో' కథ ఏముంది?

ఆ శిథిల విజయనగర సామ్రాజ్య చిహ్నాలతో నిట్టూర్పులు విడిచే ఆ కట్టడాల, కొండల దగ్గర తుంగభద్ర ఒడ్డున నడచిన కథలో కల్పించిన అద్భుత ప్రపంచం ఏనాటికీ మరపురాదు. ముదర ఆంధ్రాభిమాని పద్మనాభంగారి భార్య రాజేశ్వరీ, దొంగల హంగామాలో నల్లపిల్ల చంపూ చదివిన మనస్సులో

# చిన్నకథ

## ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

చెరగని బొమ్మలు.

గొప్ప వాతావరణంలో ఎంత ఇంద్రజాలపు కథ పుట్టవచ్చునో ఇది రుజువు చేస్తుంది. ఇది ఎంత కులాసాగా నడిచిందో అంత గంభీరమైన మరో కథ 'వేదాంతం'.

మిత్రుడు ఆత్మహత్య చేసుకున్నాడని విని ఒకాయన మిత్రుని భార్యను ఓదార్చాలని ఆమె దగ్గరికి వెళ్లి ఆమె మానవ తృణీకరణం మీద మోజై ఆమెతో కొన్నాళ్లు గడుపుతాడు. వారి దగ్గర కనపడే మానవ హృదయ దిగంబరత్వం, చుట్టూ ఆవరించిన నీరవ భయంకర ప్రకృతీ చిత్రించడానికి లోకాన్ని పెల్లగించి చూడగల రచయితలకు తప్ప అన్యులకు సాధ్యం కాదేమో.

చిన్న కథల ప్రసక్తిలో చింతా దీక్షితులుగారిది ఒక విశిష్ట స్థానం.

ఆయన శ్యామల కథలోని వస్తు గౌరవం, కథన చాతుర్యం, 'లేడీస్ కల్చరల్ క్లబ్బు'లో వటీరావుగారి పచ్చి పాశ్చాత్య నాగరికతా వ్యామోహం, దాని వెనుక ఉజ్జ్వలంగా నడచిన ఈయన వ్యాఖ్యానం శ్రద్ధగా గమనించదగ్గవి.

వేలూరి శివరామశాస్త్రిగారు మొట్టమొదట మంచికథలు వ్రాసి పేరు పడిన వ్యక్తి.

ఈయన 'అతిథిదేవుడు', 'అంతర్నాటకం' వంటి కథల్ని తెనుగుజాతి మరవదనుకుంటాను. 'అతిథి దేవుడు'లో సంఘటన నేర్పయినది. బ్రాహ్మణ శిష్ట సాంప్రదాయాల ఇంటిలో భోంచెయ్యడం అంటే ప్రాణాంతకమనుకునే ఒక పట్నవాసపు గుమాస్తాకు తాను వెళ్లిన పల్లెటూళ్లో 'ఆనందభవనం' కనపడలేదు. అంటే హోటలు. అతిథిని దేవుడుగా భావించే ఆ వూరి గృహస్తు దుంటీశ్వరుడుగారు ఈ అతిథిని విడవకుండా వెంట పరుగెత్తి త్రోవలో పడిపోతాడు. ఆ ఆర్యభావ గంధానికి పాఠక హృదయం ద్రవిస్తుంది.

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు అచ్చపు తెలుగుకథకులు. శుద్ధ గోదావరి జిల్లా తెనుగు వాక్యాలతో గోపురాలు కట్టి ఆయన కథలు నడుపుతారు.

సంభాషణను మాత్రమే కథకు వాహకంగా తీసుకొని కథను గుర్రంలా పరుగెత్తించడం ఈయన ప్రత్యేకత.

ఈయన గొప్ప కథలు 'ఇల్లు బట్టిన వెధవాడ బడుచు'. 'గులాబి అత్తరు'. ఇత్యాదులు చాలా.

అడవి బాపిరాజుగారు కూడా ఈ శ్రేణిలో గణించదగిన కథకులు.

కథ ఎత్తుకుని ఒయ్యారాలు పోతూ, కళ కోసమే అన్నట్టు కథ వ్రాయడం ఈయన ఒడుపు. నిదర్శనంగా 1. భోగీరలోయ 2. తిరుపతి కొండ మెట్టు అనే కథలు చూడవచ్చు.

శ్రీనివాస శిరోమణిగారు చురుకైన అనేక కథలు వ్రాశారు. ఆయన కథలంటే "ధర్మ సంస్థాపనం" జ్ఞాపకం వస్తుంది. తెనుగు పాత్రలతో ఒకే సమస్యతో నిండుగా నడిచిన ఉదాత్త కథ ఇది.


మునిమాణిక్యంవారు తెనుగు ఇల్లాలినీ, పిల్లల్నీ తమ కథల్లో అమరుల్ని చేసి విడిచిపెట్టారు.

20వ శతాబ్ద మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబానికి ఆయన కథలు అద్దం. కాంతం వంటి భార్యా, శరద్రాత్రులూ అంటే సంసారం తెగించిపోయే పరివ్రాజకుడు కూడా దండ కమండలాలు గిరవాటేసి, తిరిగి ఇంటికి వస్తాడనుకుంటాను. అడుగడుగునా, పచ్చని చెట్టు గుబురులో నుంచి తొంగి చూచే తెల్లని పూవుల్లా కనపడే హాస్యం ఈయన రచనకు ఒక పెద్ద శ్రీరామరక్ష.

మంచి కథల ప్రసక్తిలో మొక్కపాటివారి 'చిత్తరువు' 'కోత పైకోతలు' జ్ఞాపకం రాకుండా ఉండవు. ఇందులో రెండో కథ 'టెక్నిక్'లో అంటే రచనా విధానంలో ఎంపిక చెయ్యదగ్గది.

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారి 'ఒట్టు' అనే కథ దేశంలోని ఒక తరహా దొంగ సంస్కారుల్ని చూసి అమాయకుల్ని చెంప పెట్టుతో మేల్కొలిపి, మంచి ప్రయోజనం సాధించింది.

"కథంటే మానవుల జీవితాంశాలు చిత్రించడం కాదు. ఆ మానవుల మనస్తత్వము కర్ణికగా పెట్టుకొని అక్కడ జరిగే ప్రచండ ఇంద్రజాలం చిత్రించడం కథకు జీవం" అనే వాదం కూడా ఈనాడు బయలుదేరింది.


అడవి బాపిరాజు


కనుపర్తి వరలక్ష్మమ్మ

తెనుగు భాషలో బహుముఖాలుగా అపారమైన కథానికా వ్యవసాయం ఇప్పుడు సాగుతూన్నది. ఏ యువరచయిత చేతి నుంచి ఎట్టి అద్భుతరచనవస్తుందో చెప్పలేం.

యువరచయితలు వందలు రచనలు కురిపిస్తున్నారు.

ఎక్కువమంది ప్రియంగా మూగే ఈ రంగంలో చెత్త గూడా ఉత్పత్తి అవుతూన్న మాట వాస్తవమే. అయితే చిన్న కథలు బాగా చదివి వర్గీకరించి మంచి చెడ్డలు సోదాహరణంగా చెప్పే కథానికా విమర్శ పుట్టిన మీదట గొప్ప కథలు వచ్చే అవకాశం లేకపోలేదు.


ఒక్కటేమాట – పాఠకుడు ప్రతివాడూ కథ మంచిదో చెడ్డదో తెలిసికోడానికి రచనాసూత్రాలు కనుక్కోనక్కరలేదు.

మంచి హృదయం, అభిరుచీ ఉన్నవాడయితే కథ చదవగానే ఈ ప్రశ్నలు వేసుకుంటాడు. 1. ఎక్కడైనా, ఎందుకైనా మనస్సు ఒక్కసారి జల్లుమన్నదా? 2. రెండు నిమిషాలు కథ నిన్ను నిలిపి ఆలోచించమందా? 3. కళ్లు మూసుకుంటే ఏ పాత్ర అయినా నీకు ప్రత్యక్షం అయిందా? చాలు.

ఇందులో ఏ ఒక్కటి ప్రబలంగా జరిగినా అది జీవత్కథానిక.

**– జాగృతి, 4.9.1949**





# తెలుగు కథ

తెలుగు సాహిత్యంలో ఇతర ప్రక్రియలను అధిగమించి ఇరవయ్యో శతాబ్దం తనదేనని చాటుకున్నది కథా ప్రక్రియ. సాహిత్య చరిత్రలో సుస్థిరంగా ఉన్న మహనీయులుగా చెప్పుకునే కావ్యకర్తలూ, నవలాకారులూ, నాటకకర్తలూ అంతా కథంటే ముచ్చట పడడం అందుకు నిదర్శనం. ప్రయోజనం, ప్రయోగం అనే రెండు గట్లను ఒరుసుకుంటూ, కాలంతో సంభాషిస్తూ ప్రవహిస్తోన్న సుందర స్రవంతి తెలుగు కథ. టేకుమళ్ల కామేశ్వరరావు తన కథా సంకలనాన్ని గిడుగు రామమూర్తిగారికి అంకితం ఇచ్చారు. ఆ

మనిషిలోని స్వార్థాన్ని చూపడం ఒక్కటే కాదు, మధ్యతరగతి వెతలు, అల్ప సంతోషాలను ఆవిష్కరించడమే కాదు, తెలుగు కథ వాటిని అధిగమించి మహోన్నత ఎత్తులకు ఏనాడో చేరుకుంది. శ్రమకు కావ్య గౌరవం ఇచ్చింది. 'గాలివాన' (పాలగుమ్మి పద్మరాజు), 'నీలి' (పురాణం సుబ్రహ్మణ్యశర్మ) కథలతో అంతర్జాతీయ ఖ్యాతినీ ఆర్జించింది.


**ఓనమాలు**

1902 భండారు అచ్చమాంబ రాసిన కథను బట్టి ఇప్పుడు తెలుగు కథ కొన్ని రోజులలోనే 125వ పుట్టిన రోజుకు సిద్ధమైందని అనవచ్చు. అచ్చమాంబ పేరు ఇక్కడ స్మరించుకోవడం ఒక అవసరం. ఆమె రాసిన 'స్త్రీవిద్య' (భార్యాభర్తల సంవాదము) కథ 'హిందూ సుందరి'లో 1902లో అచ్చయింది. ఈ కథ శైలి ఎలాంటిదో ఉప శీర్షికే చెప్పేస్తుంది. చదువు అవసరం గురించి భర్త తన భార్యకు చెప్పడమే ఇందులో కథాంశం. స్త్రీలు విద్య నేర్చుకుంటే భర్తల ఆయువును హరించడమేనని భార్య అంటుంది. కానీ ఇలాంటి సూత్రీకరణలు కొందరు పండితుల కుట్ర అంటాడు భర్త. పైగా 'ప్రస్తుతము పురుషుల కంటెను స్త్రీలు విశేష జ్ఞానసంపన్నులగుట యధికయావశ్యకము. ఏలన నికముందు పుట్టబోవు వారి నున్నతపదవికి తెచ్చుట స్త్రీలయధీనములోనిదై యున్నది. తల్లి విద్యాహీనయు దుర్గుణమయునయిన నామె సంతానమంతయు నటులనే యగటయు దల్లి విద్యావతియు సద్గుణవతియునైనచో నామె సంతానము మిక్కిలి యోగ్యతను గాంచగల్గుటయు సహజము' వంటి లోతయిన వ్యాఖ్య ఇందులో కనిపిస్తుంది. రచయిత్రి కోణం నుంచి చూస్తే స్త్రీ, సమాజంలో ఏ మెట్టు మీద ఉందో స్త్రీలు గుర్తించడం అప్పుడే మొదలైందని అనిపించే కథ ఇది. ఇలా ఒక బలమైన సామాజికాంశంతో రాసిన కథలే అవన్నీ. కానీ శైలి, వాతావరణం వంటి ఉపాంగాలు అంత బలంగా కనిపించవు. 1903లో మహామహోపాధ్యాయ ఆచంట వేంకటరాయ సాంఖ్యాయశర్మ గారు 'అపూర్వోపన్యాసం' అన్న కథ (పత్రిక: కల్పలత, ఆయనే విశాఖ నుంచి వెలువరించారు) ప్రచురించారు. ఇది చదివితే మన కథ ఎంత త్వరగా మార్పులు సంతరించుకుందో అర్థమవుతుంది. సునిశిత హాస్యంతో సాగే ఈ కథలో అసలు వస్తువు విధవా పునర్ వివాహం. విధవా పునర్వివాహం చేసుకున్న ఒక సంస్కర్త తనకు జరిగే సన్మానంలో ఎలా ప్రసంగించాలో స్నేహితుడు (శ్రీధరశాస్త్రి, హనుమంతరాయ వారి పేర్లు) నుంచి శిక్షణ పొందడం ఇందులో కనిపిస్తుంది. సత్కరించడమే కాకుండా ఎలాగూ ఒక బహుమానం కూడా ఇస్తారు కాబట్టి, సమయోచితంగా అది తమ కొత్త సంసారానికి ఎలా ఉపయోగపడుతుందో ప్రసంగించమని అతని స్నేహితుడు చెబుతాడు. ఆ బహుమతితో తన శ్రీమతి ఎంత సంతోషిస్తుందో కూడా చెబితే ఉపన్యాసం మరింత రక్తి కడుతుందని మెలకువలు చెబుతాడు. వెండిపళ్లెం బహూకరిస్తే ఎలా ప్రశంసించాలో, పట్టుబట్టలయితే వాటిని ఉపన్యాసంలోకి ఎలా తీసుకురావాలో కూడా చెబుతాడు. అయితే సన్మానకర్తలు బంగారు పిడి ఉన్న మంచి బెత్తం బహూకరిస్తారు. ఈ బెత్తం బహుమానంగా ఇవ్వడం వల్ల తన శ్రీమతి ఎంతో సంతోషిస్తుందని, ఇది తమ సంసారానికి అత్యంతావశ్యకమని ఆయన ప్రసంగిస్తాడు. 1903లోనే 'కల్పలత'లోనే 'లలిత' అనే మరో కథ వచ్చింది.


'లలిత'కు రచయిత పేరు ఇవ్వలేదు. కాబట్టి సాంఖ్యాయనశర్మే రాసి ఉంటారని ఒక అభిప్రాయం. 1977లో విశాఖ సాహితి ఆధ్వర్యంలో అక్కడే జరిగిన ఒక సభలో పురిపండా అప్పలస్వామి మాట్లాడుతూ, తెలుగులో తొలి కథ 'లలిత'నే పేర్కొనాలని అన్నారు. తరువాత ఈ రెండు కథలను ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదించి ప్రచురించింది. వాటిని చదవిన తరువాత 'దిద్దుబాటు'ను తొలి తెలుగు కథగా అంగీకరించడానికి పెద్దగా అభ్యంతరాలు లేకపోయాయి. 'జనానా' లేదా 'తెలుగు జనానా' పత్రిక 1905లో వీరేశలింగంగారి శిష్యుడు రాయసం వేంకటశివుడి అధీనంలోకి వచ్చింది. విరివిగా కథలు ప్రచురించింది.

1905లోనే తణుకు నుంచి 'సువర్ణలేఖ'

# ...కు 120 ఏళ్లు



సందర్భంలోనే, నలభయ్యేళ్ల నుంచి ఏవేవో ప్రక్రియలని ఆశ్రయించాను గానీ, ఇలాంటి ఒక్క కథ రాసినా బాగుండేదని ఇప్పుడనిపిస్తున్నది అన్నారట గిడుగు. షడ్దర్శన పండితులు వేలూరి శివరామశాస్త్రి కూడా అనర్ఘరత్నాలనదగిన కథలు రాశారు. శేషాద్రిరమణ కవులు, అక్కిరాజు ఉమాకాంతం, గిడుగు వేంకటసీతాపతి, కవికొండల వెంకటరావు, కోటంరాజు పున్నయ్య కథకులే. విశ్వనాథ, కృష్ణశాస్త్రి, దేవరకొండ బాలగంగాధర తిలక్, శ్రీశ్రీ, గుంటూరు శేషేంద్రశర్మ, సిరివెన్నెల సీతారామశాస్త్రి చక్కని కథలు రాసినవారే.





వెలువడింది. వేదురుమూడి శేషగిరిరావు దీని అధిపతి. ఆయనే తను రాసిన కొన్ని కథలను అందులో ప్రచురించారు. పానుగంటి లక్ష్మీనరసింహారావు కథలు కూడా ఇందులో వచ్చాయి. తెలుగులో తొలి కథా సంకలనం 1911లో వచ్చింది. అదే వేదురుమూడి శేషగిరిరావు వెలువరించిన ‘మదరాసు కథలు’, ‘గురజాడకు ముందు కథ లేదనడం దుస్సాహసం. ఐతే అప్పుడు కనిపించే కథకులు పదికి మించరు. గురజాడ తరువాత పరిస్థితి కూడా ఇదే. కానీ భాష, ఇతివృత్తం, శిల్ప నిర్వహణలలో కొత్తదనం వాకిటకు తెలుగుకథను నడిపించి, వాటి తలుపు తట్టించినవాడు గురజాడే’ అంటారు డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు.

**తెలుగు కథకు ‘దిద్దుబాటు’**

గురజాడ 1910లో ప్రచురించిన కథ ‘దిద్దుబాటు’లో ఇతివృత్తం, శిల్పం, భాష వంటి అంశాలను పరిశీలిస్తే చక్కని చిత్రపటం కళ్ల ముందు ఆవిష్కృత మవుతుంది. అదేకాదు. గురజాడ మిగిలిన కథలు ‘మీపేరేమిటి’, ‘మెటిల్డా’, ‘సంస్కర్త హృదయం’, ‘పెద్దమసీదు’ వంటివి ఆధునిక పరిణత కథకు నిర్వచనాలుగా ఉంటాయి. ఈ కారణాల చేతనే, ‘తెలుగు కథ పుడుతూనే యౌవనంలోకి ప్రవేశించింద’ని వల్లంపాటి వెంకటసుబ్బయ్య అన్నారు.

1920–1940ల మధ్య ఆధునిక తెలుగు కథ సర్వాంగసుందరంగా ఆవిర్భవించిందని చెప్పవచ్చు. అచ్చమాంబ ‘విద్య’లో భార్యను భర్త (ఈ పాత్రలకు పేర్లుండవు) సంస్కరిస్తే, గురజాడ ‘దిద్దుబాటు’లో భార్య (కమలిని) భర్త (గోపాలరావు)ను సంస్కరిస్తుంది. గురజాడ వారి ‘మీ “పేరేమిటి’, ‘మెటిల్డా’, ‘సంస్కర్త హృదయం’ తెలుగు కథకు దిశానిర్దేశం చేయగలిగినవే. ‘పెద్ద మసీదు’ ఆయన సత్యనిష్టకు నిదర్శనం. 1929లో వచ్చిన ‘సాహిత్య’ అచ్చంగా కథల పత్రిక. తల్లావఝుల శివశంకరశాస్త్రి, కొడాలి ఆంజనేయులు దీనికి సంపాదకత్వ వహించారు. వేలూరి శివరామశాస్త్రి, చింతా దీక్షితులు, విశ్వనాథ, వఝుల బాబూరావు, మునిమాణిక్యం నరసింహారావు, శ్రీనివాస శిరోమణి, చలం, కొడవగంటి వెంకటసుబ్బయ్య (కొకు సోదరుడు) వంటి వారి కథలు ఇందులో వచ్చేవి. ‘సాహిత్య’ వచ్చిన తరువాత కథకులు పెరిగారు. ఇరవై దశకంలోనే ‘భాసుడు’ కలం పేరున్న రచయిత ‘లాజరస్’ అనే కథ వెలువరించారు. ఇది దళితులకు సంబంధించిన కథ.

విశ్వనాథ వారి ‘వీరవల్లడు’ కథలో కథానాయకుడు కూడా అట్టడుగు వర్గాల నుంచి వచ్చినవాడే. 1920–40 సంవత్స రాల మధ్య తెలుగు సాహిత్య చరిత్రలో గొప్ప కథకుల సమాహారం కనిపిస్తుంది. వస్తు వైవిధ్యంతో పాటు, శిల్ప నిర్మాణం కూడా అద్భుతమనిపిస్తుంది. ప్రపంచం నలుమూలలా ఆలోచనలు వికసించిన కాలం అదేనని కూడా అంటారు. తెలుగు సాహిత్యం కూడా అందుకు భిన్నం కాదు. ఎవరూ ఊహించలేని కథాంశంతో విశ్వనాథ సత్యనారాయణ కలం నుంచి ‘ఇంకొక విధము’ (1922) పేరుతో గొప్ప కథ వెలువడిన కాలం కూడా అదే. స్వలింగ సంపర్కుల గురించి ఈ కథలో విశ్వనాథ చెబుతారు. అందుకు ఆయన అనుసరించిన శైలి కూడా అద్భుతమే. రంగస్థలం మీద ఎంతో పేరున్న నటుడికీ, ఆయనను ఆరాధిస్తూ ఆయన పక్కన స్త్రీ పాత్రలు వేసే మరొక యువనటుడికి మధ్య సాగే ప్రకృతి విరుద్ధమైన బంధమే ఈ కథలోని వస్తువు. ఇదొక చిన్న కథ. అయితే అవధులు ఎరుగని అంతర్లీనత పాఠకుడిని విస్మయపరుస్తుంది. ‘ఉరి’, మాక్లీ దుర్గంలో కుక్క’, ‘జీవుడి ఇష్టము’ వంటి కథలు ఎన్నదగినవే నేరం చేయని వ్యక్తికి ఉరిశిక్ష పడుతుంది. దానిని విశ్వనాథ నిరసించిన తీరు (‘ఉరి’లో) హేతుబద్ధంగా ఉంటుంది. ఆయన రాసిన దాదాపు నలభయ్ కథలు అన్నీ రమణీయమే.


**పురాణాల పునఃకథనం**

1928 (భారతి) మాసపత్రికలో ప్రచురితమైన ‘కైక’ కథ చదివిన పాఠకుడు ఎవరైనా ఒక్క క్షణం చకితుడు కావడం తప్పదు. ఆదుర్తి భాస్కరమ్మగారు రాసిన ఈ కథ రామాయణంలో కైక గురించే. లోకమంతటికీ దాదాపు ప్రతి నాయికగా మాత్రమే గుర్తుండే కైక పాత్రను ఈ రచయిత్రి మలచిన తీరు నభూతో నభవిష్యతి. కథ ముగించాక రాముడికి కాదు, కైకకు చేతులెత్తి నమస్కరించాలని అనిపిస్తుంది.

కొన్ని క్షణాల పాటు సాకేత నగరంలో విహరింప చేసే ఈ కథలో పురాణంలోని ఆత్మకు భంగం కలగ కుండా స్త్రీ పాత్ర ఔచిత్యాన్ని ఎంత ఉన్నంతగా చిత్రించవచ్చునో తెలుసుకోవచ్చు. విష్ణువు అవతార మైన తాను ఈ భూమ్మీద మనిషిగా పుట్టినది సకల భోగాలు అనుభవించడానికి కాదని, రావణుడు వంటి దుష్టశక్తిని సంహరించడానికని, పట్టాభిషేకం జరిగితే ఆ కర్తవ్యాన్ని నిర్వర్తించలేనని ముహూర్తానికి ముందు రాత్రి రాముడు కైక నివాసానికి వచ్చి విన్నవిస్తాడు. తరువాతి కథ తెలిసినదే. రాముడి ఇష్టంతోనే ఆమె భరతుడి పట్టాభిషేకం, రాముడి అరణ్యవాసం కోరుతుంది.

**విశ్వదృష్టి**

కాలం విశ్వమానవాళిని దారుణంగా గాయ పరిచిన దృష్టాంతం చరిత్రలో ఒక్కొక్క మలుపులో కనిపిస్తూ ఉంటుంది. అక్కడ వైయక్తికమైన విషాద చిత్రణ మీద చరిత్రకారుడికి దృష్టి ఉండదు. కానీ ఆ గాయం చిన్న కుటుంబాన్ని ఎంత దారుణంగా ప్రభావితం చేసిందో రచయిత గమనిస్తాడు. అదే ఒకనాడు (తరువాత కూడా) ప్రపంచాన్ని నలిపేసిన ఆర్థికమాంద్యం. మూకుమ్మడిగా ఉద్యోగాలు పోవడం, ఉద్యోగాలలో మిగిలిన వారయితే జీతాలలో కొంత “త్యాగం” చేయడం, పాత జీతాలతో నిమిత్తం లేకుండా చౌకగా పని చేయడానికి క్యూలు కట్టడం, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటి కడుపు కట్టుకోవడం ఆ సమయంలో కనిపించే దృశ్యాలే. సరిగ్గా ఇవే దృశ్యాలతో సాగే కథ ‘డిప్రెషన్–చెంబు’. 1934 (భారతి)లో వెలువడిన ఈ కథకు కేన్స్ ఆనాటి మహామాంద్యం, వేలూరి శివరామశాస్త్రి రాసిన ఈ కథ చదువుతుంటే చరిత్ర అంటే గతానికి, వర్తమానానికి జరిగే ఒక అనంత సంభాషణ అన్న ఈహెచ్ కార్ వ్యాఖ్య గుర్తుకు రాకుండా ఉండదు. మహాలక్ష్మి అనే ప్రౌఢ బియ్యే(ఆనర్స్) చేసిన పెద్ద కొడుకు రామారావు కుటుంబాన్ని ఉద్ధరిస్తాడని, నెయ్యి పెరుగూ వేసి అన్నం పెడితే, మిగిలిన పిల్లలకు అక్షరాలా పొడి మెతుకులు పెడుతూ ఉంటుంది. చివరికి ఇంట్లోని బంగారం, వెండి, ఇతర వస్తువులు కూడా కరిగి పోగా రామారావు భార్య తులసి ఒక చెంబు తీసుకుని అయవారానికి బయలుదేరడంతో కథ ముగుస్తుంది. కొద్దిగా తరువాతే అయినా వేలూరి వారే రాసిన మరో గొప్ప కథ ‘ఒకటే చీర’(1947, ఆంధ్రపత్రిక). కటిక దారిద్ర్యంలో ఉన్న ఒక కుటుంబంలో అత్త, కోడలు ఒకరి తరువాత ఒకరు మాత్రమే బయటి ప్రపంచంలోకి వస్తూ ఉంటారు. ఇందుకు కారణం – వారిద్దరికి ఉన్న ఒక్కటే చీర, శాస్త్రిగారి ‘ఓబయ్య’ కథ కూడా ఎంతో ప్రసిద్ధిగాంచింది. తరువాతి కాలాలలో మహనీయులు ఎందరో తెలుగు కథను సుసంపన్నం చేశారు.



**అత్తరు గుబాళింపు**

కథక చక్రవర్తి శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు రాసిన అసంఖ్యాకమైన కథలలో దేని ప్రత్యేకత దానిదే. ‘గులాబీ అత్తరు’, ‘వడ్లగింజలు’ ఈ రెండు అద్భుత కథల బీజాలు ‘అశ్వహృదయం’ అనే కథలో ఉన్నాయనిపిస్తుంది. ‘మార్గదర్శి’, అరికాళ్ల కింద మంటలు’, ‘ఇల్లుపట్టిన విధవాడబడుచు’... ఏ కథ తీసుకున్నా ప్రత్యేకంగానే కనిపిస్తుంది. ‘ఆ తవ్వాయి వస్తే...’ కథ దళిత సమస్యను చర్చిస్తే, వారి చివరి కథ ‘గుర్రప్పందాలు’ నిరుద్యోగ సమస్య తీవ్రతను ఆవిష్కరిస్తుంది. తన కథలను తాను నడిపే ‘ప్రబుద్ధాంధ్ర’లో ఆయన ఎక్కువ ప్రచురించేవారు.

దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి, శ్రీశ్రీలకు కవులుగా ఉన్న ఖ్యాతి వారూ కథకులేనన్న సంగతిని విస్మరించేలా చేసింది. ‘అవ్వ తిరనాళ్ళలో తప్పిపోయింది’ కథలో దేవులపల్లి ఎంతో హాస్యాన్ని పండించారు. తెలుగువారు ఎప్పటికీ మరిచిపోలేని మరో కథకుడు మల్లాది రామకృష్ణశాస్త్రి. ఆయన రాసిన ‘దుమువులు’ కథ తెలుగు కథా సాహిత్యానికి అక్షరాభరణం. ‘ఒక్కరి కూటికీ గుడ్డకూ అక్కరకొచ్చేది మీ బాస–మందిలో పదేది మా బాస...” ఇందులో మొదటిది పండిత భాష, రెండోది జానపదుల గుండె చప్పుడు. ఈ రెంటిలో ఏది గొప్పదో తెలుసుకో మంటాడు రచయిత. అయితే ఈ శాశ్వత సత్యాన్ని చెప్పడానికి మల్లాది వారు తిక్కన తండ్రి కొమ్మన జీవిత కథను తీసుకున్నారు. కొమ్మనకు కొండ పడుచు ద్వారా పుట్టిన గురునాథుడు తండ్రినీ, సోమయాజి తమ్ముడైన తిక్కనను చూడడానికి వచ్చి ఈ సందేశం ఇస్తాడు. కథ నడిపిన తీరు, సన్నివేశ కల్పన రమణీయం. కథ చివరకు వచ్చే సరికి ఆనంద బాష్పం పారకుడి కంటి కొలకన ఉంటుంది. చివరి వాక్యం చదివాక ఆ బాష్పం మీద ఇంద్రధనుస్సు విరిసి ఉంటుంది. చలం గారి కథలలో ‘దోషగుణం’ ఎవరు మరిచి పోగలరు? ఎన్ని గొప్ప కథలు రాసినా ఆయన కథలలో దీనికో ప్రత్యేకత ఉంది. ఇందులో శారదాంబకు జరిగిన అన్యాయం రక్తకన్నీరు తెప్పించదూ! అలాగే మునిమాణిక్యం నరసింహారావు గారి కథలెన్నో! ఒక్క కథ గురించి–అదే ‘తీర్పు’. తన కొడుకు చెవులు మెలేసినందుకు ఒక ఇల్లాలికి ఆగ్రహం వస్తుంది. మెలేసిన వారు తాతయ్యే. అంటే మామగారే. పైగా పింఛను తీసుకుంటున్న ఉపాధ్యాయుడే. కన్నదానిగా తాను పడుతున్న బాధ ఎలాంటిదో ఆ మామగారి అనుభవానికి తేవాలని ఆమె నిర్ణయించుకుంటుంది. అది కూడా ముల్లును ముల్లుతో తీయాలన్న వ్యూహంతోనే, పైగా పడకగదిలో... అందుకే తన భర్త చెవులను మెలిపెడుతుంది. తమాషా అయిన కథ ఇది. ఇక ‘కాంతం కథల’ గురించి ఎంత చెప్పినా తక్కువే.

భమిడిపాటి కామేశ్వరరావు, వేదుల సత్యనారాయణశాస్త్రి, తల్లావఝుల శివశంకరస్వామి, తెన్నేటి సూరి, శిష్ట్లా ఉమామహేశ్వరరావు, మొక్కపాటి నరసింహశాస్త్రి వంటి వారంతా కథలు రాశారు. 1937లోనే ‘స్వేచ్ఛ’ వంటి కథ మన కథా సాహిత్యంలో కనిపిస్తుంది. ఇది నిజంగా విశేషం. ‘నేను ప్రేమకోసం తహతహలాడలేదు. స్వేచ్ఛ కోసం తహతహలాడేను’ అంటుంది. పేరు పెట్టని స్త్రీ పాత్ర. కొడవటిగంటి కుటుంబరావు రాసిన ఈ కథ ఒక సంచలనమే. ఈమె శేషాచలం అనే మరో వివాహితుడితో లేచి వస్తుంది. అతడు విడిచి పెడతాడని ఆమెకు రూఢిగా తెలిసినా స్వేచ్ఛ కోసమే ఇంతకు తెగిస్తుంది. అన్నలూ, బంధువులూ ఆమెలో విపరీతమైన మదాన్ని చూస్తారు. కానీ ఆమెలో కనిపించేది స్వేచ్ఛ పట్ల ఒక ఉగ్రకామన. దీనిని గొప్పగా ఆవిష్కరించారు కొకు. 1938లో రాసిన ‘జూదం’ కథ తమాషా మలుపు కోసం రాసినట్టు ఉంటుంది. అయితే 1947లో రాసిన ‘ఆడబ్రతుకు మధురం’ కథ మాత్రం విశిష్టంగా ఉంటుంది. ఈ మకుటంతో రేడియోలో ఒక పాట వస్తుంటే ఒక బాలిక స్వగతం చెప్పుకుంటున్నట్టు కొకు ఈ కథ రాశారు. ‘తాతయ్య అమ్మమ్మను కొడతాడు. నాన్న అమ్మను కొడతాడు. బావ అక్కని కొడతాడు..’ ఇలా మొదలవుతుందీ కథ. ఇప్పుడు ఫెమినిస్టులు ముందుకు

తీసుకు వచ్చిన అనేక అంశాలు అందులో కనిపిస్తాయి. నాన్నకి ఆదివారం, జబ్బు చేస్తేనూ సెలవు. అయితే అమ్మకు ఆ అవకాశం లేదు. ఇలా దెబ్బలు తినడం, హింస పడడం గత జన్మలో ఆడవాళ్లు చేసుకున్న పాపఫలితమని, ప్రగతినీ, స్త్రీ పురుష సమానత్వాన్ని ఈ జన్మలో చేస్తున్న పాపమనీ చెబుతూ ఉంటారు. చివరికి తనకు పాపం వచ్చినా ఫరవాలేదు, హింసించే మొగుడు మాత్రం వద్దు అనుకుంటుంది ఆ బాలిక.

**శ్రమకు అక్షరాభిషేకం**

శ్రమను గౌరవించడం ఎలా? బహుశా కవి కొండల వెంకటరావు 'నల్లతారు రోడ్డు' కథ చదివి తెలుసుకోవచ్చు. ఒక చిన్నపట్టణంలో రోడ్డు పని జరుగుతూ ఉంటే, అక్కడికి ఒక మహిళ వచ్చి నిలబడుతుంది. ఆమె చిన్న చిన్న వెండి ఆభరణాలతో, కాస్త పరిస్థితి బాగున్న మనిషిలాగే ఉంది. మేస్త్రిని తాను కూడా పనిలోకి వస్తానని కోరింది. పనిలో చేరింది. కాగుతున్న తారు నుంచి వచ్చే వాసన, రేగే దుమ్ము, పైన ఎండ. హఠాత్తుగా ఆమె అదృశ్యమైంది. రోడ్డు పని పూర్తి కావచ్చింది. ఆమెకు పూర్తిగా కూలి డబ్బులు ఇవ్వలేదు. అందుకే మేస్త్రి ఆమె కోసం అన్వేషించి మొత్తానికి కనుగొన్నాడు. ఒక ఇంటిలో ఆమె చావుకు సిద్ధంగా ఉంది. కూలి ఇవ్వడానికి వచ్చానని, తొందరలోనే మంత్రిగారు రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొంటున్నారని చెబుతాడు. అప్పుడు ఆమె ఒక కోరిక కోరుతుంది. తనకు ఇవ్వబోయిన కూలిడబ్బులే కాక, తన ఒంటి మీద ఉన్న ఆ కొన్ని వెండి ఆభరణాలు తీసి అతడికి ఇచ్చేసింది. ఆ మంత్రి రావడానికి ముందే ఒక మోటారు వాహనం మాట్లాడి, పనిచేసిన కూలీలు అందరినీ మొదట ఆ రోడ్డు మీద తిప్పమని కోరుతుందామె.

మాధవపెద్ది గోఖలే 'బల్లకట్టు పాపయ్య' కథ మరో మణిపూస, బల్లకట్టు నడిపే పాపయ్య తన భార్యను అనుమానించడం, తరువాత తప్పు తెలుసుకోవడమే ఇందులో కథాంశమయినా, ఆ స్థితిలో ఆ దంపతుల మానసిక సంఘర్షణను గోఖలే గొప్పగా చిత్రించారు. మనుషులు ఎలా యాంత్రికమై పోతున్నారో, ఆ యాంత్రిక జీవితం వారిలోని మానవీయ కోణాన్ని ఎలా మొద్దు బారుస్తుందో 1941లో దేవరకొండ బాల గంగాధర తిలక్ 'గడియారపు గుండెలు' కథలో గొప్పగా చెప్పారు. కాలం తెచ్చే మార్పునకు ఆయన గడియారాన్ని ప్రతీకగా వాడుకున్నారు. ఆయన 1935లో రాసిన 'మీరేనా.. నీవేనా..'' కథ తమాషా అయిన ముగింపుతో ఉంటుంది. న్యాపతి నారాయణ మూర్తి, నోరి నరసింహశాస్త్రి, వట్టికోట ఆళ్వారుస్వామి, కాళోజీ, కేవీఆర్, ఆరుద్ర వంటి వారు కథలు రాశారు. అడవి బాపిరాజు గారి పేరు చెబితే సుందరమైన వాక్యాలు గుర్తుకు వస్తాయి. బాపిరాజు గారు తెలుగు కథను రెండవ ప్రపంచ యుద్ధానికి కూడా వేదిక చేశారు. 'ట్యాంకు దళము' అన్న కథలో తెలుగువాడైన రావు బ్రిటిష్ తరుపున యుద్ధంలో పాల్గొని గాయ పడతాడు. వైద్య శిబిరంలో ట్యునీషియాకు చెందిన నీనా అనే నర్సును ప్రేమించడంతో ఈ కథ అందంగా ముగుస్తుంది. కానీ బాపిరాజు గారి 'నరసన్న పాపాయి' కథ అంటరానితనంలోని అమానుషత్వం గురించి వివరిస్తుంది. పొట్లపల్లి రామారావుగారి 'ముత్యాల బేరం' స్మరణీయమైన కథ.

**కర్షకుడి కథ**

త్రిపురనేని గోపీచంద్ 'మమకారం' రైతుకు తన నేల మీద ఉండే బంధాన్ని చెప్పింది. 1941లో వచ్చిన ఈ కథ రైతు జీవితాన్ని తొలిసారి కథగా మలిచిందని చెబుతారు. కానీ శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 'రావులయ్య కథ' (1924) మొదటి రైతు కథ అని ప్రముఖ విమర్శకుడు పెనుగొండ లక్ష్మీనారాయణ అభిప్రాయపడినట్టు డాక్టర్ పీవీ సుబ్బారావు తన పరిశోధనలో పేర్కొన్నారు. కానీ 1924కు ముందే, 1912లో 'ఎవరికి?' అన్న కథలో మాడపాటి హనుమంతరావు రైతు జీవితాన్ని ఆవిష్కరించారని డాక్టర్ సుబ్బారావు చెబుతున్నారు. ఎవరు ఎప్పుడు రాసినా కర్షకుడు ఈ దేశానికి ప్రతీక. నేలతో అతడి బంధం విడదీయలేనిది.

**పరువు హత్యను చూపించిన కథ**

కల్యాణసుందరీ జగన్నాథ్ కథ 'అలరాసపుట్టిళ్లు' పరువు హత్యను చూపిస్తుంది. కథకు వాతావరణ



AKRUTHI
OFFSET PRINTERS

# 1-1-191, Chikkadapally , Hyderabad - 500 020
Phone 040-2766 4525, 040-6662 6475.
A Quality Offset Printers In Twin Cities

చిత్రణ ఎంత ముఖ్యమో ఈ కథతో తెలుసుకోవచ్చు. 'రెండు బంట్లు పోయాయి', 'దివాణం సేరీ వేట కథ' పూసపాటి కృష్ణంరాజు రాసినవి. పెద్ద కులాలలో ఉండే అభిజాత్యం, అట్టహాసాన్ని వెక్కిరించే కథలివి. 'ఎందుకు పారేస్తాను నాన్నా!' అన్న కథలో చాసో (చాగంటి సోమయాజులు) ఒక పేద బాలుడికి చదువు మీద కలిగిన ఇష్టాన్ని చిత్రించారు. ఆయనదే 'వాయులీనం' కథ చదవడం ఒక అద్భుత అనుభూతి.

**చిన్నకథకు బాలసారె**

చిన్నకథకు 'కథానిక' అని నామకరణం చేసిన వారు శ్రీమదింద్ర గంటి. 1939లో ఆయన రాసిన 'ప్రణకిణాంకాలు' ఒక విశిష్ట కథ. లోకంలో సౌందర్య విధ్వంసకులు ఎప్పుడూ ఉంటారని చెప్పే కథ ఇది. గాయపడ్డ సౌందర్యారాధకులు, సృజనశీలురు ఈ లోకంలో చాలా మంది ఉంటారు. అందుకే 'అతని పేరు చెప్పను' అంటూనే హనుమచ్ఛాస్త్రి గారు ఈ కథ మొదలు పెట్టడం అద్భుతంగా ఉంటుంది. మేధస్సునీ, సృజననీ అవహేళన చేసే మనుషులైనా బావుకునేది ఏమీ ఉండదు. వారు ఎప్పుడూ కసాయినే నమ్ముతారు, గొర్రె మాదిరిగానే. 'స్వర్ణయోగం' కథలో ఇంద్రగంటి ఇదే చెప్పారు. బంగారం సృష్టిస్తానని చెప్పి ఒక సాధువు పెద్ద ధనవంతుడి కూతురుని లేవదీసుకుపోతాడు. ఆమె ఒంటినిండా బంగారమే. ధనికుడికి

## కథకులకు చిన్న కథా దినోత్సవ శుభాకాంక్షలు

**డిసెంబర్ 21, భారత చిన్న కథా దినోత్సవం సందర్భంగా కథల మీద ఈ వ్యాసాలను జాగృతి ప్రచురిస్తున్నది. డిసెంబర్ 21ని చిన్న కథా దినోత్సవంగా ఎందుకు ఎంపిక చేశారు? అది సంవత్సరంలోనే అతి చిన్న రోజు. కథకులందరికీ శుభాకాంక్షలు. మీ కలాల నుంచి మరిన్ని మంచి కథలు రావాలని ఆశిస్తున్నాం.**

పట్టకపోయినా దొంగ సాధువుకి మాత్రం ఆ యోగం నికార్సుగా పట్టింది. శాస్త్రి గారి భాష, కథనం ఎంతో రమ్యంగా ఉంటాయి. తొలితరం కథకులంతా వస్తువు పట్ల తీవ్రమైన అనురక్తిని కలిగి ఉండడం కనిపిస్తుంది. స్థానీయత పట్ల రాజీ లేని మమకారం కూడా సహజంగానే కనిపిస్తుంది. భాష, క్లుప్తత పట్ల వారు చూపించిన శ్రద్ధ ఇప్పటి వారికి మార్గదర్శకమే. అన్నిటికీ మించి ఒక మూస మనస్తత్వం వారిలో కనిపించదు.

కారా మాస్టారి 'యజ్ఞం' సామాజిక, ఆర్థిక కోణాన్ని తెలుగు కథలో నిశితం చేసింది. సత్యం శంకరమంచి రాసిన 'అమరావతి కథలు' అక్షరాల అజరామరాలే. లత, కొమ్మూరి పద్మావతీదేవి, సౌరిస్, కొమ్మూరి వేణుగోపాలరావు, ఆర్. వసుంధరాదేవి, భానుమతీ రామకృష్ణ, జలంధర, పెద్దిభొట్ల సుబ్బరామయ్య. అల్లం రాజయ్య, అబ్బూరి ఛాయాదేవి తెలుగు కథకు కొత్త కోణాలు తెచ్చారు. అల్లం శేషగిరిరావు అడవి అందాలనే కాదు, అక్కడి నిశ్శబ్దాన్ని కూడా తన అక్షరాలలో నింపారు. మరెందరో మహానుభావులు తెలుగు కథకు రూపూ రేఖా దిద్దుతూనే ఉన్నారు. గురజాడతో మొదలైన సృజన, ప్రయోగ దృష్టి నేటివరకు సాగుతూనే ఉన్నాయి. బుచ్చిబాబు, రావిశాస్త్రి, ముళ్లపూడి వెంకటరమణ, కొండగాలి భూషణం, బలివాడ కాంతారావు, రంగనాయకమ్మ, రామచంద్ర, బీనాదేవి, వాకాటి పాండురంగారావు, తురగా జానకిరాణి, మధురాంతకం రాజారాం, మాదిరెడ్డి సులోచన, విహారి, వి.రాజారామమోహనరావు, శ్రీరమణ వంటి ఉత్తమోత్తమ కథకులు తెలుగు కథా వీధిలో దర్శనమిస్తారు. వేడి తగ్గని చైతన్యస్రవంతి తెలుగు కథ! చెప్పుకోవాలంటే కథలు, కథకులు ఇంకా ఎందరో ఉన్నారు. తెలుగు కథను సుసంపన్న చేసిన వీరందరికీ నమస్సులు.

– డా॥ గోపరాజు నారాయణరావు



## ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్

**తాండూరు :** జింగుర్తి గ్రామంలో సుమారు 100 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్‌ను అఖిల భారతీయ సహ సర్ కార్యవాహ అతుల్‌కృష్ణ లిమాయే, అఖిల భారతీయ కార్యకారిణి సభ్యులు భాగయ్య డిసెంబర్ 7న సందర్శించి, ఫౌండేషన్‌లోఉన్న సాందీపని గురుకుల పాఠశాలలోని విద్యార్థులతో మాట్లాడి, విద్యార్థుల ప్రదర్శనను తిలకించి ఆశీర్వదించారు.

## పత్రికా ప్రకటన

**హైదరాబాద్ డిసెంబర్ 06:** ప్రజాపాలన– ప్రజా విజావిజయోత్సవాల ముగింపు వేడుకలను డిసెంబర్ 07వ తేది నుండి 09వ తేది వరకు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేడుకలలో ప్రజలు కూడా పాలు పంచుకుని సంబరాలు జరుపుకునే విధంగా కార్యక్రమాల రూప కల్పన చేశారు. ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్, HMDA గ్రౌండ్స్ వేదికగా పలు సంగీత, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

ప్రముఖ సంగీత కళాకారులు వందే మాతరం శ్రీనివాస్, రాహుల్ సిప్లీగంజ్, తమన్‌ల సంగీత కచేరీలు ప్రత్యేక ఆకర్షణగా నిలువనున్నాయి. సందర్శకుల కోసం సాంస్కృతిక, ఫుడ్, హస్తకళల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మార్గ్ వద్ద బాణసంచా ప్రదర్శన, ట్యాంక్ బండ్ వద్ద డ్రోన్ షో, భారత వాయు దళంచే ఎయిర్ షో ఆహూతులను ఆకట్టుకోనున్నాయి. పూర్తి కార్యక్రమాల వివరాలు తేదీల వారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి.

'ప్రజాపాలన - ప్రజావిజయోత్సవాలు' వేడుకలు

(నెక్లెస్ రోడ్, HMDA గ్రౌండ్స్)

| క్రమ సంఖ్య | తేదీ /సమయం | కార్యక్రమం | వేదిక |
|---|---|---|---|
| 1. | 07.12.2024 | 1.సాంస్కృతిక కార్యక్రమాలు - మూడు వేదికలు (5 - 9PM) | నెక్లెస్ రోడ్ |
| | | 2.సంగీత కచేరీ - శ్రీ వందేమాతరం శ్రీనివాస్ (7 - 8.30 PM) | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 3.ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |
| 2. | 08.12.2024 | 1.ఎయిర్ షో | ట్యాంక్ బండ్ వద్ద |
| | | 2.సంగీత కచేరీ - శ్రీ రాహుల్ సిప్లిగంజ్ (7PM to 8.30 PM) | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 3.సాంస్కృతిక కార్యక్రమాలు – (5 PM to 9 PM) | 3 వేదికలు - నెక్లెస్ రోడ్ |
| | | 4.ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | 5.నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |
| 3. | 09.12.2024 | 1.తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ (5.00 PM) | సచివాలయంలో |
| | | 2.బహిరంగ సభ – గౌరవ ముఖ్యమంత్రి (5PM to 5.45PM) | సచివాలయంలో |
| | | 3. డ్రోన్ షో (5.45 PM to 6 PM) | |
| | | 4. బాణసంచా (6.05 PM to 6.20 PM) | |
| | | 5. గౌరవ ముఖ్యమంత్రి - కల్చరల్ వేదికకు చేరుకుంటారు. (6.10 PM) | |
| | | 6. సంగీత కచేరీ - శ్రీ ఎస్ తమన్ (7 PM to 8.30 PM | HMDA గ్రౌండ్స్ IMAX |
| | | 7. సాంస్కృతిక కార్యక్రమాలు – (5 PM to 9 PM) | |
| | | 8. ఫుడ్ స్టాల్స్, హ్యాండీక్రాఫ్ట్ స్టాల్స్, కల్చరల్ స్టాల్స్ | ఉదయం - రాత్రి వరకు |
| | | 9. నగరంలో వీధి దీపాల (GHMC ప్రాంతం) అలంకరణ | రాత్రి సమయం |

# తెలుగు కథల్లో ఈనాటి ధోరణులు

తెలుగుకథ–తన పరిణామాన్ని తానే కుదుర్చుకుని, వికాసం చెందుతూ ఉన్నది. అది కాలిబాట పైనా, గతుకుల దారిలోనూ, రాచబాటలోనూ నడిచింది. ఈనాటి రింగ్‌రోడ్‌ల మీద శరవేగం'తోనూ పరిగెత్తుతోంది.

ఈనాటి కథావస్తువుల్లోని ధోరణుల్ని పరామర్శించే ముందు స్థూలంగా నిన్నటి నేపథ్యాన్ని చూద్దాము. సమాజ జీవనంలో సంకీర్ణత, సంక్షోభం, విద్యా, వైద్య, ఆహార రంగాల్లో కార్పొరేట్ సంస్కృతీ, ఉద్యోగావకాశాల్లో అసమానత, ఉత్పత్తుల పంపకాల్లోని వికృతులు–మనిషి జీవితాన్ని అతలాకుతలం చేసిన కాలపరిచ్ఛేదం. సామాజిక వ్యవస్థలో – ఆకలి, అన్యాయం తెట్టగా తేరుకున్నై. వీటి చుట్టూ తిరిగిన వస్తు వైవిధ్యం కథా రచనకు ముడిసరుకైంది.

కేవలం యథార్థ జీవనచిత్రణే కాక, రచయితలకి సమాజ జీవన విశ్లేషణ మీద పట్టు దొరికింది. వ్యవస్థా స్వరూపం అర్థమైంది. మనిషి బతుకు అధోగతిలోనే సాగటానికి గల 'కారణాలు' ఏమిటో, దోపిడీ, దగాల వెనుకనున్న 'శక్తులూ, మూలాలూ' ఏమిటో, సమాజ గమనాన్ని అవాంఛనీయ మార్గాల్లో పరిగెత్తిస్తున్న 'చోదక ప్రభావాలేమిటో వాటికే అవగతమయింది. ఈ పరిజ్ఞానంతో, రాజకీయ అవగాహనతో, రచయితల ఇదమిత్థమైన 'నిబద్ధత'తో కథాంశాలు రూపుదాల్చాయి.

అచారవ్యవహారాలు, గ్రామ జీవన సౌభాగ్యం, కుటుంబ వ్యవస్థ విలక్షణత, మానవ సంబంధాల ప్రాధాన్యం, స్త్రీ పురుష సంబంధాల్లో వైరుధ్యాలు, దాంపత్య ప్రాముఖ్యం, మట్టిమీద మమకారం అద్భుతంగా చిత్రితమైనాయి. కథాభ్యుదయంలో మరో పాయగా దినదినగండం... నూరేళ్లాయుష్షుగా బతుకుల్ని ఈడుస్తున్న మధ్యతరగతి వారి దుర్భర పరిస్థితుల ప్రతిఫలనం కథల ద్వారా పఠితలకు అందింది. కింది వాడూ, పై వాడూ కూడా ఈ వర్గాన్ని ఎలా కల్లోలాల బారిన పడేస్తున్నారో, వీరి బతుకులు పళ్ల చక్రంలో నలిగి ఎలా నుజ్జు నుజ్జు అవుతున్నాయో ధైర్యంగా చెప్పిన కథలు వెలుగులోకి వచ్చాయి. ఈ వర్గం వారి అనంద విషాదాలూ, సామాజిక, మానసిక వైచిత్రి, మానవ సంబంధాల వైరుధ్యం చిత్రిస్తూ వచ్చిన కథలకూ పత్రికల్లో బహుమతులూ, అభినందనలూ, పాఠకాదరణా అందినాయి.

కథా రచన మీద వివిధ సామాజిక వాదాల ప్రభావం కూడా తీవ్రంగానే పడింది. ప్రాంతీయ అస్తిత్వవాదం, దళితవాదం, స్త్రీ వాదం, ముస్లిం మైనారిటీ వాదం, బహుజనవాదం నేపథ్యంగా కథారచన ఊపందుకుంది. ఈ వాదాల గురించిన చర్చ, వాదోపవాదాలే సాహిత్యానుబంధాలకు తగినంత పదార్థాన్ని సమకూర్చాయి. రచయితల సమూహాల్లో తరచుగా ఇవన్నీ ప్రసక్తానుప్రసక్తం అయ్యాయి, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాల దుష్ఫలితాలు, వీటి ప్రభావం వలన విచ్ఛిన్నమవుతున్న కులవృత్తులూ, కుటీర పరిశ్రమలూ, తత్కారణంగా జనజీవనం ఛిద్రమైపోవటం, అలాగే మానవ సంబంధాల్లో 'డబ్బు' చేస్తున్న మాయాజాలం ఇవన్నీ కథా వస్తువులైనాయి.

ప్రపంచానికి 21వ శతాబ్దపు విలయం కరోన!



కరోన ఇక్కట్లు–శతాధిక పార్శ్వాలు సహస్రాధిక కథలుగా వచ్చాయి!

పత్రికల ఆదరణ, ప్రోద్బలం లభించటం కథ చేసుకున్న మరో అదృష్టం, కథకులు కొందరు పత్రికాసంపాదక వర్గంలో ప్రత్యక్షంగా ఉద్యోగించటం కూడా ఒక అనుకూలాంశంగా మారింది. కథల గురించి తీవ్రగవేషణ కలిగిన విమర్శకుల చర్చా గోష్ఠుల, సమావేశాల విశేషాలూ, సాహిత్యవ్యాసాలూ, కొన్ని ప్రతిపాదనలపై తర్జనభర్జనలూ పత్రికల్లో వచ్చాయి, వస్తున్నాయి.

కథాగమనంలో క్రమేపీ మార్పు వచ్చింది. కథారచనని సీరియస్‌గా తీసుకుని రచనలు చేసే యువతరం రంగం మీదికొచ్చింది. వీరంతా స్వానుభవాల్ని చెప్పటం చేతనైనవారు. జీవితంలోని సంక్లిష్టతనీ, బాధావ్యథల్నీ ప్రత్యక్షంగా అనుభవించినవారు. అందువలన వివిధ జీవిత పార్శ్వాల్నీ స్పృశించగలిగిన వారు. గాఢంగా, తీవ్రంగా బతుకు గతినీ, రీతినీ అర్థం చేసుకున్నవారు. కథారచనకు వీరంతా పూనుకోవడం బహుశా ఒక చారిత్రక పరిణామంగా తెరపై ఆవిష్కారమైంది.

ఈ నేపథ్యంలో ఈనాటి ధోరణుల్ని వివరంగా పరామర్శిస్తాను.

1. తెలుగు కథకులు కొంతమంది వస్తువుకీ, శిల్పానికీ, శైలికీ కథాస్వరూప స్వభావాలకూ గౌరవాన్నిచ్చి, సాహిత్యం పట్ల ఆరాధనా భావంతో కథలు రాస్తున్నారు. అలాంటి కథలు కొన్ని అపూర్వంగా, అపురూపంగా పాఠకుల్ని అలరిస్తున్నాయి.

నగరంలో డ్రైనేజీ పైపులు లీకవుతుంటే ఆ 'గట్టర్'లోకి కొండచిలువ నోట్లోకి దిగి శుభ్రం చేసే వారి దుర్భర పరిస్థితి, కొందరు ఆ 'కంపు'ని తట్టుకోలేక మరణించే విషాదం– వర్తమాన సామాజిక దుస్థితిలో ఒక వాస్తవగాథ. ఇలాంటి జీవికల్ని ఆశ్రయించిన నిర్మాణ కార్మికులు, పబ్లిసిటీ పెయింటర్స్, హోర్డింగుల్ని అమర్చేవారు ఎదుర్కొనే బాధల గాథల్ని కథకులు చిత్రిస్తున్నారు, ఎర్రచందనం, గంజాయిలను లారీల్లో తీసుకుపోయేవారు ఎదుర్కొనే అవస్థలూ, ఆ అక్రమ వ్యాపారాల వెనుకనున్న పెద్దల దౌష్ట్యం, నిరాదరణ, చివరికి ఈ బడుగుజీవులు జైలుపాలు కావడం కథలకెక్కాయి. గిరిజన, బహుజన జనజీవిత చిత్రణని కొందరు రచయితలు ఎంతో అర్థంగా, సామాజిక బాధ్యతతో చేస్తున్నారు. ఉదాహరణకి 'పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం పెట్టిన ప్రభుత్వం, అన్నం కంచాలనూ, మంచినీళ్ల గ్లాసులనూ ఎందుకివ్వరు?' అనేది ఎంతో నిష్ఠుర ప్రశ్న. దీనివలన పిల్లల మనసులకయ్యే గాయం, దాని ప్రభావం భావిపౌరుల ప్రవర్తన మీద ఎలా ఉంటుంది? అనేది ఆలోచనీయమైన అంశం. తండాల్లో విద్యార్థుల అవస్థల్నీ ఈ రచయితలు కథాపరం చేస్తున్నారు.

2. కొన్ని కొత్త ఆలోచనలు సమాజంలోని కొన్ని రంగాల్లో నూతనా విష్కరణలకు కారణమవుతాయి. ఇంతకుముందు కనిపించని కోణాలపై, తెలియని అంశాలపై అవి కొత్త వెలుగును ప్రసరింపజేస్తున్నాయి. ఇలా, తెలుగు కథా సాహిత్యంలో మొట్టమొదటగా వచ్చిన ప్రయోగాత్మక సృజనల గురించి చెబుతాను. వీటిలో విశేషం– అపురూపమైన చరిత్ర ఘటనల్ని కథావస్తువులుగా స్వీకరించటం.

'మద్దూరి అన్నపూర్ణయ్యగారి జైలు జీవితం' 'అల్లూరి సీతారామరాజు జీవితంలో చివరిరోజు' 'గురుశిష్య 'సంబంధం' గురించిన పరమేశ్వరశాస్త్రి గాథ వంటివి వచ్చాయి. ఈ ఒరవడిలో వ్యవసాయ రంగంలో తనదైన ప్రత్యేక వినూత్న సేంద్రియ పద్ధతుల ఆచరణతో–ప్రపంచాన్నే దిగ్భ్రాంతి పరుస్తూ నిలిచిన తెలుగు రైతు నెక్కంటి సుబ్బారావు విజయాల ఆధారంగా కథ వచ్చింది. 'మిస్టర్ ఐఆర్–8'గా పేరొందిన సుబ్బారావు ఐఆర్ వరివంగడంతో



ఎకరానికి 45 బస్తాల ధాన్యాన్ని దిగుబడి చేసి చూపి లోకాన్ని ఆశ్చర్యపరచిన ధీరులు. ఏకంగా రెండువేల ఎకరాల్లో సాధించిన ఫలసాయం ఇది. అలాగే,ఒక ఏడుకొండలు– ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, బిఇడీ, హెల్త్ కేర్, హాస్పిటల్ మేనేజ్మెంట్ చేసిన విద్యాధికుడు ఈ తరం వ్యవసాయదారునికి ప్రతినిధిగా – సేంద్రియ విధానాన్ని అనుసరిస్తూ, ప్రకృతి వ్యవ సాయాన్ని సాగిస్తూ, వాటి ప్రయోజనాల్ని ఇతర రైతులకు మల్టీలేయర్ ఫామింగ్ గురించి తెలియ జేస్తాడు. ఆదాయం, నిర్వహణ,జీవవైవిధ్యం, పింఛన్ అర్జన–అనే నాలుగు వనరుల అభివృద్ధి ఎలా సాధించుకోవచ్చునో విశదం చేస్తాడు. ఇదీ ఆయన విజయగాథ!

రైతు జీవన సంక్షోభం, వారి ఆత్మహత్యల్ని నివారించటానికి ఆచరణాత్మక పరిష్కారాలూ కథల్లో సూచించారు.

3. సామాజిక సేవారంగంలో జరుగుతున్న విశేషకృషిని కథావస్తువులుగా స్వీకరించి కొందరు మంచి కథలు రాస్తున్నారు. కేన్సర్ రోగులకు మానవీయ సేవల్ని అందిస్తున్న ఎన్జీవోలు, వ్యక్తుల నిబద్ధతాగుణం గురించి కథలు వస్తున్నాయి. అలాగే, జీవితచరమాంకంలో దీర్ఘవ్యాధిగ్రస్తులైన వారికి సేవలందిస్తున్న 'స్పర్శ' ఎన్హెచ్పీసీఓ కృషి గురించిన ఇతివృత్తాలు కథాగతమవుతున్నాయి. మహిళా చైతన్యాన్ని ప్రోదిచేసే సంస్థలూ, వృద్ధాశ్రమ, అనాథాశ్రమ సేవల సంస్థలూ– కథాత్మకమైన ఇతివృత్తాలతో రచనలుగా వస్తున్నాయి. ఇవన్నీ వ్యాసకథలుగా కాక, పాత్రల ప్రమేయంతో, శిల్ప భరితంగా వస్తున్నాయి. వీటిలో మరో పాయ అసహాయులకు, బడుగు బలహీనవర్గాలకూ, మేలు చేసి వారిని అభివృద్ధి పథానికి తెచ్చే ఉపకారాల చిత్రణగా సాగుతోంది.

4. పర్యావరణ పరిరక్షణ, జీవావరణ రక్షణ కేంద్రంగా చాలా కథలు వస్తున్నాయి. వీటిలో మనిషికీ – మట్టికీ, మనిషికీ–చెట్టుకూ, మనిషికీ–పశువుకూ, పక్షికీ గల సంబంధాల్లోని సున్నిత పార్శ్వాల చిత్రణ కనిపిస్తున్నది. ప్లాస్టిక్ పెనుభూతం కల్పిస్తున్న దారుణస్థితిని చాలా కథలు చూపేయి,

5. తెలుగు కథా సాహిత్యంలో అస్తిత్వవాదాలు ఊపందుకున్న తర్వాత జరిగిన ఒక మంచి పరిణామం అంతకు ముందు పాఠకులకు తెలియని సమూహాల 'అసలు' జీవితాలు, జీవనవేదనలు, జీవన విధానం, స్థితిగతులు తెలియటం. దీనివలన కథా వస్తువు, కథా ప్రయోజనం విస్తృతమైనాయి. భాషాశైలీ కూడా నుడీ–నానుడీలో వైవిధ్యాన్ని కూర్చుకున్నాయి. ఇంతవరకూ అనేకానేక వివక్షతలకూ, నిర్లక్ష్యానికీ లేదా ఉదాసీనతకు గురి అయిన 'మనుషుల' అంతరంగ ఆవిష్కరణ కూడా గాఢమైన అక్షరాకృతిని పొందింది. ఎక్కువగా ఆ కథలు రచయితల స్వీయాను భవాల చిత్రణగా రూపొందటం వలన, వారు చెప్పేదానిలో నిజాయితీతో పాటు, విశ్వసనీ యత కూడా బలంగా వినిపించసాగింది. దీన్ని అస్తిత్వ వాదం అనటం కంటే అస్తిత్వవేదన అనటమే సముచితం. ఈ అస్తిత్వ వేదనల్లో ఒకటి దళితుల వేదన,

ఈ వేదనల చిత్రణలో రిజర్వేషన్ సమస్యలూ, పాలనా వ్యవస్థలోని రెడ్డేపిజాలు, దళితుల పట్ల వివక్ష, అద్దె ఇళ్లల్లోనూ అంటరానితనం, చదువుకుని ఉన్నత ఉద్యోగాల్లో వున్న వారి పట్ల కూడా సమానతా రాహిత్యం వంటి అనేక సమస్యలు కథలైనాయి. చదువుల్లో, ప్రేమలో, పెళ్లిలో ఈ వివక్ష ప్రభావం, పర్యవసానం కథాచిత్రణలో చోటు చేసుకున్నాయి, పరువు హత్యలూ ఇతివృత్తాలై నాయి, దళితుల విషయంలో పారదర్శకమైన ఈ బాధల గాథలన్నీ మైనారిటీ వర్గాలవారి విషయంలోనూ, సామాజికంగా అవస్థల్నే కలిగిస్తున్నాయి. ప్రత్యేకించి ముస్లిం మైనారిటీ వారిలో మతపరమైన ఇక్కట్లు కథలకెక్కాయి. కొన్ని కథల్లో సామరస్యధోరణీ, ఇతరులతో కలిసి బ్రతకాల్సిన ఆవశ్యకత మాత్రమే కాక, తమ మతంలోని ఆచార వ్యవహారాల్లో, ఛాందసభావాల్లో రావలసిన మార్పు గురించీ వస్తు కేంద్రకాలు స్ఫుటంగానే కనిపించాయి.

6. గ్రామీణ జీవనం ఛిద్రమైన వైనం, కుల వృత్తుల వారికి పూట గడవని స్థితి, వలసలు ఈ దుస్థితిని అనువుగా తీసుకుని 'పెద్దలు' వారి ఆస్తుల్ని కబ్జాలు చేయటం కథల్లో చూపారు రచయితలు. ధనస్వామ్యం పోకడలు, రాజకీయ అవినీతి, అణచివేత, దోపిడీ, 'కుడిఎడమల దగాదగా' వంటి ఇతివృత్తాలు కలిగిన కథలు ఇంకా వస్తూనే ఉన్నాయి.

7. ఆధునిక జీవనశైలి తెచ్చి పెట్టిన ప్రత్యేక సమస్యలూ, ప్రయోజనాలూ, సౌలభ్యాలు కూడా కథల్లో చోటుచేసుకుంటున్నాయి. 'జంక్ఫుడ్' తినడానికి బతుకుతున్నామన్నట్టు సాగుతున్న పోకడ, ప్రతి అవసరాన్నీ 'ఆన్లైన్'లో తెప్పించుకుని, శరీరం బరువు పెంచుకుని ఆనందించే లక్షణం ఒక ప్రక్క మరో ప్రక్క ఆరోగ్య పరిరక్షణకు వ్యాయామాలూ, యోగా, నడక, విహారయాత్రలూ వంటి అభ్యాసాలూ సాగుతున్నాయి. వీటి అనుకూల, అననుకూల వృత్తాంతాలు కథలైనాయి,

8. గ్రామీణ ప్రాంతాల నుంచి బతుకుతెరువు కోసం గల్ఫ్ దేశాలకు పోయిన చిన్నాచితకా స్త్రీ పురుషుల జీవన్మరణ సమస్యలు, వాటికి తోడైనవిగా డాలర్ల వేటలో సక్రమంగానూ, అక్రమంగానూ ఇతర దేశాలకు పోయి ఇక్కట్ల పాలవుతున్న విద్యాధికుల ఘోష కథల్లో వస్తూనే ఉన్నాయి. ప్రత్యేకించి సాఫ్ట్వేర్ వారి 'తుమ్మితే ఊడేముక్కు' సామెత ఉద్యోగ సమస్యలూ, పగలూ రాత్రీ విశ్రాంతిలేని పని ఒత్తిడీ– చాలా కథల్లో చిత్రితమైనాయి. కడకు భార్యాభర్తల సంసారానికీ వ్యవధీ, అనుకూల్యం కాని దయనీయ స్థితిపై కథలు వచ్చాయి.

9. తెలుగువారి ఆచారవ్యవహారాలూ, బతుకమ్మ, బోనాలూ, జాతరలూ, పండుగలూ, పర్వాల ఆనంద హేల, తత్సంబంధమైన 'ఇచ్చిపుచ్చుకొనే అనుబంధ ప్రకరణాలూ అహ్లాదకరమైన రచనలుగా ఆవిష్కారం పొందాయి.

10. నగరీకరణం, పట్టణీకరణం ఆర్థికంగా, సాంస్కృతికంగా తెచ్చిన పరిణామాల్లో అత్యంత ప్రముఖమైనది–స్త్రీలకు ఉద్యోగ, ఉపాధి కల్పన. వీటి వలన–స్త్రీలు రాత్రివేళల్లో పనిచేయవలసి రావటం, ఆ కారణంగా వ్యుత్పన్న మవుతున్న అనేక విపరీతాలూ– కథల్లో వస్తున్నాయి. స్త్రీలకు సంబంధించి ప్రచారంలోకి వచ్చిన ఆత్మగౌరవం, అస్తిత్వచేతన, స్వావలంబన, స్వేచ్ఛ, సాధికారత వంటి వాంఛనీయతల్లోని నీడల్ని కూడా కథలు బహిర్గతం చేస్తున్నాయి. పదవి భార్యదీ, పెత్తనం భర్తదీ రాజకీయం. ప్రేమించటం, ప్రేమపొందలేక పోవడం, మృగాళ్ల యాసిడ్ దాడులు, అత్యాచారాలూ, అఘాయిత్యాలూ... పురుషాధిపత్యం, అణచివేత – ఇవన్నీ అలుపెరుగని చర్యలుగా కథల్లో సాగుతూనే వున్నాయి.

11. ప్రపంచీకరణ అనంతర సన్నివేశాల కథ! మార్కెట్ మాయాజాలం ఒక్కుమ్మడిగా మనిషిని ఒక అట్లాడించసాగింది. వ్యక్తికి వస్తు వ్యామోహం ప్రబలింది. సంఘంలోని అన్ని రంగాల్లోనూ కార్పొరేట్ కల్చర్ విజృంభించింది. మానవ సంబంధాల్లో 'డబ్బు' ప్రాధాన్యతా, పాత్రా గతంలో కంటే తీవ్రంగా పెరిగిపోయింది. 'మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే' అనే భౌతిక వాస్తవం క్షణం క్షణం తన వికృతిని విస్తరించసాగింది.

12. రానురానూ, దైనందిన జీవితంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రభావాల వలన మనిషి నడకలో, నడతలో... వైరుధ్యాల పుట్టగా మారిపోయాడు. సమాజం చీలికలూ పీలికలూ అయిపోతున్న కొద్దీ 'స్వప్రయోజనం' ఒక్కటే మనిషిని శాసించే పరిస్థితి వచ్చేసింది. ఈ సామాజిక సందర్భాలూ, మానవ మనస్తత్వ సంక్షోభాలూ, మానవ సంబంధాల్లో నెలకొన్న సంకీర్ణతలూ కథానికలకు ముడిసరుకు అయినాయి. ఈ జీవిత వాస్తవికతే కథానికలకు అనంతమైన వస్తు వైవిధ్యాన్ని కూడా సంతరించి పెట్టింది. ఆ అనంత వైవిధ్య స్వరూపంలో అత్యంత ప్రాథమ్యాన్నీ... ప్రాముఖ్యాన్నీ సంతరించుకున్న ఒక పరిచ్ఛేదం – స్త్రీ పురుష సంబంధాలు, కొత్త సమస్యలూ, కొత్తతరం పాత్రలూ, కొత్త ఆలోచనా ధోరణీ కథల్లోకి వచ్చేశాయి. లింగవివక్షని ప్రశ్నించటంలో స్పష్టత, స్వేచ్ఛ, నిర్భీకత వచ్చేశాయి. 'ఉన్నది ఉన్నట్టుండే స్థితి' ఇంకానా, ఇకపై సాగదు–అనే భావనాశ్రితంగా కథారచన మెరుపులీనింది. ఆలోచనలో నిరసన మాత్రమేకాక, ఆచరణలో అడుగు ముందుకు పడింది. నీతి– అవినీతి ఆర్థికాంశాల ప్రభావానికి లోనైపోయాయి! సహజీవనం వివిధ పార్శ్వాలూ కథాచిత్రణకు ఊపునిచ్చాయి. వివాహితులు 'ఆకర్షణ'లకు లోను కావటం, సంసార భావనకూ, దాంపత్య నిబద్ధతకూ గల ప్రాథమ్యాన్ని త్రోసిరాజనటం బాగా పుంజు కున్నది. 'శరీరం వేరు, మనస్సు, ఆత్మవేరు... 'నేను నీకు నైవేద్యం కావటమే జ్ఞానం' అనే ధైర్యం, ఆ 'పని'ని అనుభవించిన స్థైర్యంగల స్త్రీలు ఇతివృత్తాల్లో పాత్రలైనాయి. అయితే, ఈ కథల సరసన సాంసారిక ప్రణయాన్నీ, దాంపత్య మాధుర్య ప్రతిఫలనాల్నీ, కుటుంబబంధాల ఉన్నతీకరణని కథాత్మకం చేస్తూ వచ్చిన రచనలూ అధిక సంఖ్యలోనే ఉన్నాయి. 'ట్రాన్స్ జెండర్' సంబంధిత కథలూ ప్రచురితమైనాయి, యువతీయువకుల 'పెళ్లి' సమస్య– వివిధ కారణాల చిత్రణ కథల్లో వచ్చింది. పురోహితులకు, రైతులకు, చిన్న సన్నకారు ఉపాధిని ఆశ్రయించుకున్న వారికి సంబంధాలు కరువైన వైనాన్ని కథలు చిత్రించాయి.

18. ఇరవై ఒకటో శతాబ్దపు ప్రత్యేక విలక్షణ సమస్యల్లో ఒకటి– వృద్ధుల జీవితం, జీవన విధానం, వారిపట్ల సంతానం నిరాదరణ, ఒంటరి దుఃఖం, వృద్ధాశ్రమంలో బతుకు... వీటి గురించిన కథలు 'ఇక మాకు వద్దు, పంపకండి' అని సంపాదకులు చెప్పే స్థితిని కల్పించే వరకూ రాసేశారు కథకులు!! ఇలాంటివే–సేద్యం, దళారీ వ్యవస్థ అవస్థలూ, అతివృష్టి, అనావృష్టి, ఎరువులూ, విద్యుత్తూ బాధలూ కూడా!

14. విద్య, వైద్యం, ఆహారం రంగాల్లో కార్పొరేట్ సంస్కృతి తెచ్చి పెట్టిన సవాలక్ష అవస్థలు– లక్షల కథలైనాయి!

15. సులువైన మార్గంలో, అత్యంత తక్కువ సమయంలో సంపాదించాలనే ఒక 'తృష్ణ' మనుషుల్లో ప్రబలిన వైనం ఒక సామాజిక విషాదం. దీని కారణాన చిట్‌లు, అప్పులు తీసుకోవటం, తిరిగి చెల్లించలేకపోవటం, మోసప్రవృత్తి ప్రబలటం, ఆ





తర్వాతి మెట్టుగా నేర ప్రయత్నాలూ....అవన్నీ విఫలమైతే ఆత్మహత్య! ఈ విధ్వంసకర పరిణామాల్ని కథలు చూపేయి.

16. ప్రభుత్వమే భూసేకరణకు పూనుకోవటం, అలాగే ప్రాజెక్ట్ నిర్మాణంలో ఊళ్లు మునిగిపోయి, నిర్వాసితులైన వారి కడగండ్లు– వీటిని చిత్రించిన కథలూ సంఖ్యలో తక్కువేమీ కాదు. ఇలాంటి దురవస్థే – కొత్తరోడ్ల నిర్మాణం, పాతరోడ్ల విస్తరణ సందర్భంలో ప్రజలు అనుభవిస్తున్నారు. ఇవీ కథాంశాలైనాయి.

17. ఒక సందర్భంలో కా.రా. మాష్టారు 'రచయితలు గతంలో బతకకూడదు, వర్తమానంలో జీవించాలి' అన్నారు. అయినా, రచయితలు–'గత చారిత్రక యశః కలాపం' చేస్తూ వారి వారి బాల్య యౌవన దశావిశేషాల్ని 'గుర్తు కొస్తున్నాయి' అని చెబుతూనే ఉన్నారు. ఇలాంటి కథాంశమే తరాల అంతరాల కారణంగా సంభవిస్తున్న ఇక్కటు.


18. ఈ నాటి కథా సాహిత్యంలో తరచుగా కాకపోయినా–గాఢమైన అనుభూతిని అందిస్తూ వస్తున్నవి జీవన తాత్త్విక కథలు, 'ఖాళీగా మరణించు' అని ఒకాయన అంటే, 'సర్దుకున్నారా' అని మరొకరు వృద్ధుల్ని చరమాంకంలో హెచ్చరిస్తున్నారు. అలాగే, సంఘం అభ్యుదయానికి సంస్కృతి పరిరక్షణ ఆవశ్యకతనీ, ధర్మాన్నీ, న్యాయాన్నీ, ప్రేమనీ, నీతి నిజాయితీని నిలపవలసిన ఆవశ్యకతని ప్రోది చేసే కథలూ ప్రశాంతచిత్తాన్ని ప్రచోదనం చేస్తున్నాయి.

ఈనాటి యువత జీవనశైలిలో 'వేగం' ప్రాధాన్యం పెరిగింది. ఈ కారణాన యువత, మునుపటి వారివలె–పెద్ద కథల్నీ, విస్తరమైన బతుకుని వర్ణించే కథల్నీ చదివే పరిస్థితి లేదు. అందువలన– చిన్న కథలూ, పేజీ కథలూ, గల్పికలూ,స్కెచ్‌లు, నానో కథలూ ప్రాచుర్యం వహిస్తున్నాయి. దీనికి మరో కారణం అందుబాటులో ఉన్న ఎఫ్‌బీ, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలు, అచ్చు పత్రికల సంఖ్య తగ్గిన తర్వాత – అంతర్జాల పత్రికలు అధికసంఖ్యలో లభ్యమవుతున్నాయి. ఆశుకవిత్వంలా అప్పటికప్పుడు రచనని తయారుచేసేసి, పంచి, పదిమంది 'లైక్'లు ఆశించే రచయితలు తెరమీదికి వచ్చారు. స్పందన ప్రతిస్పందన కూడా వెంట వెంటనే జరిగిపోవటం వాంఛనీయమైంది!

ముగింపుగా ఈనాటి తెలుగు కథ:–

అనుభూతిప్రదంగా పాఠకుని అలరిస్తున్నది. సమాజంలో వాంఛనీయమైన మార్పుని ఆశిస్తూ, ఒక సందేశాన్ని కథాత్మకంగా అందిస్తున్నది. మానవ సంబంధాల పరిరక్షణకు మనిషి చేయవలసిన కృషిని ప్రబోధిస్తున్నది. నాగరికంగా పెరిగినా, సాంస్కృతికంగా వికాసాన్నీ, ప్రశాంతతనీ, వసుధైక జీవన భావననీ మరువరాదని హెచ్చరిస్తున్నది. తెలుగువారి సాంఘిక చరిత్రను మలచుకొనేందుకు ఆకర సమాచారంగా విమర్శకుల, పరిశోధకుల ముందు నిలుస్తున్నది.

'తెలుగుకథ ఒక జాతి కథ' అన్నారు మల్లాది రామకృష్ణశాస్త్రిగారు. దానికొక సంప్రదాయం ఉంది. సారళ్యం ఉంది! తెలుగు కథానిక అడుగు పెట్టని చోటులేదు, పలుకరించని వ్యక్తి లేదు' అన్నారు మధురాంతకం రాజారాంగారు! అదీ, ఇదీ కూడా సత్యవాక్కులు!



**విహారి, 9848025600**




పది నిమిషాల్లో ఆ గుహలకు చేరుకున్నాము. అప్పటికే అక్కడ విపరీతంగా జనం ఉన్నారు.. నేను వెళ్లి మా ఐదుగురికి టిక్కెట్లు తీసాను. అందరం గుహల ముందుకి వెళ్లాము...

దానికి ఎదురుగా కొండల్లో ఓ జలధార తలలోని పాపిడిలా కనిపిస్తోంది. సమీర దాన్నే కన్నార్పకుండా చూస్తోంది.

"అది గోస్తనీ నది. ఇవన్నీ తూర్పుకనుమలు. ఈ బొర్రా గుహలున్న ప్రాంతాన్ని అరకు లోయలోని అనంతగిరి కొండలు అంటారు. ఇక్కడ గుహలు సున్నపురాయితో ఏర్పడ్డాయి. ఇవి 80 మీటర్ల లోతు వరకు ఉన్నాయి. బొర్రాకి ఆ పేరు గిరిజనుల ద్వారా వచ్చింది. ఒడియా భాషలో బొర్ర అంటే రంధ్రం. అందులోంచి ఒక ఆవు కిందకు జారిపోయినపుడు ఈ గుహలు ప్రపంచానికి తెలిశాయి" అంటూ నాకు తెలిసిన కొన్ని వివరాలను వాళ్లకు చెప్పాను...

"ఏరా వంశీ! ఈ గుహల్లో ఉన్న రాళ్లు వేటికి సంబంధించినవి" అనీ నన్ను అడిగాడు శ్రీ రామ్;

"ఖాండలైట్ అంటార్రా! మాకు సివిల్ ఇంజనీరింగ్‌లో జియాలజీ ఫస్ట్ ఇయర్లో వీటి మీద సబ్జెక్ట్ ఉంటుంది. అందులో వీటి గురించిన సమాచారం ఉంటుంది" అని చెప్పాను...

ఆ తరువాత మేమందరం మెట్లు దిగి గుహలోకి వెళ్లాం. ప్రభుత్వం గుహల్లోపల ఏర్పాటు చేసిన రంగు రంగుల లైటింగ్ ఆ గుహల్లో పరావర్తనం చెందుతూ అందంగా కనిపించసాగింది. లోపల అర కిలోమీటరు దూరం వరకూ ఈ గుహలు వ్యాపించి ఉన్నాయి. మధ్య మధ్యలో మెట్ల ద్వారా కిందకు దిగాము. అలా చాలా దూరం వెళ్లి వాటినన్నింటిని కెమేరాల్లో బంధించాము. ఒక దగ్గర శివలింగం ఉంది. మధ్య మధ్యలో రాతి పొరలు కరగడం వల్ల రకరకాల ఆకృతులుగా కనిపిస్తున్న దృశ్యాలను సమీర, మాధురి విస్ఫారిత నేత్రాలతో చూడసాగరు. మధు మా అందరి ఫోటోలు తీసాడు.



గన్నవరపు నరసింహామూర్తి

ఆ తరువాత బయటకు వచ్చి అక్కడే ఉన్న కాంటిన్లో భోజనం చేసి టైడా దగ్గరున్న జంగిల్ బెల్స్ నేచర్ పార్క్ బయలుదేరాము. గుహల ప్రాంతానికి జంగిల్ బెల్స్ 15 కిలోమీటర్ల దూరం ఉంటుంది. గంటలో అక్కడికి చేరుకున్నాము.

అరకు- ఎస్. కోట రోడ్డు మధ్య టైడా రైల్వే స్టేషన్‌కు దగ్గరగా రోడ్డు పక్కనే ఉంది ఆ ప్రకృతివనం. చుట్టూ ఎతైన కొండలు, పొడవైన చెట్ల మధ్యలో ఉందా ప్రాంతం. అంతా అడవి... చుట్టూ చెట్ల మీద వెదురుతో ఇళ్లను టూరిస్టుల కోసం నిర్మించారు.. ఆ పార్కు కొండవాలులో ఉంది.. అక్కడ ట్రెక్కింగ్ చెయ్యడానికి సదుపాయాలున్నాయి.

చెట్ల మీద నుంచి రకరకాల పక్షుల కిలకిల రావాలు వినిపిస్తున్నాయి... ఇంకా మంచు వీడలేదు. సూర్యుడి ఏటవాలు కిరణాలను మంచు అడ్డుకుంటోంది. మేమందరం చాలా సేపు ఆ నేచర్ పార్క్ అంతా తిరిగాము. సమీర, మాధురి చాలా ఉత్సాహంగా ఆ ప్రాంతాన్ని ఎక్కుతూ దిగుతూ పరిశీలించారు.. నేను వారందరి ఫోటోలు తీసాను. అక్కడ చెట్ల మీద కోతులు గెంతుతూ పర్యాటకులకు వినోదాన్ని కలిగిస్తున్నాయి;

ఆ తరువాత అక్కడే ఉన్న రెస్టారెంట్‌కి వెళ్లాం.

"సమీరా! ఎలా ఉందీ పార్కు"? శ్రీరామ్ అడిగాడు.

"చాలా బాగుంది.. ముఖ్యంగా పచ్చటి అడవి, కొండలు, లోయలు, జలపాతాలతో ఈ ప్రాంతం అంతా అందంగా ఉంది...పక్షుల కిలకిల రావాలు మెలోడియస్‌గా వినిపిస్తున్నాయి"అంది సమీర.

పది నిమిషాల తరువాత మా అందరికీ భోజనాలు వచ్చాయి.

'మాధురీ! ఎలా ఉంది ఇంజనీరింగ్ చదువు..నువ్వు కూడా అమెరికా వెళతావా?" అడిగాను....

"కంప్యూటర్ సైన్స్ సిలబస్ బాగుంది గానీ లెక్చరర్స్ లాంగ్వేజెస్ సరిగ్గా చెప్పటం లేదు. వాటిని



బయట నేర్చుకోమంటున్నారు. బయట బోలెడు డబ్బులు అడుగుతున్నారు. నన్ను ఇంజనీరింగ్ చదివించడానికి నాన్నగారు అప్పు చేసారు. మళ్లీ ఇలా బయట నేర్చుకోవాలంటే కష్టం. ఇంకా నా తరువాత తమ్ముడు, చెల్లెలు ఉన్నారు. వాళ్లు చదువుకోవాలి. అన్నింటికీ ఆ ఐదెకరాల పొలం నుంచి వచ్చే ఆదాయమే ఆధారం. మా నాన్నని నేను ఇబ్బంది పెడుతున్నానేమో అనిపిస్తోంది" అంది మాధురి...

మాధురి మాటలు నాకు చాలా బాధ


కలిగించాయి.

"మాధురీ! ఎడ్యుకేషన్ లోన్ తీసుకోవచ్చు కదా! తర్వాత ఉద్యోగం చేస్తూ తీర్చుకోవచ్చు. అయినా చదువు చాలా ముఖ్యం. ముఖ్యంగా స్త్రీలకు. ఎందుకంటే ..తమ కాళ్ల మీద తాము నిలబడొచ్చు. చదువు లేకపోతే ఎన్నో ఇబ్బందులు పడాలి. డబ్బుకి ఇంకొకరి మీద ఆధారపడాలి" అని చెప్పాను...

"చూడాలి... రెండవ సంవత్సరం ఫీజుకి లోన్ పెడతాను..." అంది మాధురి.

"ఏరా శ్రీరామ్! ఎలా ఉంది ఇంజనీరింగ్. మీ కాలేజీలో బాగా చెబుతున్నారా?" అడిగాను.

"ప్రైవేట్ కాలేజీ కదురా! అన్నింటికి డబ్బులే. లెక్చరర్స్ అందరూ కొత్తవాళ్లు. వాళ్లకి సరియైన అనుభవం లేదు..ఇంక మాకేం చెబుతారు చెప్పు. మన రాష్ట్రంలో 60 శాతం ఇంజనీరింగ్ విద్యార్థులు కంప్యూటర్స్ చదువుతున్నారు. లెక్చరర్లకు, ఫాకల్టీకి విపరీతమైన డిమాండ్ ఉంది. డిమాండ్ సరిపడా లెక్చరర్స్, ప్రొఫెసర్లు లేరు. అయినా ఈ కోర్సు వచ్చి 15 సంవత్సరాలైంది. ఇంకా సిలబస్సే సరిగ్గా లేదు. సీ లాంగ్వేజ్ అనీ, ఇంకో లాంగ్వేజ్ అనీ అమెరికాలో దేనికి డిమాండ్ ఉంటే దాన్ని చెబుతున్నారు. అది అవుట్‌డేటెడ్ అవగానే ఇంకొకటి చెబుతున్నారు. కంప్యూటర్ లేబరేటరీ అనగానే ఓ ఏభై కంప్యూటర్లు కొనేసి ఒక గదిలో పెట్టుస్తున్నారు కానీ అందుకు తగ్గ సాఫ్ట్‌ట్యూటర్లు లేరు. ఎవరికి వారు స్వంతంగా చేసుకోవలసిందే. అందుకే అందరూ బయట



నేర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఇది చదివితే ఉద్యోగా లొచ్చేస్తాయనీ చదువుతునారు కానీ జ్ఞానం కోసం కాదు. ఆ తరువాత ఉద్యోగంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాలి" అన్నాడు శ్రీరామ్.

"నీకెలా ఉందిరా మధూ!"

"కంప్యూటర్ సైన్స్ బ్రాంచి కొత్తది. ఉద్యోగాలొస్తున్నాయనీ అందరూ వేలం వెర్రిగా చదువుతునారు. దీనికో సిలబస్సు పాడూ లేదు. ప్రతీ సంవత్సరం మార్చేస్తు న్నారు. అమెరికా తమ వై 2కె కోసం మనవాళ్లకు గాలం వేసింది. ఆ ట్రాప్లో మన వాళ్లు పడ్డారు. ఒకసారి అమెరికా వెళ్లిన వాళ్లు ఆ సాలెగూటిలో చిక్కుకొని విలవిల లాడవలసిందే గానీ తిరిగి రాలేరన్న సత్యం వాళ్లకీ తెలుసు. అయినా మనవాళ్లు ఇప్పుడు అమెరికాకి క్యూ కడుతున్నారు. కేవలం అమెరికా కోసమే ఇక్కడ ఎన్నో ఇంజనీరింగ్ కాలేజీలను తెరిచారు. 90 శాతం కాలేజీల్లో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ బ్రాంచిలే ఉంటున్నాయి. మన తల్లితండ్రులు కూడా లక్షలకు లక్షలు పోసి వీటిల్లో చేర్పిస్తున్నారు. వాళ్లకు ల్యాప్‌టాప్‌లు, సెల్ఫోన్లు. ఇప్పుడు 8వ తరగతి నుంచే ఐఐటి కోచింగులు మొదలయ్యేయి. అంత చిన్న వయస్సు నుంచి ఈ గాడ్జెటులను వాడితే చదువేం వస్తుంది చెప్పు? ఇప్పుడు విద్యార్థులెవ్వరూ పుస్తకాలను చదవటం లేదు. సెల్ఫోన్లతో గడిపేస్తున్నారు. దాని వల్ల ఎన్నో సమస్యలొస్తున్నాయి. నువ్వు ఈ ట్రాప్లో పడకుండా హాయిగా సివిల్ తీసుకొని మంచి పనిచేసావు" అన్నాడు వాడు తన బాధనంత వొలక బోస్తూ.

నాకెందుకో మధు మాటల్లో నిజం ఉందని పించింది. మేము మాట్లాడుకుంటుంటే సమీర, మాధురి ఆసక్తిగా వినసాగేరు.

వాడి మాటలు వింటున్నప్పుడు నాకు మా అమ్మ అనే "లంకమేత! గోదారి ఈత" సామెత గుర్తు కొచ్చింది. అమెరికా వెళితే బోలెడు డబ్బు సంపాదించవచ్చు. అలాగే దాని తగ్గ ఖర్చు కూడా... చివరకు మిగిలేది ఏమీ ఉండదు... అందుకే లంక మేత గోదారి ఈత సరిగ్గా అమెరికా వెళ్లేవాళ్లకు సరిపోతుంది. కానీ నేనా మాటను అంటే అమెరికా వెళ్లేవాళ్లు నా మీద ధ్వజం ఎత్తే ప్రమాదం ఉంది. ఆ ఆలోచన రాగానే నాకు నవ్వొచ్చింది. కానీ బాగుండదనీ ఆపుకున్నాను..

భోజనాల తరువాత మాధురి అడవిలోకి రానని చెప్పి అక్కడే ఉండిపోయింది. శ్రీరామ్, మధు ట్రెక్కింగ్‌కు వెళ్లారు. నేను, సమీర కొండవాల్లో నడుచుకుంటూ అడవిలోకి వెళ్ళాము. అడవిలో పచ్చటి చెట్లమీద ఒక విధమైన పరిమళం గుబాళిస్తోంది. రాను రాను పక్షుల కూతలు మొదలయ్యాయి. చెట్లమీద రకరకాల పక్షులు..కొన్ని ఆకాశంలో ఎగురుతునాయి. వాటిని చూస్తే నాకసూయ కలిగింది.. మానవుడికెన్నో సమస్యలు. కారణం అతనికెన్నో ఆశలు, స్వార్థం. కానీ పక్షులకూ, జంతువులకూ అవి ఉండవు. కేవలం ఆ రోజు గురించే ఆలోచిస్తాయి. రేపటి ఆలోచన ఉండదు కాబట్టే అంత ఆనందంగా ఎగర గలుగుతునాయనీ అనిపించింది నాకు. అదే విషయాన్ని సమీరతో చెప్పాను.

"నీ కెందుకిటువంటి ఆలోచనలు కలుగుతాయి. వంశీ! నిన్ను, నీ ఆలోచనల్ని చూస్తుంటే నాకాశ్చర్యం కలుగుతుంటుంది.

ఎవ్వరికీ రాని ఆలోచనలన్నీ నీకొస్తుంటాయి... వయసుకి మించి ఆలోచిస్తుంటావు.. కారణం ఏమిటి?" అనీ అడిగింది.

(సశేషం)

# ప్రపంచ పోటీకి

ఈ సంవత్సరం ఆంధ్రపత్రిక ఉగాది సంచిక ప్రపంచ కథానికల పోటీకి వచ్చిన నాలుగు కథలను పాఠకులకు అందించింది. ప్రతి సంవత్సరం ఉగాదికి ఈ సంచిక వెలువడుతూనే ఉంది. కాని నాగేశ్వర రావుగారి హయాము కీర్తిశేషమయ్యాక నానాటికి తీసికట్టుగా శుష్కించిపోతోంది. ఆనాటికి ఈనాటికి సాహిత్యరంగంలో నైతేనేమి, యాంత్రిక జగత్తులో నైతేనేమి అపరిమితమైన అభ్యుదయం కల్గినా, ఉగాది సంచికలో అభ్యుదయం క్షీణించడం శోచనీయం. ఆంధ్రలో నలుమూలల రచయితలను ఫోటోలు సహా ప్రజముందుంచడాన్ని నాగేశ్వరరావు గారు ప్రథమాదర్శంగా పెట్టుకున్నారు. అట్టి యత్నమీనాడు కనిపించదు. కనీసం ప్రపంచ కథానికల పోటీలకు పంపిన కథల యజమానులనన్నా చిత్రరూపంలో చూపిస్తారేమో అని ఆశించాను. ఫలించలేదు. ప్రముఖ రచయితల రచనలు అలాగే అదృశ్యంగా ఉన్నాయి. ఆంధ్ర సంస్కృతిని ప్రతిబింబిస్తూ సగం పుస్తకం ఆక్రమించి పంచాంగం మాత్రం ఉన్నది. ఇదంతా ఎందుకంటే... 'గత కాలము మేలు వచ్చుకాలముకంటెన్' అని కీ.శే. శ్రీ నాగేశ్వరరాయ మహాత్ములకు జోహారు అర్పించుకోడానికే. నాల్గు కథలను సమీక్షించుకుందాం అనుకోగానే పై విధంగా బాధ కలక్క మానలేదు. ఇక... ప్రముఖ రచయితల నందరినీ ఒకే సంచికలో చూచే భాగ్యం ఇంతలో ఉండదు. అస్తు... విడిచిపెట్టండి. ఈ కథల పోటీలో ఎందరు పాల్గొన్నారో వారి పేరులనైనా వినే అదృష్టం కూడా మనకు లేదు. అయినా ఈ శ్రమకు అంగీకరించి పోటీని నడిపిన ఆంధ్రపత్రికాధిపతులకు కృతజ్ఞులము కావడం ధర్మం. చలంగారెప్పుడో వ్రాశారు – ఆంధ్రసాహిత్య మీనాడు హైకోర్టుల్లో తిష్ఠ వేసిందని. అలాగే... పాకాల వెంకట రాజమన్నారుగారీ కథలను పరిశీలించడంలో ఈ సంవత్సరం కూడా ఒక న్యాయమూర్తి. రెండు, శాంతినికేతనం విద్యార్థి గోపాలరెడి, మూడు పత్రికా సంపాదకులుగా పేరు తెచ్చుకున్న రామకోటేశ్వర రావుగారు. కథకులు, కవులు, విమర్శకులు.... ఇదీ వర్గం...

* * *

క్రితంసారి పాలగుమ్మి పద్మరాజుగారికి బహుమానం రావడంతో ''గాలివాన'' లేచి ఆంధ్రదేశమంతా ఆశ్చర్యపడింది. ఏమిటాకథ? ఎందుకా బహుమానం? అంటే కథ వ్రాయడం అంతా తేలికన్నమాట? అని గ్రుడ్లు తేలవేసిన మిత్రశ్రీలను చాలామంది నెరుగుదును. గాలివాన.. భావ సంఘర్షణ కల్గించడంలో గాలివానే ఆనాలి. ఆ సన్నివేశ సృజనలో స్రష్టకే తెలియాలి సులుపు ఒరుపులు. ఆ విషయమట్లా ఉంచి, ఈ సంవత్సరం తిరిగి పోటీలవడంతో అసంఖ్యాకంగా కలాలు ఘీనఘీనమన్నాయి.


వంగ దేశంలో కథానిక పుట్టి 50 ఏండ్లయిందం టాడు విమర్శకుడు. ఆంధ్రలో ఈగ ఇల్లలుకుంటూ పేరు మర్చిపోయిననాడే ఆ శకంలోనే పుట్టింది కథానిక. మన భాషలో రవీంద్రుని వంటి వానితో కాదు... పేదరాసి పెద్దమ్మతో కథ అవతరించింది. నాటికీ, నేటికీ ఆంధ్రలో కూడ మహామహులు కథకులు జన్మించారు. కందుకూరి, చిలకమర్తి, పానుగంటి ప్రభృతులు మహాగ్రంథాలు మాత్రమే గాక చిన్నకథలు కూడా వ్రాశారు. అయితే వారిని కథకులుగా మనం లెక్కించలేము. ఎందుకంటే, చిన్న భేదం... వారు వ్రాసిన కథల సైజు వేరు. వానిని పెద్ద కథలనవచ్చు. ఇక వర్తమానంలో మనకు ఎందరో దర్శనమిస్తారు. వంగ సంప్రదాయాన్ని వశమొర్చుకొన్నవారున్నారు. ఫ్రెంచి రీతులను జీర్ణించుకొన్నవారూ ఉన్నారు. విజాతీయంగానూ, సజాతీయంగానూ కూడా వ్రాయగల సమర్థులున్నారు. విశ్వనాథ, బలివాడ, క్రొవ్విడి, పంతుల, కొడవటిగంటి వంటివారిని వివిధ శ్రేణులుగా విభాగించి చూస్తే ఎందరో మనకు. అయితే... ఒక దశాబ్దపు కథకులనన్నా సమీక్షించి ఒక గ్రంథ రూపంలో వారి జీవిత చరిత్రలను పాఠకులకు అందించే విమర్శకులే మనకు లేరు. కాబట్టే తెలుగుకో కథా వికాసన మెట్లా ఉన్నదో ఒక్కసారిగా మనం అనలేము. కథకులను, కథలను సంప్రదాయాలను విభజించి ఒక విమర్శన గ్రంథం తయారు కావాలి. కథా మహోదయాలను కల్పించి విడిచిన శివశంకరస్వాములు వంటి వారీ కృషికి పూనాలి...

* * *

ప్రేమచందు అన్నట్లు ప్రతి జీవితమూ ఒక కథే కాని దాన్ని పాఠకుల ముందుంచగల నేర్పు రచయితకుండాలి గదా! సన్నివేశ సంకల్పం, దృశ్య వర్ణన పాత్ర సృష్టి. కథా సందేశం.. అన్ని సమపాళంగా ఉంటేనే పాఠకుని ఆకర్షించకల్గేది కథ. మన తెలుగు సమాజాన్ని అనుసరించి కథ తగినంత పుష్టినింకా అందలేదని మనమనుకోవచ్చు. భారతిలోను, వారపత్రికలోనూ వచ్చే కథలు సగానికిపైగా తెలుగు సాంప్రదాయానికి అతీతంగా ఉండడాన్ని మనం చూడవచ్చు. విజాతీయ గ్రంథ ప్రాబల్యం మన కథలమీద అధికంగా కనపడుతుంది. ఆంధ్ర టాల్‌స్టాయ్ అనో, ఆంధ్ర మొపాసా అనో అనిపించు కోవాలనే కాంక్షయే మన కథకుని పీడించడం మనకు సహించరానిది. తన సంఘాన్ని తాను సృష్టింప శక్తిలేని కథకుడు ఇతర సామాజిక సన్నివేశ చిత్రీకరణంలో పేరొంద యత్నించడం పాఠకునికి తలనొప్పి కల్గించడమే అవుతుంది. కథాకథన విధానంలో, వర్ణనల రీతులలో మనం ప్రపంచ రచయితల నందరని, ప్రముఖుల్ని అనుసరించడం తప్పుకాదు. కాని, మన తెలుగు పాత్రలతో సముద్రాల ఆవలి సన్నివేశాలను కథలో కల్పించుకుంటే... అది న్యాయమవదు. రవీంద్రుడు, శరత్‌బాబు ప్రభృతులు, ప్రేమచందు వంటి దిట్టలు సమాజాన్ని మించి ఆకాశంలో నాట్యమాడినవారు కారు. అందుచేత తెలుగు సంఘాన్ని తీయగా విన్పించే కథకులు మనకు అరుదన్నాను. మునిమాణిక్యం కథలు వంటిల్లు దాటి వెళ్లనట్టుగానే, కొడవటిగంటి కథలు తెనుగు వాతావరణాన్ని దాటవు. క్రొవ్విడి లక్ష్మన్నగారి కథలు తెలుగువాసన కొడుతూ ఉంటాయి కాబట్టే



# వెల్లిన తెనుగు కథలు



ప్రపంచ కథా విమర్శకుల వేళ్ల లెక్కకురాదు. చిన్న రచయితలు (తరచు నాల్కపైకి రానివారు) ఎక్కువ ఆకర్షణీయంగా కథ చెప్పేవారు మనకధికంగా ఉన్నారు.కాని కథా సమితులు, పత్రికలు, విమర్శకులు వారివైపు చూడకపోవడంతో మనకు తగిన వికాసం కల్గడంలేదు. నేటి కథలలో కథాసందేశం లోపించడం ముఖ్యంగా మనం చూడవచ్చు. ఇది విజాతీయ సంప్రదాయం. పాఠకుడే అందలి సందేశాన్ని గ్రహించాలి అనడం ఒక రకంగా అతి వ్యాప్తి దోషంగా ప్రాకిపోయింది....

* * *

ప్రస్తుతానికి వద్దాము. ప్రపంచ కథానికల పోటీ అనడంతో రచయితలలో కల్గిన భావ వైక్లబ్యం విచిత్రమయినది.ముఖ్యంగా మన తెలుగు సమాజాన్ని చిత్రిస్తే బహుమానం రాదని వర్గపోరాటం, ప్రేమ సంఘర్షణ వంటి సామాన్య వస్తువును వర్ణించినా నెగ్గడం అసంభవమని, నిజం చెప్పవలసి వస్తే రచయిత నవీన భావోదయ సంకల్పంతో కథను చిత్రించవలసి వచ్చింది. అట్టి ప్రయత్నం ఈ నాలుగు కథలలోను కనబడుతుంది.కాని "నీలి"లోను "స్త్రీ" అనే కథలోను సుస్పష్టంగా కనబడుతుంది. సరే రచయిత ప్రయత్నంలో ఎంతవరకు కృతకృత్యుడయాడో ఆలోచించాలి గదా? ఈ నాల్గు కథలలో పురాణం సుబ్రహ్మణ్యశర్మగారి "నీలి" చక్కని శిల్పఖండం. కథ అన్ని సంఘాల కనుగుణ్యంగా ఉంది. కథాకథనంలో చక్కని నేర్పరితనమున్నది.ఈ కథ హృదయ సౌందర్యం లోని శిఖరాలను చూపిస్తూ మానవునిలో ఉండే బలహీనతను చాటి చెప్పుతోంది. ఒక రైల్వే గుమాస్తా ఒక భోజన హోటల్లో మకాం ఉండి అక్కడి యజమాని పరివారంలో ఉండి సతమతమౌతున్న "నీలి" అనే కుంటి పిల్లను ఉద్ధరింప ప్రయత్నించడం ఇందులో కథా వస్తువు. కథకు ఉపోద్ఘాతం కల. కలలో మానవుని సులభంగా ఆకర్షించగల దివ్యసుందరి. ఆమె చిటపట అరణ్యాన్ని దహించే దావాగ్ని సమీపంలో కనపడుతుంది. ఇక్కడ ఆరణ్యం, దావాగ్ని వగైరాలు మానవుని హృదయ స్థితిని, సంఘంలోని ఆ వ్యవస్థను విచిత్రంగా ధ్వనిస్తాయి. కుంటిపిల్ల, పరాశ్రయము, వెర్రిపిల్లాడు వరుడు వగైరా సాధనములతో ఒక అపరిచిత విద్యావంతుని మానసిక సంఘర్షణను శర్మగారు కథలో హృదయ విదారకంగా చిత్రించారు. మానవునిలో సానుభూతి ఉన్నది, విధివ్రాతవల్ల సంఘంలో నిరాదరణపాలవుతున్న వ్యక్తుల కొరకు త్యాగం చెయ్యడం ధర్మమని ఒప్పుకుంటాడు. దానికై ఉద్యుక్తుడతాడు కూడా. కాని ఏమీ తెలియని ఆంతరంగిక పరిస్థితులేవో వారిని దూరం పరువెత్తిస్తాయి. కథాకథనములో శర్మగారు ధనిక, పేద, వర్గ వివక్షతకు ప్రాముఖ్యమిచ్చి వృద్ధనినాదాలీయక "నీలి" వంటి కురూపలకుండే హృదయ సౌందర్యాన్నీ విద్యావంతులకుండే సంకుచిత తత్వాన్నీ వివరించారు. నీలి పరిచర్యకే అసహ్యపడే రైల్వే గుమాస్తా కడకు ఆమె పవిత్ర సేవలకు లొంగక తప్పలేదు. కాని. ఆమెకు జీవితాశ కల్గించగలిగిన వ్యక్తి జీవితాధారాన్ని నిర్ణయించలేక పరారీ కావడం కన్నీరు తెప్పిస్తుంది. వెర్రి పిల్లాడికి నీలిమీద ఉన్న ప్రేమ ఎట్టిదో మన సామాన్య హృదయాలకందదు. వెర్రిపిల్లాడి తల్లిదండ్రులు 'వెర్రికి కుంటికి దాంపత్యం తగదు' అనేయగల సంకుచిత స్వభావులు మట్టుకే. వెర్రిలోకం మీద ఆశ ఎంతవరకూ ఉండగలదోగాని కుంటికి మాత్రం అపరిమితాశ ఉండడం అసహజం గాదు. అయినా విద్యావంతుని సంసర్గను ఆకుంటిది కాంక్షించడం విద్యావంతురాలవాలనే ఆశతోనే కాని నీచపు కామతృష్ణను తీర్చుకోవాలని కాదు. పైగా అట్టి ఆశనామెనందడంవల్ల లాభం లేదని కూడా తెలుసు. అందుకనే చివరంటా ఆమె మూగిగా బాధ నందింది. హాస్పిటల్‌లో రక్తంలో మునిగి ఉంది. "నేను నిన్ను పెళ్లి చేసుకుంటాను నీలి! ధైర్యంగా ఉండు" అని రైల్వే గుమాస్తా అంటే ఏ పరిస్థితినంది ఉంటుందో ఊహించండి. మానవుని బలహీనత బరువు బండ్లలాగ్గలదు. పరిశుద్ధాలోచనలను చేయగలదు. మరి యెక్కడ ఈ బలహీనత? ఆచరణ లోనే చివరి నిమిషం వరకూ నీలికి కుంటితనాన్ని పోగొట్టాలని ఆదుర్దాపడిన విద్యావంతుని చిత్తం.ఆమె అంతర్లోకాలలో పీడిస్తూ ఉన్న వివాహ సమస్యకు సమాధానం చెప్పడానికి భయపడింది. ఆఖరి ఘడియల్లో కూడా ఆ వాగ్దానం తెంపున చెయ్యలేక పోయింది. తుదకు పలాయనం చిత్తగించింది. ఈ కథ వర్తమానంలో విద్యకు, నైతికాచరణకు ఉండే దూరతత్వాన్ని అద్భుతంగా ప్రతిబింబించింది. ఒక్క మాటలో చెప్పాలంటే కథకు కావలసిన అన్ని పరికరాలు, రసపోషక భంజక విధానాలన్నీ ఈ కథలో ఉన్నాయి. న్యాయమూర్తుల ఆశయాన్ననుస రించి ఇది తెలుగువారికి ప్రపంచంలో మళ్లా వెలుగు తేవచ్చు... అని ఆశిద్దాం.

రెండవ కథ... భారతి. తెన్నేటిసూరిగారు వివిధ భాషా విజ్ఞానం పుక్కిటించిన వ్యక్తి. వీరి కథ కేవలం సంఘాన్నే ప్రతిబింబించింది. వనితాలోకానికి వన్నె కల్గించే సుశీలను "భారతి" నీయన సృష్టించారు. సన్నివేశ వర్ణనలలో ఒప్పైన సంసారిణి, తెల్లావు, తెల్లని కమ్మని పాలు, సనాతనవాదియైన ముసలితండ్రి, చదువుకున్న యువకుడు...వగైరాలు హృదయానికి నిండుగా కనబడతాయి. కాని శకుంతల, వాళ్ల కళాకేంద్రం, కవిశశిచే లేక కాని భర్త వగైరాల సంఘట నలు భారతి పాత్రకెక్కువగా ఉపయోగించే కంటే నవనాగరిక సంఘాన్ని చితక బాదడానికే ఉపకరి స్తాయి. భారతి భర్త రాజారావు పాత్ర ఎంత వర్ణించినా అస్పష్టంగా తేలింది. అతనికి సంసారం మీద తొలిగా ఆసక్తి పుట్టకపోవడావికి కారణాలు సుస్పష్టంగా లేవు. శకుంతలను, ఆమె కామాన్ని ఒక్కసారిగా తిరస్కరించగల భావగరిమ రాజా రావులో ఉండటం సంభవంగా లేదు. శకుంతలను పెండ్లాడిన వెకిలిరావూ తనూ ఒక తరగతిలో చదివినవారే. అయినా రాజారావులో కల్గిన ఉత్తమ సంస్కృతికి కారణం?... భారతి కారణమయిందేమో అంటే అట్టి బరువైన సన్నివేశాన్ని రచయిత ఈయలేదు. పట్టణానికి పల్లెటూరికి సాంస్కృతికంగా తేడా చూపించారు కాని, మల్లెతీగ క్రింద మంచం వేసిన రాత్రి భారతి చేతిలో ఆకస్మిక పరివర్తనను రాజారావు ఎట్లా పొందగలిగాడో అన్నది కూడా ఊహ్యామే.అంటే నేననేది... కథాకథనంలో "భారతి" ఆదర్శ గృహిణి అనబడిందే కాని కనబడదు. మామనాదరించడం, భర్తననుమానించకపోవడం వంటి సుగుణాలు ఆమె శీలానికెట్లా ఒరపిడి తెచ్చాయో మనం చూడం. కాబట్టి కథ తేలిపోయింది. మల్లెపందిరి క్రింది మంచం మీద నుంచి కోడికూయంగానే రాజారావు బండి తోలుకొని పొలం వెళ్లిపోవడం, నిద్రలేచిన ముసలాయన "నేనేదో అంటే అంత మాత్రానికే భర్తకిట్లాబుద్ధి చెప్పేయాలా" అనడం... పాఠకుని ఊగించలేవు. కనీసం ఆ రాత్రి రాజారావుకెట్లా భారతి నవచైతన్యాన్ని కల్గించిందో వివరింపబడాలి. ఆ సన్నివేశాన్ని ధ్వనిగా విడిచిపెట్టడంలో శిల్పం ఉందేమో కాని నైతిక ప్రయోజనం ఏమీ కనబడదు. శకుంతలను కవి మిత్రులు పద్యాలతో పరితృప్తి పరిచి డబ్బు కాజేయడం ఏ సంప్రదాయమో తోచదు కాని లలిత కళారాధన పేరుతో అవినీతి ఎలా వెర్రితలలు వేస్తోందో రచయిత నిజం చూపి ఉంటారు. అందుకే అలాటి సన్నివేశం నవ నాగరికులకు చిర్రెత్తిస్తుంది. సంస్కృతిని కథావిధానంలో చూపుదామంటే ప్రపంచాభిరుచులకు భిన్నమై వేరు అర్థం రావచ్చు.



## ప్రపంచ కథానికల పోటీకి సంస్కృత కథలు
## బహుమతుల వివరాలు

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూన్‌చే నడపబడే ప్రపంచ కథానికల పోటీకి సంబంధించి సంస్కృత వారపత్రిక 'భవితవ్యం' నడిపిన సంస్కృత కథానికల పోటీ ఫలితాలను ఆ పత్రిక సంపాదకుడు శ్రీ యస్.బి.పర్డేకర్ ఈ 19వ తేదీన ప్రకటించారు. "అచరా యస్య న్యాతిక్రమా:"ను వ్రాసిన శ్రీ పురుషోత్త మధుబాత్‌కు ప్రథమ బహుమానం రూ. 400, "పర్జన్యకుండనే" కథను వ్రాసిన శ్రీ మహదేవరావ్ శాస్త్రికి ద్వితీయ బహుమానం రూ.200లు "భాగ్యచక్రమ్" కథనువ్రాసిన శ్రీ వైద్యనాథశర్మకు తృతీయ బహుమానం రూ. 150లు, శ్రీ శిరోమణి కె.పి. అయ్యంగారి కథకు చతుర్ధ బహుమతి రూ.150 ఆ తర్వాత లభించింది. ఇంకా యస్‌జి గాద్రేలకు కూడా బహుమతి లభించింది. భారత ప్రధాన న్యాయమూర్తి (మాజీ) శ్రీ పతంజలిశాస్త్రి, మహామహోపాధ్యాయ వి.వి. మిశ్ర, యస్ బి పరేకర్ పోటీకి న్యాయమూర్తులుగా వ్యవహరించారు. ఈ కథలన్నీ పై పోటీకి వెళతాయి.

**(జాగృతి, 26.3.1954, పే. 2 యథాతథంగా..)**

హిందూ సమాజం దృష్టిలో ఈ కథ అందంగా ఉన్నా ప్రపంచ కథానికల వాతావరణంలో తెన్నేటి సూరిగారికన్యాయం జరుగవచ్చునని శంకిస్తాను.

మూడవ కథ... హితశ్రీగారి "స్త్రీ" స్కెచ్‌లు వ్రాయడంలోను, రేడియో నాటికలు వ్రాయడంలోను ఈ మధ్య ముందుకు వచ్చినవారు హితశ్రీగారు. 'స్త్రీ' కథానికను కేవలం విజాతీయ సంప్రదాయాల్లో సృష్టించారు.కథాకథనం మెలికలు తిరిగి రాణించనట్టే పాత్రలు కూడా నీడలుగా నిలిచిపోయాయి. లేడీ టైపిస్టుకు టాక్సీ డ్రైవరుకు జరిగిన సంభాషణ తొలిగా అద్భుత సన్నివేశాలకు తోవ తీయవచ్చినిపిస్తుంది కాని... ఒక మొరటు సమస్యకు పునాది వేస్తుందని పించదు. చంద్రారెడ్డి చేసిన దురంత ప్రణయఫలంగా రాజమ్మకు జన్మించిన శేషాద్రి (టాక్సీడ్రైవరు) కత్తితో కక్ష తీర్చుకుందామనుకోవడంలో ఎంత ఉద్వేగం ఉందో లేడీ టైపిస్టుకు కౌగలించుకుని నలిపేయడం లోను అంత ఉద్వేగం ఉంది. కాని అది కథకు ఎట్టి పుష్టిని తెచ్చిందన్నది సమస్య. రాజమ్మకు అన్యాయం చేసిన చంద్రారెడ్డి తానొర్చిన అన్యాయాని కంటె ఫొటో శేషాద్రి చేతిలో చిక్కిందే అని బాధపడడంతో సబబు కనబడదు. ఆ ఫోటోవల్ల జరిగే దారుణ ఫలితాలెలా ఉంటాయో ఈ కథ చదివినంత సేపూ, తరువాత కూడా మనకు కల్లవు. ఇక లేడీ టైపిస్టు పాత్రకు జరిగిన అన్యాయం వివరించలేము, చంద్రారెడ్డికి శేషాద్రికి మధ్య ఆమె అంత నలుగుతున్నా, ఎందుకు సంఘర్షణకు లోనయినదో మన బుర్రకు చప్పున స్ఫురించదు. రాజమ్మ పాత్ర, చంద్రారెడ్డి రాజమ్మ, శేషాదులకు చెందినది. ఆ సమస్య ప్రాముఖ్యం వహించింది. లేడీటైపిస్టులో స్త్రీ తత్వాన్ని, గాంభీర్యాన్నీ, త్యాగభావాన్నీ, సాహసాన్నీ నింపడానికి రచయిత యత్నించినట్టు మనకు తోస్తుంది. కాని... పరిణామం ఏమిటో 'ఎండమావులు' కథలో కేవలం ప్లాటు కనబడుతుంది. దృశ్యవర్ణన కథకు తోడ్పడేది లేదు. ఎంత పరిశీలించినా పాత్రలకు జీవం కనపడదు. కథాసందేశం మృగ్యం. రాజమ్మకు జరిగిన అన్యాయమైనా మన హృదయాన్ని ఒక్క పర్యాయం ఊహించ గలదేమో అంటే కనబడదు. స్థూలకాయుడైన శేషాద్రి ఆదర్శంలో లోతుగా ఎక్కడో ఒక మెఱపు కనబడుతుంది. అలాగే లేడీ టైపిస్టులో, చంద్రారెడ్డి రాజమ్మలు వట్టి వట్టి బొమ్మలు."స్త్రీ" ఒక రకంగా ఒక ఊహా చిత్రం....



పాలగుమ్మి పద్మరాజు



పురాణం సుబ్రహ్మణ్య శర్మ

ఇక ఆఖరి కథ. "దొంగలున్నారు జాగ్రత్త..." బొమ్మరెడ్డిపల్లి సూర్యారావు గారు రచయిత. కథ ఒక్క ఊపున చదివి ముగించ వచ్చు. మొదటి నుంచి చివరివరకు కథాకథనం మృదుమార్గాన్ని పట్టింది. రెండే పాత్రలు. వర్తమాన మానవునిలోని "దొంగ" తత్వాన్ని ఈ కథ అచ్చు గుద్దించింది. ధనికులు, పేదలు, విద్యావంతులు, విద్యాశూర్యులు ఒకే రకమైన అనైతిక వ్యాధికి లోనవుతున్నట్టు ఈ కథ మన కన్ను విప్పుతుంది. రచయిత కథనంలో చక్కని హాస్యాన్ని వెదజల్లాడు. వర్ణనము, కథ సమపాళంలో నడుస్తాయి. శేషయ్యగారు, వెంకదు రైలు ప్రయాణం.... అంతే... ఆ రెండు పాత్రలూ మనకు మరుపురావు. విద్యావంతుడైన శేషయ్యగారి పాత్రకు మించి వెంకడి మనస్తత్వం మన్ని వెంటాడిస్తుంది. గతి లేక దొంగతనం చేసే వెంకడి కంటె అన్ని ఐశ్వర్యాలూ ఉన్న శేషయ్యగారి దొంగతనం సంఘానికొక కొరడా దెబ్బ. ప్రతి మాటను చూచి వాడారు రచయిత.కథలో కృత్రిమ వాతావరణం కనుపించదు. ఇద్దరే ప్రయాణీకులు ఒక పెట్టెలో. ఎవరిదో తోలుసంచి. నాదేనని శేషయ్యగారి అబద్ధం. కాని ఆ అబద్ధాన్ని వెంకదు పసికట్టి తానే కాజేయబూనడం విద్యావంతుల చేతిలో చిత్తుకావడం, తుదకు శేషయ్యగారే ఘన విజయమంది నట్టింటివద్ద ఆ తోలు పెట్టెను తెరిస్తే "చచ్చిన శిశువు" దర్శనమీయడం. ఇంత చిన్న కథలో మానవునికి కావలసిన వినోద గుణపాఠాలు రెండూ లభ్యమయేటట్టు సూర్యారావుగారు చేయగలిగారు. ఈ కథ చదివి మన తెలుగువారిలో కూడా మంచి కథకులు ఉన్నారని ఆనందించారు.

నీలిలోని శిల్పాన్ని, భారతిలోని సంస్కృతిని, స్త్రీలోని భావ సంఘర్షణని పుణికి పుచ్చుకొన్న ఈ కథ ప్రపంచ బహుమానాన్ని పట్టుకు వస్తుందేమో! సూక్ష్మంలో మోక్షం.... ఎవరు చెప్పగలరు? ఏది యేమైనా ఉత్తమ కథకులలో సూర్యారావుగారికి ఉజ్జ్వల భవిష్యత్తు ఉంది.మన ఆంధ్ర కథానికలకు మంచిరోజులు ఉన్నాయి. ఈ రచనలకు తగు ప్రోత్సాహమిచ్చే వారుండాలి... ఈ కథకులకు అభినందనలనర్పిస్తూ.... విరమిస్తాను....

– ఉగ్రశ్రీ

**14.5.1954 జాగృతి**



Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience



Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

# 40+ Years of Oncology Expertise

## Asvins Cancer Care in Hyderabad

99% Success Rate Over 1,78,000 Cancer Patients
Treated 63,000 Success Surgeries

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

### Sugical Oncology Services

- Diagnostic Procedures
- Cancer Resection
- Sentinel Node Biopsy
- Oncoplastic Surgery
- Minimally Invasive Surgery
- Endocrine Surgery
- Gastrontestinal Surgery
- Head and Neck Surgery
- Skin Cancer Surgery
- Palliative Surgery
- Supportive and Reconstructive Surgery
- Surgical Management of Metastasis
- Multidisciplinary Team Care

### Medical Oncology Services

- Chemotherapy
- Targeted Therapy
- Hormone Therapy
- Immunotherapy
- Biologic Therapy
- Cancer Genetics and Genomics
- Palliative Care
- Radiation Oncology Coordination
- Survivorship Care
- Multidisciplinary Team Care

**We do All types of Radical as Well as Organ Sparing Surgeries**

SCAN ME

**Book Your Consultation Now +91 9440445775**

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.

**We Expertise in Treating All Cancers** **Expert Treatment At Affordable Prices**

## అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్

6-3-903/A&B, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ 500082.
www.asvinshospitals.com +91 94404 45775

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్



ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
**డా॥ జి సూర్యనారాయణ రాజు**
M.S. MCh,FRCS,FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్



ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
**డా॥ రమణి GSV**
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి నెల మొదటి ఆదివారం



ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
**డా॥ గెంటే. విక్రమ్ కుమార్**
MBBS, MD ఇమ్యునో-హెమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి నెల రెండవ ఆదివారం

**ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.**

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, అండాశయపు గడ్డలు & నీటి గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతల, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ క్యాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసికలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

**అభినవ్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 224338**

ఉదయం గం॥ 10:30 ల నుండి గం॥ 2:00 ల వరకు

**లోటస్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం**
**08816 230555**

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు

**Satyanarayana:** +91 75698 11119

**సీత:** +91 9618161032

కథానిక

సంజవేళ, గోధూళి రామవరం వీధుల్లో చెలరేగి, మళ్లీ పోతూన్న సూర్యుని అరుణకాంతిని కప్పేస్తోంది. శీతాకాలపు చల్లగాలికి చెట్లు విచారంతో ఊగిసలాడుతూ పండుటాకుల్ని రాలుస్తున్నాయి. పల్లెటూరవడం వల్ల, క్రొత్తకోడళ్లు బెదురు చూపుల్తో వాకిళ్లూడుస్తున్నారు. అది పార్వతమ్మగారిల్లు. శుక్రవారం ప్రొద్దు అవడంచేత పెందరాళే దీపాలు పెడుతున్నారు ఇంట్లో. పార్వతమ్మగారి కూతుళ్లు ఇల్లు శుభ్రం చేస్తున్నారు. చూస్తూంటేనే ఘడియలు దొర్లిపోతూన్నట్లుంది. చీకటి ఎప్పుడొద్దామా అని తొంగి చూస్తోంది. పెద్ద ముత్తయిదువు పార్వతమ్మగారు దేవుడు గూడు దగ్గరకెళ్లి ప్రమిద శుభ్రంచేసి దీపం పెట్టింది. వెలిగేవెలిగే దీపానికి ఒత్తిని నలుపుతూ ఆవు నేతిని పోసి ఆ కాంతిలో దేవతా ప్రతిమలనీ, చిత్రపటాలనీ చూసి తన్మయురాలౌతోంది. ఇంతలోనే వీధిలో చెలరేగిన ఉప్పెనగాలి లాంటి పెద్ద గాలితెర చటుక్కున ఇంట్లోకో విసురు విసిరింది. దేదీప్యమానంగా వెలుగుదా మనుకొనే దీపం గొంతు హఠాత్తుగా పిసికినట్లు గుప్పున ఆరిపోయింది. పార్వతమ్మగారు అర్చనకు పైకెత్తిన జేగంట అలానే దిగజారిపోయింది. ఆమెకు గుండెలో రాయిపడింది. హఠాత్తుగా దీపం ఆరిపోవడం ఆమెలో ఉప్పెనను రేకెత్తించింది. పిల్లలు భయపడతారని ఏమీ పైకనలేదు.

రాత్రి 8 గంటలకి రామారం అంతా మారుమోగుతోంది. పిడుగులాంటి వార్త.. గాంధీజీ హత్య గావింపబడ్డారని. శుక్రవారం పూట ఎలాంటి వార్త విన్నానా అని పార్వతమ్మగారు ఆరాటపడ సాగింది. రాజవీధిలో పెద్దలందరూ దాన్నే చర్చిస్తూన్నారు. పిల్లలను పెందరాళే పడుకోమని తాను గూడ ఏదో ఆలోచిస్తూ మేను వాల్చింది.

కాని ఆమెకు నిద్రపట్టలేదు. మహాత్ముని హత్య ఆమె గుండెలను ద్రవింపచేసే విషయం. గాంధీజీని దేవునిలా పూజించుకొనే ఆమెకు దుఃఖం ఆగలేదు. సాయంత్రం దీపం ఎందుకు ఆరిపోయిందో చూచాయగా పోల్చుకోగలిగింది. ఏవో ఆలోచనలు ఆమెను కలచేస్తున్నాయి. అప్పటికి సరిగా ఆరు నెలల క్రితం ఒక్కగానొక్క కొడుకు, సంఘ ప్రచారానికని రాష్ట్రీయ స్వయంసేవక సంఘం కోసం తను తిడుతున్నా బ్రతిమాలుతున్నా వినక ప్రచారానికి పోవడం, తన పెనిమిటికి దేహారోగ్యం చెడిపోవడం, తమ ఇంటిలో లేచి తిరిగే మగదిక్కు లేకపోవడంవల్ల గ్రామంలో అంతా తమను తేలికగా చూడడం... ఇంకా ఇంకా ఎన్నో గడచిన సంఘటనలకు చెందిన ఊహలు ఆమె మనస్సులో చెలరేగుతున్నాయి. కొత్త గోదావరి పొంగు సుడిగుండాల వరదలా ఉంది ఆమె హృదయం. సరిగా నిద్రపట్టలేదు, పీడకల వచ్చింది, ఎక్కడో ఎవళ్లో తన కొడుకుని తలపై కొట్టినట్లు, నెత్తురు నేలకు ఏకధారగా కారినట్లు కలగన్నది, రాత్రిల్లా అవేదనే ఆమెకు.

2

మరునాడు తన మనస్సులో కల్లోలం పిల్లలకు




తెలియనీయలేదు. ఆఖరికి భర్తకి గూడా చెప్పలేదు. ఆయన ఏదో దర్శించడానికి ఊళ్లోకి వెళ్లిపోయారు. పార్వతమ్మగారు పంతులుగారబ్బాయి కిష్టప్పని తీసుకురమ్మని చిన్నమ్మాయి సీతని బడి పంతులు గారింటికి పంపింది. కిష్టప్పకి 12 ఏళ్లుంటాయి. వచ్చాడు, పార్వతమ్మ గారు నాలుగు రూపాయలు తీసి కిష్టప్పకిచ్చి 'కిష్టప్పా! నాలుగు నెల్ల నుంచి మా వెంకటేశ్వర్లు దగ్గర నుంచి ఉత్తరాలు రావడంలేదు; మనస్సేమిటో కుదురు లేదు. కాస్త కాకినాడ వెళ్లి ఆ సంఘంవాళ్ళెవరేనా కనబడితే దర్యాప్తు చేసుకురా నాయనా!! అని చెప్పి పంపింది. కిష్టప్ప ఆవాళే కాకినాడ వెళ్లాడు. పార్వతమ్మగారు అలా పంపడం యింకా వేలాది సంఘం వాళ్లూ నిన్న బెజవాడలో పెద్ద సమావేశం జరిపారట. కమ్యూనిస్టులకూ, వాళ్లకి యుద్ధం జరిగిందట. మీ వెంకటేశ్వర్లు తలపగిలి నెత్తురు కాల్వకారిందట. కాకినాడలో ప్లీడరుగారబ్బాయి సుబ్బారావు కూడా వెళ్లాడట అక్కడికి. కానీ, ఎలానో రాత్రికి రాత్రికి వచ్చిపడ్డాను ఇంటికి. చాలా దురంతం జరిగిందట. మరి వెంకటేశ్వర్లెలావున్నాడో! భర్త ఇంటికి రాగానే ఎంతో నుంచి ఉత్తరమైనా రాలేదు. పార్వతమ్మగారికి మతి చలించేటంత స్థితి గలిగింది. ఇంట్లో భర్తా, పిల్లలూ ఎన్ని చెప్పినా ఆమెకు శాంతి లేదు.

ఇలాఉండగా పులి మీద పుట్ర అన్నట్లు ఇంకో అఘాయిత్యం. సంఘం వాళ్లందరినీ జైళ్లలో పెట్టారని ఊరూరా పొక్కిపోయింది. సామాన్య సంఘ సభ్యులనే జైళ్లలో ఉంచితే ప్రచారానికెళ్లిన పార్వతమ్మగారి కొడుకుని ఖైదు చెయరూ? అన్నీ దుఃఖాలే కనపడు తున్నాయి ఆ ఇల్లాలికి. తన కొడుకు బతికున్నాడా? బతికుంటే ఎక్కడున్నాడో? కాకపోతే ఖైదులో ఉన్నాడా? ఎవరు చెపుతారీ ప్రశ్నలకు సమాధానం ఈ అమ్మకి? రెండు మూడుసార్లు కాకినాడ వెళ్లినా, ఎవర్ని సంఘాన్ని గూర్చి అడిగినా ఏమీ మాకు తెలియదన్నారు, ఆమెకు ఏమీ పాలుపోవడంలేదు. ఈవిడిలా ఉంటే భర్త మరోవంక భీష్మించుకొని కూర్చున్నాడు. వెంకటేశ్వర్లును గురించి ఎక్కడ నుంచీ ఏ ఉత్తరమూ, పత్తరము లేనే లేదు.

3

పిచ్చిపిచ్చి ఆలోచనలతోనూ, పీడకలలతోనూ రోజులు మళ్లుతున్నాయి ఆ తల్లికి. పిల్లలిద్దరికీ ఒంట్లో సుఖంలోదు. భర్తకు ఆవరతని వ్యాధి, తనకు మనోవ్యాధి, ఏది ఎలా ఉన్నా రోజులూ, పండుగలూ ఆగవుగా! ఉగాది వెళ్లిపోయింది. ఇంట్లో పండుగ చేసుకోలేదు. ఊళ్లో అంతా ముక్కు మీద వేలేసు కున్నారు. చవితి వెళ్లిపోయింది. అంతా 'కామోసు'.



# విజయదశమి

రత్నం

భర్తకిష్టం లేదు. ఆయన 'ససేమిరా' వాడు నా గుమ్మం తొక్కడానికి వల్లగాదన్నంత కోపంగా ఉన్నాడు. కాని, పాపం! తల్లి ప్రాణం గనక ఉండబట్టలేకపోయింది ఆ ఇల్లాలు. మర్నాడు సాయంత్రం ఎంచేతనో కిష్టప్ప రాలేదు. ఆమెకు ఆవేదన ఎక్కువైంది. దీనికి తోడు గాలివార్తలా రామారానికి గూడా పొక్కింది గాంధీగారిని సంఘంవాడే చంపాడని. ఈ వార్త ఆమె దుఃఖాన్ని మరింత ఎక్కువ చేసింది. రెండో నాడు కిష్టప్ప వచ్చాడు. ఆత్రుతతో ప్రశ్నించింది పార్వతమ్మగారు. కిష్టప్ప ఇలా చెప్పాడు 'అత్తయ్య గారూ! కాకినాడంతా మ్రోగిపోతోంది. సంఘంవాళ్లే గాంధీగార్ని చంపారట మీ వెంకటేశ్వర్లుని గురించి తెలుసుకోవడం బహు కష్టమైపోయింది. వెంకటేశ్వర్లూ దుఃఖంతో పార్వతమ్మగారు ఆయన్నొకసారి బెజవాడ వెళ్లి చూసిరమ్మంది. తను వెళ్లనన్నారు. కొడుకుమీద కోపం తగ్గలేదు. పార్వతమ్మగారిది వట్టి బేల మనసు. వచ్చిన వార్త పుకారో, యథర్థమో గుర్తించలేకపోయింది. కంటికీ మంటికీ ఒకటే దుఃఖం.

మఱునాటి నుంచి పార్వతమ్మగారికి అన్నీ నమ్మలేని వార్తలే వస్తున్నాయి. కొందరు తన కొడుక్కేమీ ఇబ్బంది కలగదంటారు. మఱికొందరు ఏమో! ఆసుపత్రి లోనే తనువు చాలించాడేమో అంటున్నారు. కొందరు అబ్బే! ఆ సుబ్బారావు గూడా కమ్యూనిస్టేనట! అతడు చెప్పింది వట్టి అబద్ధమేనట అంటున్నారు. రోజులు గడుస్తున్నా వెంకటేశ్వర్లు దగ్గరి కాకపోతే కొడుకు లేకుండా పండుగేం చేసుకుంటా రన్నారు. వస్తోంది విజయదశమి. పిల్లలకు ఒంట్లో కొంచెం నిమ్మదించింది. పిల్లవాడి మీద మమకారం కొద్దీ పార్వతమ్మగారు ఒక సంచీ, చొక్కా సిద్ధంచేసి విజయదశమినాడు కిష్టప్పకి కట్టబెడదామనుకొంది. చిన్నమ్మాయి సీత 'ఏమే? అమ్మా! దసరాకీ పరికిణీ కుట్టించవే' అంది. కాదమ్మా! అన్నయ్య లేకుండా ఇబ్బందిపడుతూ మనం పండుగ చేసుకోవచ్చా?' అని ఓదార్చింది తల్లి.

ఆవేళ మహర్నవమి. రాత్రి ఊరంతా మాటుమణగింది. పార్వతమ్మగారొక్కతే మెలకువగా ఉంది ఇంట్లో. వీధి వసారాలో మంచాలేసుకొని భర్త దీక్షితులుగారూ, సీతా, మారమ్మలూ పడుకొన్నారు.

పెరటివాకిట్లో మంచం వేసుకొని పార్వతమ్మగారు పడుకొంది. ఓ రాత్రివేళ పెరటి తలుపు చప్పుడ య్యింది. చీకటి; ముసుగు పట్టబోతోందా అనిపి స్తోంది. కారుమబ్బులతో ఉండే ఆకాశం, అక్కడక్కడ ఉరుములూ, మెరుపులూ చిటపటలాడిస్తున్నాయి. మళ్లీ తలుపు చప్పుడయింది.

'అమ్మా!' అనే పిలుపు వినిపించింది. పార్వతమ్మ గారికి ఒళ్లు ఝల్లుమంది. ఎండి బీటలువారిన భూగర్భానికి తొలకరి వానచినుకు ఆ పిలుపు. వెంటనే తలుపు తెరచింది. యువకుడు తల్లి పాదాల మీద వ్రాలి కన్నీళ్లతో కడిగి వేశాడు. మాతృచరణ కమలాల్ని. కోడెదూడ తల్లి పొదుగులో తలదూర్చి తోక ఎత్తుకొన్న ట్లుంది అతని సంతోషం. ఒక్క క్షణం ఇరువురూ మాట్లాడలేదు. ఆమె వేడి కన్నీళ్లు అతనిని

భోజనం చేసి పెరటి చావడిలోనే పడుకొన్నా రిద్దరూ. గాంధీగారి హత్య మొదలుకొని విజయదశమి వరకు సాగిన నాటకమంతా పూసగుచ్చినట్లు రహస్యంగా చెప్పాడు కొడుకు తల్లికి. తర్వాత 'సంఘం' నిషేధంలో ఉంది. తన కోసం పోలీసులు కంచు కాగడాలతో వెతుకుతున్నారు. ఏ మాత్రం ఉప్పు దొరికినా మూడేళ్లు కఠిన శిక్ష' అంటూ వెంకటేశ్వర్లు చెబుతూంటే పార్వతమ్మకి గుండెలు తటపట లాడాయి.



చకితుణ్ణి చేశాయి. 'నాయనా? వెంకూ!' అంటూ బిడ్డని అక్కున చేర్చుకుంది మాతృశ్రీ. తల్లీ కొడుకుల సమాగమం ఎంత శోభాదాయకం! – వెంటనే లోపలికి తీసుకెళ్లి కాళ్లూ చేతులూ కడుక్కోమని తర్వాత పెరుగూ అన్నం కలిపి తినిపించింది అప్యాయంగా వెంకటేశ్వర్లుకి పార్వతమ్మగారు. ఆ క్షణంలో స్వర్గాన్ని మించిన ఆనందం సుతుణ్ణి ఉన్మత్తుణ్ణి చేసింది.

భోజనం చేసి పెరటి చావడిలోనే పడుకొన్నా రిద్దరూ. గాంధీగారి హత్య మొదలుకొని విజయదశమి వరకు సాగిన నాటకమంతా పూసగుచ్చినట్లు రహస్యంగా చెప్పాడు కొడుకు తల్లికి. తర్వాత 'సంఘం' నిషేధంలో ఉంది. తన కోసం పోలీసులు కంచు కాగడాలతో వెతుకుతున్నారు. ఏ మాత్రం ఉప్పు దొరికినా మూడేళ్లు కఠిన శిక్ష' అంటూ వెంకటేశ్వర్లు చెబుతూంటే పార్వతమ్మకి గుండెలు తటపట లాడాయి. 'అమ్మా! రేపే నే వెళ్లిపోవాలి. విజయదశమి నాటి రాత్రికి విజయవాడలో ఉండాలి, తప్పదు' అన్నాడు. మరునాడు తాను సిద్ధం చేసిన కొత్తబట్టలు కట్టబెట్టింది కొడుక్కి తల్లి. దీక్షితులు గారు పైకి బింకంగా ఉన్నా లోపల బతికి బయటపడ్డ కొడుకుని చూడ్డం అన్నది ఆనందంగానే ఉంది. ఇంక సీతా, మారమ్మల సందడి చెప్పనక్కరలేదు. అసలు అతని రాకే పండుగైపోయింది. విజయదశమి విజయవంతంగా సాగింది ఆనాడు. ఊళ్లో రెండో కంటివాడికి తెలియకుండా ఆనాడల్లా వెంకుని దాచింది పార్వతమ్మగారు. 'విజయదశమి' వస్తోందన్నంతసేపు పట్టలేదు రోజు గడవడానికి. సాయంత్రమే తల్లికి తండ్రికీ దండంపెట్టి దీవనలందు కొని 'విజయయాత్రకు' అన్నట్లు విజయవాడకు బయలుదేరాడు వెంకటేశ్వర్లు. ఇక మర్నాడు ఆ నోటా ప్రాకిపోయింది..దీక్షితులుగారి కొడుకు వచ్చాడు. ఎంత దాచాలన్నా దాగలేదు. ఇష్టులు 'పాపం! మళ్లీ ఇంటికో దీపం వెలుగుతుంది'అను కున్నారు. ఇష్టంలేనివాళ్లు బీటు పోలీసు రాకపోతాడా అనుకున్నారు రిపోర్టు చేయడానికి. అలాగే వచ్చాడు బీటు పోలీసు. వాడితో అంతా ఆడిపోసుకున్నారు దీక్షితులుగారి ప్రతికక్షులు. ఇంకేముంది? మరునాడు వాళ్ల ఇల్లు చుట్టవేశారు పోలీసులు. వివేకహీనంగా ప్రవర్తించారు. పార్వతమ్మగారినీ, పిల్లల్నీ చొక్క పట్టుకులాగి 'నిజం' చెప్పమన్నాడు. ఇల్లూ ఆస్తీ ధరావతుగా రాయించుకున్నారు దీక్షితులుగారి దగ్గరనుంచి. 'ఏం అన్యాయం అగ్గి ఐపోతోందా?' అనుకొన్నారు పెద్ద మనుష్యులు.

అలాగే రెండు నెలలు గడిచిపోయింది. ఆచార్యులుగారు తిరుపతి వెళుతున్నారు. నవంబరు నెలాఖరు రోజులు, ఒకనాడు పెద్దచార్యులుగారికి కబురంపింది పార్వతమ్మగారు. ఆయన వచ్చాడు. అంతా చెప్పి 'మా వాడు విజయవాడలో వుంటాడు. జాగ్రత్త అని చెప్పి ఈ పది రూపాయలూ ఇవ్వండి. ఎలాగైనా కనుక్కొని మీరు నా కీ సాయం చేయాలంది ఆ తల్లి. 'అలాగే' అన్నారు. ఆచార్యులుగారు మఱునాడు మేళతాళాలతో బయలుదేరారు. ఆచార్యులుగారు కుటుంబ సమేతులై తిరుపతికి.

4

నెల్లాళ్లయింది ఆచార్యులుగారు వెళ్లి, రేపోమాపో వస్తారు అని అంతా ఎందురు చూస్తున్నారు ఊళ్లో, అందరికన్నా ఆయనెప్పుడు వస్తారా అన్న ఆరాటం పార్వతమ్మగారికి ఎక్కువగా ఉంది. వచ్చిపోయే బళ్లవొంక చూస్తోంది. ఈసారి కొడుకును గూర్చి ఏమి వినాలో అని బాధపడుతోంది ఆమె. రెండు రోజులకి తిరుపతి యాత్ర పూర్తి చేసుకొని వచ్చారు ఆచార్యులుగారు. వచ్చిన నాటి రాత్రే దీక్షితులు గారింటికి వచ్చాడు. 'పార్వతమ్మ విశేషాలేమిటి?' అన్నది. 'నేను వెళ్లేటప్పుడు విజయవాడలో దిగలేదండి. వచ్చేటపుడు వెళ్లినా మీవాణ్ణి కనుక్కోలేక పోయాను. అది మహానగరం, ఉండేచోటు గుర్తించలేకపోయాను' అన్నారు ఆచార్యులు. ఎంతో ఆశించిన ఆ తల్లి ఆశలన్నీ అడియాశలయ్యాయి అనిపించింది. మళ్లీ అన్నారు ఆచార్యులు... 'అమ్మా! విజయవాడలో ఓ చిత్రం చూశానండి. మళ్లీ మీ అబ్బాయితోటివాళ్లంతా అక్కడ సంఘం పెట్టారండి. నేవెళ్లినప్పుడు కాళేశ్వరరావు మార్కెట్టటదానినందు 'సంఘానికీ జై' 'గురూజీకి జై' నంటూ పదిహేనుమంది గుండ్రంగా కూర్చొని సంఘం పాటలు పాడు తున్నారు. జనం రెండు నిమిషాల్లో వేలుగా వాళ్లని చుట్టేశారు. ఐదు నిమిషాలైనా కాలేదు. పోలీసు ఇనస్పెక్టరు, కానిస్టేబిల్సు, కలెక్టరు, డి.వై.ఎస్.సి, వాళ్ల దగ్గరికి వెళ్లారు. సంఘం వాళ్లు 'నిషేధం తియ్యమని' సత్యాగ్రహం చేస్తున్నారట. సంఘం వాళ్లయితే మీవాడు గూడా ఉంటాడని వెళ్లాను నేనక్కడికి. కాని అంతా ఓలానే బట్టలు ధరించి ఉండడంవల్ల గుర్తుపట్టలేక పోయాను. పోలీసువాళ్లు సంఘంవాళ్లని లేచి పొమ్మన్నారు. కాని వాళ్లు ఏమీ కదలలేదు. మీవాడి వయసు ఉంటుంది ఒక యువకుడికి. ముందుకు వచ్చి 'మేము కదలం' అని అన్నాడు. వెంటనే లాఠీఛార్జీ ప్రారంభమయింది. యువకులందరికీ గాయాలు తగిలాయి, నెత్తురు మడుగులు కట్టింది. కాని విచిత్రం! ఒక్కడూ కదలలేదు. తర్వాత అందరినీ లారీలో విసిరేసి వాళ్ల సామానులైనా తీసుకెళ్లనివ్వకుండా క్రిందపారేశారు. లారీ పోతూంటే జనంలోకి పోలీసులు సంఘం వాళ్ల సామానులు గిరవాటేస్తే నాకీ సంచి దొరికింది. ఇది చూడండి' అని సంచీ పార్వతమ్మగారికి ఇచ్చాడు. పార్వతమ్మగారు ఏమీ మాట్లాడలేకపోయింది! 'పాపం! ఈ సంఘం వాళ్లు ఇంకా ఏమి కష్టాలనుభవించాలో' అంది. ఆచార్యులుగారు సెలవు తీసుకున్నాడు, రాత్రి అంతా పడుకున్నాక పార్వతమ్మగారు దీపం పెద్దదిచేసి సంచీ విప్పి ఒక్కొక్క వస్తువునే చూస్తోంది. అప్రయత్నంగా ఆమె కళ్లు నీళ్లు గ్రమ్మాయి, వళ్లు వణికిపోయింది. ఆ సంచీలో రెండు ధోవతులూ, రెండు చొక్కాలూ ఉన్నాయి. వాటిలో ఒక ధోవతీ, చొక్కా తను 'వెంకు'కి విజయదశమి నాడు కట్టబెట్టినది. ధోవతి మడతలో ఒక చిన్న లేఖ ఉంది. అది తన కొడుకు వెంకు వ్రాసిందే. 'అమ్మా! సంక్రాంతి పండుగకైనా ఇంటికి వద్దామనుకున్నా కాని పరిస్థితులు మారినాయి. నేను అధికారుల ఆజ్ఞానుసారం సత్యాగ్రహం చేస్తున్నాను. రేపటి దళానికి నేనే ముందుండాలి. ఈ ఉత్తరాన్నైనా మీకు పంపగలనో లేనో...' అని ఉంది దానిలో. లేఖ చదువలేక పోయింది ఆమె. ఆచార్యులుగారు



ఆషాఢ గడియల్లోనే శుభవర్తమానం అందించింది. నిరాశపొందే సమాజానికి కాలం. నిషేధం తొలగిపోయిందన్నారు పెద్దలు. సుము హూర్తాన్న గౌరవించి ఆహ్వానించింది ఆ సతీమతల్లి పార్వతమ్మగారు. తన పట్టు నెగ్గిందనుకొంది. సులోచనాలు మరీ మరీ తుడుచుకొని పత్రిక చదివాడు దీక్షితులుగారు. సీతా, మారమ్మలు ఎగిరి గంతేశారు. ఆవాళ ఆ యింట్లో పెద్ద పండువ. 'సంఘ సభ్యులంతా విడుదలయ్యారు. పదిరోజులకి ఇంటికి వస్తున్నానని' ఉత్తరం వ్రాశాడు వెంకటేశ్వర్లు.

చెప్పినప్పటి నుంచీ తారాడుతున్న ఆవిడ అనుమానం దృఢపడింది. ఆ బట్టలు కన్నీటితో తడిసి పోతున్నాయి. సంచీ అటు త్రిప్పింది. పెద్ద నెత్తురు మరక ఉంది దానిపై. తన కొడుకు దృఢత్వానికీ, త్యాగానికీ మెచ్చుకొంది. ఆ ముహూర్తంలో తన కొడుకు నిజమైన మాతృసేవ చేస్తున్నాడని మురిసిపోయింది ఆమె.

వారంరోజులైన తర్వాత భర్తతో చెప్పి, వద్దంటున్నా వినక విజయవాడ ప్రయాణమైంది. ఆనాడు సంక్రాంతి పండుగ. విజయవాడకు చేరుకోగానే కొడుకు కోసం ఎక్కడ ఎక్కడ? అని వెతకడం మొదలుపెట్టింది ఆ తల్లి. మేజిస్ట్రేటుగారికి దరఖాస్తు పెట్టుకుంది. సబ్‌జైలులో ఉన్న తన కొడుకుని చూడనిమ్మని. కాని ఆయన అనుమతి ఇవ్వలేదు. ఆశ నిరాశ అయ్యింది. సాయంత్రం దాకా ఆ జైలు గోడల వద్ద ఇటూ అటూ తిరుగుతూ ఉంది. జైలుకు ఎదుటివారి మేడపైకెడితే ఖైదీలు కనబడతారని ఒకావిడ చెప్పింది. ఆ ఇంటివారిని బ్రతిమాలుకొని ఐదుగంటలకు ఆ డాబా ఎక్కింది.

ఎదురుగా ఉన్న జైలు ఆవరణ చక్కగా కనబడుతోంది. ఖైదీలను పోలీసులు వరుసగా వదులుతున్నారు. చేత్తో ఆకులు పట్టుకొని ఒక్కరొక్కరే స్వయంసేవకులు బయటకు వస్తున్నారు. వంటకాల దగ్గర కూచున్నారు. వెంకటేశ్వర్లు కూడా ఉన్నాడు. పార్వతమ్మ ఒక్కసారి ఆవైపు చూసి కళ్లుమూసుకొంది. మాసిన గుడ్డలు; తలకు పెద్దకట్టు, చేతిలో మూకుడు – సంక్రాతి పర్వదినాన ఆ రూపంలో ఉన్న తన ముద్దులకొడుకు వెంకుని చూడలేకపోయింది. 'అన్నం బాగా లేదు. పులుసులో పురుగులు' అన్నాడు వెంకు. కిరాతకుడు పోలీసు లాఠీతో అతన్ని ఒక దెబ్బవేసి, పక్కలో పొడిచాడు – 'అమ్మా! అంటూ పడిపోయాడు 'వెంకు'. పార్వతమ్మ చూడలేక డాబాపైననే కూలబడి పోయింది. మళ్లీ లేచి చూచేసరికి నలుగురు స్వయంసేవకులు వెంకుని ఎత్తుకొని జైలులోకి తీసుకెడుతూన్నట్లు గుర్తించింది. ఇంక అక్కడ ఉండలేకపోయింది. చంటిపిల్లవలె ఏడుస్తూ మేడ మెట్లు దిగిపోయింది. వెంటనే ఇంటికి బయలు దేరింది. సంక్రాంతి నాటి దృశ్యం ఆమెలో మార్పును తెచ్చింది. స్త్రీ రూపంలో జాలిపోయి కర్కశత ప్రవేశించింది. కొడుకు దీక్షకి కొనియాడుకొంది. ప్రభుత్వ దమననీతికి పండ్లు కొరికింది. ఇప్పుడామె మనస్సు గట్టిపడింది. ఒంట్లో దిగులులేదు. 'సత్యం జయించి తీరుతుందనే' దృఢవిశ్వాసంతో ఇల్లు చేరుకొంది. ఇంట్లో అడుగుపెట్టేసరికి తన పేరున, ఉత్తరం వచ్చిందని సీత చెప్పింది. ఉత్తరం చూసుకొంది. 'మీ కుమారుడు వెంకటేశ్వర్లు సత్యాగ్రహానికి వెళ్లాడు. సంఘ అధికారుల ఆదర్శాన్ని పాటిస్తూ అతడు తన విధిని నిర్వర్తించడానికి త్యాగదీక్షతో పురోగమిస్తున్నాడు' అని ఉంది ఆ లేఖలో. బహుశః ఎవరో సంఘ అధికారులే ఆ లేఖ వ్రాసి ఉంటారని తృప్తి పడింది పార్వతమ్మగారు.

**5**

శీతాకాలం వసంతానికి దారిచ్చి తప్పుకొంది. 'ఉగాది' గూడా దాటిపోయింది. పార్వతమ్మగారు 'సత్యం పొందే విజయాన్ని గుర్తించే ముహూర్తం' కోసం ఎదురు చూస్తోంది. వైశాఖం తన తీక్ష్ణమైన ఎండలతో గూడా ఆమెను వేధించలేకపోయింది. రోజులు నిమిషాలుగా గడవాలని కాంక్షిస్తోంది ఆమె. ఈ మధ్యన అనేక విషయాలు పత్రికల్లో చూచి భర్త ఆమెకు చెబుతూ ఉండేవాడు. 'ఇంక సంఘంపై నిషేధం తొలగించరట – ఇంక ఖైదీలుగా ఉన్న వాళ్లను విడిచిపెట్టరట – ఒకటేమిటి?' పత్రికలు తెగ ప్రకటిస్తున్నాయి. గ్రీష్మంవల్ల తపించిన భూదేవి మృగశిరా ప్రవేశానికి సుస్వాగతమిచ్చింది. ఎండిపోయిన మోళ్లు చిగిర్చాయి తొలివానకి. ఇంక వాన కురవదేమో అనిపించిన ఆ గ్రీష్మం అవమానాస్పదమమై పోయింది. ఆషాఢపు గోదావరి ఆహ్వానాల నందుకుంటూ మహాప్రవాహంలా బయలుదేరింది. ఆ మహానదిని చూసి ఈ గ్రీష్మంలో ఈ ప్రవాహం ఏ కొండల్లో దాగి వుందా? అని విస్మయపడ్డారు ప్రజలు'. ఏ ఏడాదికన్నా ఈ యేడు గోదావరి శోభాయమానంగా ఉంది.

ఆషాఢ గడియల్లోనే శుభవర్తమానం అందించింది. నిరాశపొందే సమాజానికి కాలం. నిషేధం తొలగిపోయిందన్నారు పెద్దలు. సుము హూర్తాన్న గౌరవించి ఆహ్వానించింది ఆ సతీమతల్లి పార్వతమ్మగారు. తన పట్టు నెగ్గిందనుకొంది. సులోచనాలు మరీ మరీ తుడుచుకొని పత్రిక చదివాడు దీక్షితులుగారు. సీతా, మారమ్మలు ఎగిరి గంతేశారు. ఆవాళ ఆ యింట్లో పెద్ద పండువ. 'సంఘ సభ్యులంతా విడుదలయ్యారు. పదిరోజులకి ఇంటికి వస్తున్నానని' ఉత్తరం వ్రాశాడు వెంకటేశ్వర్లు. శ్రావణ పూర్ణిమకి అన్నయ్యకి రాఖీకడతానని పాట పాడింది సీత. ఇంట్లో అంతా నవ్వుకొన్నారు అది చూసి.

కాని అనుకొన్నట్లు అన్నయ్య ఇంటికి రాకపోతే సీత ఆరాటపడింది. 'ఏమే అమ్మా అన్నయ్యరాడూ?' అంది. 'వస్తాడమ్మా! సంఘం అంటే మాటలా? పెద్దలు అనుమతించాలి. రావాలి.' అంది తల్లి. శ్రావణపూర్ణిమ వెళ్లిపోయింది. విఘ్నేశ్వరుడు చవితి గూడ వెళ్లింది. మళ్లీ ఉత్తరం వచ్చింది వెంకటేశ్వర్లు దగ్గర నుంచి 'విజయదశమికి తప్పకవస్తా'నని వ్రాశాడు.

విజయదశమి, దీక్షితులుగారింటికి విజయం జేసింది. ఇంట్లో అంతా వెంకుకోసం ఎదురు చూస్తున్నారు. హారతులు, పూలహారాలు సిద్ధం చేశారు. ఉదయం తొమ్మిది గంటలకు వెంకటేశ్వర్లు ఇంటికి వచ్చాడు. గుమ్మంలో అడుగుపెట్టగానే తండ్రి కొడుకుని కౌగలించుకొని కుంకుమబొట్టు పెట్టాడు. సీత హారతిచ్చింది పాటపాడుతూ. మారమ్మ మెడలో తెల్లగన్నేరుపూదండ ఉంచింది అన్నగారికి. తల్లి అక్షతలు చల్లి అక్కున చేర్చుకొని కొడుకుని గృహంలోకి తీసుకువెళ్లింది. సరిగా ఇది మూడో విజయదశమి ఆ ఇంటిలో జరిగిన ఈ కథకి. మొదటి విజయదశమికి వెంకటేశ్వర్లు ప్రచారానికి వెళ్లాడు. రెండో విజయదశమికి అజ్ఞాతవాసంలో ఉన్న అర్జునుడు వలె తల్లిదండ్రులను కలుసుకొన్నాడు. ఇది మూడోదశమి. దేశంలో సంఘం విజయయాత్ర చేస్తూంటే విజయుడై వెంకటేశ్వర్లు తల్లిదండ్రులను కలుసుకొన్నాడు. రామారమంతా ఈ కథే మారుమ్రోగుతోందీనాడు. సంఘం కథ, వెంకటేశ్వర్లు విశేషం. మంచివాళ్లు వెంకటేశ్వర్లు వీధిని వెడుతుంటే నవ్వుకుని, కళ్లు పెద్దవి చేసుకొని చూస్తున్నారు. కన్నెపడుచులు ఏ పిల్ల మల్లెపూల పూజ చేస్తోందో ఈతణ్ని పొందడానికి అనుకొని నవ్వుకొంటున్నారు. సరే– కిట్టనివాళ్లకిది కీడు. వెంకటేశ్వర్లుని చూడగానే సహించలేక వెంటనే తలుపులు మూసుకొని గుడ్లలో నిప్పులు పోసుకుంటున్నారు. ఇంతకీ ఇదంతా విజయదశమి చలవ. విజయదశమినాడు బయలుదేరి కష్టాలను జయించి విజయం పొందాడు వెంకటేశ్వర్లు. దేశానికీ, ఇంటికీ కీర్తి తెచ్చాడు.

**జాగృతి, 1.10.1949**


వచ్చేవారం కథ..

**తరంతరం నిరంతరం**

– జీఎస్ లక్ష్మి



‘పుస్తకం హస్త భూషణం’ అంటూ పుస్తకం చదవని వారిని ఎగతాళి చేసినా, నిజంగా పుస్తకం అనేది చేతికి ఆభరణమే! పుస్తకం ఒక సాగరం లాంటిది… మనకు తెలిసిన విషయాలు, మన అనుభూతులను ఎన్నింటినో, జీవితాలు ఎన్నింటినో మనకు కొత్తగా పరిచయం చేస్తుంది. పుస్తకంలోని పాత్రలతో మనం మమేకమై, కొత్త ప్రపంచంలో విహరిస్తూ, కొత్త ప్రేరణలను పొందేలా చేస్తుంది. ఆ పాత్రల ద్వారా మనం ఎలా ఉండవచ్చో, ఎలా ఉండకూడదో అంతర్గత స్రవంతిగా బోధిస్తుంది. ఒక మంచి స్నేహితుడిని, సహ ప్రయాణీకుడినీ సంపాదించి పెడుతుంది. ‘చదవడం మనందరినీ శరణార్థులను చేస్తుంది. ముఖ్యంగా, మనల్ని మనింటి నుంచి బయలుదేరతీసి, ప్రతి చోటా మనకు ఒక ఇంటిని వెతికి పెడుతుంది,’ అన్న జీన్ రైస్ మాటలు నిజం కాదూ? అలాగే, ‘చదవడాన్ని నేర్చుకోవడం అగ్నిని వెలిగించడం వంటిది; చదివే ప్రతి అక్షరం అగ్ని కణమే’ అని విక్టర్ హ్యూగో అన్నా అందులో వాస్తవాన్ని కాదనలేం.



# జ్ఞాన కౌము

ముద్రణా యంత్రం ప్రారంభమైన తర్వాత పుస్తక ప్రచురణ విస్తృతం కావడంతో సైన్సు నుంచి సాహిత్యం వరకూ పలు పుస్తకాలు సామాన్యులకు కూడా అందుబాటులోకి వచ్చాయి. వీటన్నింటినీ ఒకచోట కూర్చిపెట్టి ప్రదర్శించడం ద్వారా తెలియని వారికి కూడా తెలిసేలా పుస్తక ప్రదర్శనలు ప్రారంభ మయ్యాయి. భారత్‌కు సంబంధించిన ముఖ్య విషయం ఏమిటంటే, స్వాతంత్ర్య సమర కాలంలో భారత్‌లోనే తొలిసారి కలకత్తాలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన ఉద్దేశ్యం ప్రజలకు భారతీయ సాహిత్యాన్ని పరిచయం చేసి వారిలో స్వాతంత్ర్యం కోసం పోరాడేలా ఉత్తేజితం చేయడమే.

దేశంలోనే తొలిసారి నిర్వహించిన ఈ పుస్తక ప్రదర్శన రబీంద్రనాథ్ ఠాగూర్, లాలా లజపతి రాయ్, గురుదాస్ బెనర్జీ, బిపిన్ చంద్రపాల్, సతీష్ ముఖర్జీ, డా॥ నీల్ రతన్ సర్కార్, రషబిహారీ ఘోష్, చిత్తరంజన్ దాస్, అరబింద ఘోష్ వంటి అనేకమంది పెద్దల, దేశభక్తుల కనుసన్నల్లో జరిగింది. నాడు ఆ ప్రదర్శనలో పాల్గొని నేటికీ కొనసాగుతున్న ప్రచురణకర్తల్లో బెనరాస్‌కు చెందిన బనార్సీదాస్ పబ్లిషర్స్, కొలకత్తాకు చెందిన బసుమతి ఉన్నాయి. నేటికీ కొనసాగుతున్న కొలకత్తాలో ఈ పుస్తకాల పండుగ సందర్శించినవారి సంఖ్య పరంగా చూసి నప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద పుస్తక ప్రదర్శన.

ఆధునిక కాలంలో కంప్యూటర్లు, కిండిల్ వంటి చదివే యంత్రాలు వచ్చినప్పటికీ పుస్తకానికి ఉన్న ఆకర్షణ పుస్తకానిదే. అందుకే, ఎక్కడ పుస్తక ప్రదర్శన జరిగినా, అది కిటకిటలాడుతుంటుంది. ఆంగ్లం సహా పలు భారతీయ భాషలలో మంచి సాహిత్యాన్ని ముద్రించి, సరసమైన ధరల్లో ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు, పుస్తక ప్రదర్శనలు, ప్రజలు పుస్తకాలు చదివేలా ప్రేరణ కలిగించే సెమినార్లను నిర్వహించేందుకు 1957లో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని ఉన్నత విద్యా విభాగం, నేషనల్ బుక్ ట్రస్టును ఏర్పాటు చేసింది. విద్యాశాఖలో పాతుకుపోయిన అనేకమంది వామపక్షవాదుల కారణంగా ఎన్‌బిటి ప్రభావితం అయినప్పటికీ, కొన్ని మంచి పుస్తకాలను కూడా అది ముద్రించిందన్నది వాస్తవం.



కలకత్తాలో ప్రారంభమైన ఈ పుస్తక ప్రదర్శనల సంస్కృతి నేడు దేశవ్యాప్తం అయ్యి, జాతీయ, అంతర్జాతీయ పుస్తక ప్రదర్శనలు నిర్వహించే స్థాయికి ఎదిగింది. మన దేశంలో దేశ రాజధాని ఢిల్లీ సహా దాదాపు అన్ని ప్రధాన నగరాలలోనూ పుస్తక ప్రదర్శనలు ఇప్పుడు జరుగుతున్నాయి. ఇందులో బాల సాహిత్యం నుంచి ఆధ్యాత్మిక గ్రంథాలు, ఆత్మకథల వరకూ అనేక స్రవంతుల పుస్తకాలు లభ్యమవుతాయి. అందుకే ఇది పుస్తకాలను ప్రేమించే పిల్లలకీ, పెద్దలకీ కూడా పెద్ద పండుగే. ప్రతి ఏడాదీ, ఎన్బీటీ పుస్తక ప్రదర్శనలకు ఒక ఇతివృత్తాన్ని ఎంపిక చేస్తుంది. ఈ ఏడాది, అంటే 2024 పుస్తకాల పండుగ ఇతివృత్తం, ‘బహుభాషీ భారత్ – ఏక్ జీవంత్ పరం పర’ (బహు భాషల భారత్ –ఒక సజీవ పరంపర).

## ఉత్తర భారతదేశంలో…

### ఢిల్లీ పుస్తక ప్రదర్శన

దేశ రాజధానిలో రెండు రకాల ప్రధాన పుస్తక ప్రదర్శనలు జరుగుతుంటాయి. ఢిల్లీ బుక్ ఫెయిర్ అన్నదానిని ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ (ఐటిపిఒ) నిర్వహిస్తుంది. అయితే, ఇది నిర్దిష్ట నెలలో నిర్దిష్ట తేదీలలో జరగదు, కానీ ప్రతి ఏడాదీ జరుగుతుంది. ఈ ప్రదర్శనకు కూడా లక్షలమంది సందర్శకులు వస్తుంటారు.

మరొక ప్రధాన పుస్తకాల పండుగ ఎన్‌బీటీ రెండేళ్లకొకసారి నిర్వహించే ‘న్యూఢిల్లీ వరల్డ్ బుక్ ఫెయిర్.’ సుమారు రెండున్నర దశాబ్దాలుగా జరుగు తున్న ఈ ప్రదర్శన ఆఫ్రికా– ఆసియా ప్రాంతాలలో అతిపెద్ద పుస్తక ప్రదర్శన కావడమే కాదు, భారతీయ ప్రచురణకర్తలతో పాటు విదేశీ ప్రచురణకర్తలను ఆకర్షిస్తుంది.

### జైపూర్‌లో

ఈ పుస్తక ప్రదర్శనను దైనిక్ భాస్కర్ పత్రిక నిర్వహిస్తుంది. అయితే, ఇది కూడా ఒకే చోట, ఒకే తేదీలలో జరుగదు, ప్రతి ఏడాదీ దైనిక్ భాస్కర్ బుక్ ఫెర్ ప్రదర్శనా స్థలి మారుతుంటుంది. కేవలం జైపూర్‌లోనే కాక ఉత్తర, మధ్య భారతంలో దైనిక్ భాస్కర్ పుస్తక ప్రదర్శనలు నిర్వహిస్తుంటుంది.

### నోయిడా

ప్రతి ఏడాదీ నోయిడాలో పుస్తక, స్టేషనరీ ప్రదర్శన జరుగుతోంది. ఉదిచి, ట్రేడ్ఎక్స్‌పో ఇండియా కలిసి నిర్వహించే ఈ వార్షిక ప్రదర్శనను



# దిలో పుస్తకాల పండుగ

ఎడ్యుఫీస్టాతో కలిసి నిర్వహిస్తుంటారు. ఈ విద్యా ప్రదర్శనను భారీ సంఖ్యలో విద్యార్థులు సందర్శి స్తుంటారు.

## దక్షిణ భారతదేశంలో...

### మద్రాస్ పుస్తక ప్రదర్శన

దక్షిణ భారత పుస్తక విక్రేతలు, ప్రచురణ కర్తలు సంయుక్తంగా ప్రతి ఏడాదీ ఈ ప్రదర్శనను నిర్వహిస్తారు. దాదాపు పది రోజుల పాటు సాగే ఈ ప్రదర్శనను సాధారణంగా డిసెంబర్ – జనవరి మధ్య నిర్వహిస్తారు. నగరంలో ప్రతి ఏడాదీ జరిగే అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక కార్యక్రమాలలో ఒకటి ఇది. కొద్ది కాలంలోనే ఈ ప్రదర్శనలు ప్రారంభమై ఐదు దశాబ్దాలు కానుంది.

### హైదరాబాద్ పుస్తక ప్రదర్శన

ప్రతి ఏడాదీ డిసెంబర్ నెలలో జరిగే హైదరాబాద్ పుస్తక ప్రదర్శన ప్రారంభమైనప్పటి నుంచీ కిటకిటలాడుతూనే ఉంటుంది. దేశం నలుమూలల నుంచీ వచ్చిన ప్రచురణకర్తలు పిల్లల నుంచి ఆధ్యాత్మికం వరకూ అన్ని రకాల సాహిత్యాన్ని ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన ప్రారంభమై కూడా దాదాపు ఐదు దశాబ్దాలు పూర్తికానుంది. పుస్తక ప్రదర్శనతో పాటుగా రకరకాల సాహితీ కార్యక్రమాలను, సాంస్కృతిక కార్యక్రమాలను ఇక్కడ నిర్వహించడం ఒక ఆకర్షణ.

### విజయవాడ

విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ (విబిఎఫ్ఎస్) 1989 నుంచి నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) పంథాలోనే పుస్తకాల పండుగలను నిర్వహిస్తోంది. కేవలం పుస్తకాలను ప్రదర్శించడమే కాక ప్రజలలో చైతన్యం తెచ్చి, వారిని ఆకర్షించేందుకు 'వాక్ ఫర్ బుక్స్', ప్రముఖ తెలుగు రచయితల శత జయంతి ఉత్సవాలు, విద్యార్థులకు పోటీల వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఎంట్రీ టిక్కెట్టు ఉండదు. విజయవాడ బుక్ ఫెస్టివల్‌ను ప్రతి ఏడాదీ జనవరి 1–11వరకు నిర్వహిస్తారు.

### విశాఖపట్నం

విశాలాంధ్ర బుక్ ఫెస్టివల్ పేరుతో పుస్తక పఠనాన్ని ప్రోత్సహించేందుకు పుస్తక ప్రదర్శన ప్రతి ఏడాదీ జరుగుతోంది. పిల్లల సాహిత్యం నుంచి ఆత్మకథలు, గీతా ప్రెస్ సహా పలు సంస్థలు ప్రచురించే ఆధ్యాత్మిక పుస్తకాలు ఇక్కడ అందుబాటులో ఉంటాయి. ఈ ఏడాది నవంబర్‌లో జరిగిన ఈ పుస్తక ప్రదర్శనలో సుమారు 50 ప్రచురణ సంస్థలు ఏడువేల రకాల తెలుగు, ఆంగ్ల పుస్తకాలను ప్రదర్శనకు ఉంచాయి. ప్రతిరోజూ దాదాపు 70వేల రూపాయల విలువైన పుస్తకాలు అమ్ముడుపోయాయని నిర్వాహకులు తెలిపారు.

### బెంగళూరు బుక్ ఫెయిర్

బెంగళూరు పుస్తక విక్రేతలు, ప్రచురణకర్తల సంఘం సుమారు 2004లో ఈ ప్రదర్శనను ప్రారంభించారు. ప్రతి ఏడాదీ నవంబర్‌లో నిర్వహించే ఈ పుస్తక ప్రదర్శన దేశంలో జరిగే ప్రదర్శనలలో రెండవ అతిపెద్దది. లక్షలాది మంది పుస్తక ప్రియులు ఈ ప్రదర్శనకు హాజరవుతుంటారు. కోట్ల రూపాయలలో వ్యాపారం జరుగుతుంది.

### కొచ్చి

కొచ్చి అంతర్జాతీయ పుస్తక వేడుక పేరుతో కొచ్చిలోని అంతర్‌రాష్ట్ర పుస్తకోత్సవ సమితి కొచ్చిలో నిర్వహిస్తుంది. తాము ప్రచురణ కర్తలకు, విక్రేతలకు కాక పుస్తక ప్రేమికులకు ప్రాధాన్యతనిస్తామని వారంటారు. సాధారణంగా డిసెంబర్‌లో జరిగే ఈ ప్రదర్శనలో అనేక సాహితీ కార్యక్రమాలను కూడా వారు ఏర్పాటు చేస్తుంటారు.

### తిరువనంతపురం

దేశంలోనే పుస్తకాల కోసం అత్యధికంగా ఖర్చు చేసే నగరం తిరువనంతపురం అని ఒక ప్రముఖ సంస్థ సర్వే పేర్కొంటుంది. వారు దాదాపు ఆరు వందల రూపాయలను పుస్తకాల కోసం ఖర్చు చేస్తుంటారు. అందుకే, కేరళ ప్రభుత్వ సాంస్కృతిక విభాగం 'తిరువనంతపురం బుక్ ఫెయిర్'ను నిర్వహిస్తుంటుంది. గ్రాండ్ కేరళ షాపింగ్ ఫెస్టివల్‌లో భాగంగా నిర్వహించే ఈ ప్రదర్శనలో పిల్లల సాహిత్య రచయితలు, ప్రచురణకర్తలకు వర్క్‌షాప్‌లను కూడా నిర్వహిస్తుంటారు.

## పశ్చిమ భారతదేశం

### ముంబై

ముంబై ఇంటర్నేషనల్ బుక్ ఫెయిర్ (ఎంఐబిఎఫ్)ను గుడ్ గవర్నెన్స్ ఇండియా ఫౌండేషన్ ప్రతి ఏడాదీ జనవరిలో బాంద్రా– కుర్లా కాంప్లెక్స్‌లో నిర్వహిస్తోంది. అక్షరాస్యతను, చదివే అలవాటును ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించే ఈ ప్రదర్శనలో పిల్లల సాహిత్యంతో పాటుగా పలు రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయి.

### పూణె

పూణె బుక్ ఫెయిర్ (పిబిఎఫ్)ను మహారాష్ట్ర సాహిత్య పరిషద్ ఐదు రోజుల పాటు ప్రతి ఏడాదీ నిర్వహిస్తుంటుంది. దాదాపు 2001లో ప్రారంభమైన ఈ ప్రదర్శన ప్రతి ఏడాదీ జరుగుతుంటుంది. అయితే, తేదీలు, ప్రదేశం మారుతుంటాయి. ఈ ప్రదర్శనకు కూడా పెద్ద ఎత్తున ప్రజలు వస్తుంటారు.

### కొలకత్తా

దేశంలోనే అతిపెద్ద పుస్తక ప్రదర్శనలలో కొల్‌కత్తా బుక్‌ఫెయిర్ ఒకటి. ఈ ప్రదర్శనలో అనేక విదేశీ ప్రచురణకర్తలు కూడా పాలుపంచుకుంటాయి. ప్రతి ఏడాదీ, ఏదో ఒక దేశపు సాహిత్యానికి అంకితమైన ఇతివృత్తంతో జరుగుతుంది. రచయితలకు జీవితకాలపు విజయాలకు, మంచి రచయితలకు అవార్డులు కూడా ఇక్కడ ప్రదానం చేస్తుంటారు. 2011లో రబీంద్రనాథ్ ఠాగూర్ 150వ జయంతిని పురస్కరించుకొని ఎంట్రీ ఫీజు లేకుండా ప్రదర్శనను నిర్వహించారు.

– జాగృతి డెస్క్

'వివాదస్థలంలో ఉన్న విగ్రహాలు, ఆలయం ఈ దేశంలో ముస్లిం పాలన ప్రారంభమవక ముందు నుంచి అదే స్థలంలో పూజలు అందుకుంటున్నాయి. ముస్లింలు ఈ దేశంలో అడుగు పెట్టక ముందు నుంచి హిందువులు ఆ స్థలాన్ని తమ ధార్మిక కార్యక్రమానికి వినియోగించుకుంటున్నారు. హక్కు ఎవరిది అన్న ప్రశ్నకు ముందు నుంచి ఉన్న హిందువులదే అన్నదే జవాబు. మసీదు యాజమాన్యం తమకు (ప్రభుత్వం) అనుమతించింది అన్న ప్లయింటిఫ్ వాదన కూడా సరికాదు. ఎందుకంటే ప్రభుత్వం గతంలో ఇచ్చిన అధికారిక ప్రకటనలో కూడా వివాద స్థలం గతంలో ఏనాడూ ఎవరూ అధికారికంగా వక్ఫ్‌కు రాసి ఇచ్చినట్లుగా గాని, ప్రభుత్వం స్టాంపింగ్ చేసి వక్ఫ్ ఆస్తిగా ప్రకటించి నట్లుగా కానీ లేదు. ఇస్లాం మతానికి, అల్లాకు వివాద స్థలం మీద ఏ విధమైన యాజమాన్య హక్కులు లేవు. ... ఆ కారణంగా హక్కుల అతిక్రమణ జరిగిందని చెప్పే అధికారం కూడా లేదు. ఇంకా చెప్పాలంటే మసీదు నిర్మించే నాటికి ముస్లింలకు కాని, ఔరంగ జేబుకు కాని వివాదస్థలంలో నాటికి ఉన్న విశ్వేశ్వర మందిరం మీద హక్కులు లేవు. దౌర్జన్యంగా పరమత ద్వేషంతో ఆలయాన్ని విధ్వంసం చేయించాడు ఔరంగజేబు. అలాంటి నేపథ్యంలో ఆ వివాద స్థలంలో నిర్మించిన మసీదుకి నిజమైన ఇస్లాం స్ఫూర్తిఎలా లభిస్తుంది? ఇది వారికి ఎలా సొంతం అవుతుంది?'

జిల్లా కలెక్టర్ వెరెండ్.(పే 126)

'ముస్లింల కోణం నుంచి చూస్తే ఇస్లాం ప్రకారం వివాదంలోని స్థలాలకు అంత ప్రాముఖ్యత లేదని చెప్పాలి. వారి పోరాటం ఈద్గా గురించే. ప్రత్యేక ప్రదేశాల ప్రాముఖ్యత గురించి కాదు. సాటి మతం మీద ఆధిపత్యం చాటుకునే ప్రయత్నమే కనబడుతోంది.'

(డిసెంబర్ 30,1809, మేజిస్ట్రేట్ వాట్సన్ లేఖలోని అంశం:పే 108.)

'ఇస్లాం మతం అన్యుల స్థలంలో వారి అనుమతి లేకుండా ప్రార్థన చేయడం నిషేధించింది. అందునా వేరే మతం దైవంగా ఆరాధించే శ్రీ విశ్వేశ్వరుడి మందిరానికి చెందిన స్థలాన్ని ఆక్రమించుకుని మసీదు నిర్మించడాన్ని ఇస్లాం పూర్తిగా వ్యతిరేకిస్తుంది.' (అక్టోబర్ 15,1991న వారణాసి సివిల్ కోర్టులో దాఖలు చేసిన 991 సూట్ నం.610లో.పే 171)


'శివా నీ నిరీక్షణలో: కాశీ గ్యానవాపి: సత్యాన్వేషణ' పుస్తకం నుంచి తీసుకున్న ఉల్లేఖనలివి. పురాతన హిందూ మందిరం నడుమ నంది శిల్పంతో ముఖపత్రాన్ని అలంకరించారు. ఈ నిరీక్షణ ఆ నందిదే. తనకెదురుగా ఒకనాడు ఉన్న విశ్వేశ్వరుడు మళ్లీ అక్కడే ప్రత్యక్షం కావాలన్నది ఆ నంది ఉగ్ర కామన. చరిత్రకారుడు డాక్టర్ విక్రమ్ సంపత్ రాసిన ఈ పుస్తకాన్ని గుంటూరు కుమారలక్ష్మణశాస్త్రి తెనిగించారు.

ఇస్లాం నిషేధించిన అంశాలకి ఇస్లామిస్టులు భక్తిప్రపత్తులతో దూరంగా ఉండాలని లేదు. ఉండరు, ఉండలేదు. అవతలి మతాన్ని కాలరాసే 'పవిత్ర యుద్ధం' లో సొంత మత సూత్రాలకీ మన్నన ఉండదు. ఏ విలువ వారి లెక్కలోకి రాదు. భారత దేశంలో జరిగిన హిందూ ఆలయాల విధ్వంసం యావత్తు ఇదే ధోరణిలో సాగింది. అందుకు కాశీ విశ్వేశ్వర ఆలయ ధ్వంసం కూడా తిరుగులేని ఉదాహరణ. పై ఉల్లేఖనలు అదే ఘోషిస్తున్నాయి. కాశీ (దీపనగరం), వారణాసి (వరుణ–అసి నదుల మధ్య స్థలి), బెనారస్, (వారణాసికి భ్రష్టరూపం), అవిముక్త , ఆనందననం, రుద్రవాస, మహా శ్మశాన అని ఆ గంగాతీర తీర్థానికి పేర్లు. అక్కడ ప్రతి శిల శివరూపమే (కంకర్ కంకర్ మే శంకర్). వాటిలో 14 ప్రధాన శివలింగాలు. ఓంకారేశ్వరుడు, త్రిలోచనుడు, మహాదేవుడు, కృత్తి విశ్వేశ్వరుడు, రత్నేశ్వరుడు, చంద్రేశ్వరుడు, కేదారేశ్వరుడు, ధర్వేశ్వరుడు, వీరేశ్వరుడు, విశ్వేశ్వరుడు, కామేశ్వరుడు, విశ్వకర్మేశ్వరుడు, మణికర్ణికేశ్వరుడు, అవిముక్త్వేశ్వరుడు అంటూ ఆరాధిస్తారు. ఇంతటి ఆరాధ్యమూర్తి తరువాత ముస్లింలు నోళ్లూ కాళ్లూ కడుక్కునే నీటితొట్టెలో రాయిగా మిగిలిపోయాడు.

పురాణాల ప్రకారం ఒక శాపం వల్ల శివుడు కాశీని వీడాడు. తరువాత ముస్లిం పాలకులు ఆయనను శాశ్వతంగా రాకుండా చేసే ప్రయత్నం చేశారు. ప్రపంచ ప్రఖ్యాత విశ్వేశ్వర ఆలయం సగం కూల్చి అందులో గ్యానవాపి మసీదును చొప్పించారు. హిందువులను దారుణంగా అవమానిస్తూ, తమ విజయంగా భావిస్తున్న ముస్లింలు ఈ పనిని ఇస్లాం నిబంధనలకు గౌరవం చేకూర్చే విధంగా చేయ లేదన్నది నిజం. ఇస్లాంకు విరుద్ధంగా చేశారు. అలా తమ మతాన్ని తామే ముస్లింలు కాశీలో ఎలా గంగలో కలిపేశారో వివరించే గ్రంథమే ఇది.

దేశంలో, ప్రధానంగా ఉత్తర భారతదేశంలో ప్రతి పెద్ద మసీదు హిందూ దేవాలయాన్ని కూల్చి కట్టినదేనన్న వాదన రోజురోజుకీ బలపడుతున్న సమయంలో ఒక దుమారం రేపడానికి రాసిన పుస్తకమైతే కాదిది. తపస్సులా జరిగిన పరిశోధనకు ఫలశ్రుతే ఇందులోని ప్రతి వాక్యం. హిందువుల వాదన ఉంది, నిజానికి అది ఆక్రోశం. ముస్లింల దబాయింపు, ఉన్మాదం ఉన్నాయి. గోడ మీద పిల్లి సిగ్గుపడే తీరులో బ్రిటిష్ జాతి నెరపిన మధ్యవర్తిత్వం ఉంది. అయినా కాశీ ఆధ్యాత్మిక ఔన్నత్యం, చారిత్రక

# మనది పరాజితుల చరిత్రా?!




బ్రేవ్ హార్ట్స్ ఆఫ్ భారత్,
చరిత్ర ప్రముఖుల గాథలు
పేజీలు 260 వెల రూ 280/–

మనది పరాజితుల దేశమా? లేకపోతే గెలుపు అన్నది ఎరుగని, ప్రతిఘటనలు చేతకాని దేశమా? ఈ ప్రశ్నలు వేసుకున్న ప్రముఖ చరిత్రకారుడు విక్రమ్ సంపత్ వెలువరించిన పుస్తకమే 'బ్రేవ్ హార్ట్స్ ఆఫ్ భారత్'. అనువాదం గుంటూరు లక్ష్మణశాస్త్రి. ఇది చరిత్రను పునర్ నిర్మించుకోవాలన్న ప్రయోజనకరమైన వాదాన్ని సమర్థిస్తూ వచ్చిన రచన. మన దేశ చరిత్ర రచన ఆంగ్లేయుల చేతిలో, కాంగ్రెస్ చేతిలో, అంతిమంగా మార్క్సిస్టు చరిత్రకారుల కలాలతో వక్రంగా తయారైంది. ఆ లోటును భర్తీ చేసుకోవడానికి చేయవలసిన పని పునర్ నిర్మించుకోవడం. ఇన్ని వందల ఏళ్ల విదేశీ పాలకుల పాలనలో ఏనాడూ ఒక భారతీయ సమాజం తిరగబడినట్టు మనం చరిత్ర పుస్తకాలలో, మరీ ముఖ్యంగా పాఠ్య పుస్తకాలలో చూడం. కానీ అది తప్పు. దానిని నిరూపించే ప్రయత్నం ఇటీవల ప్రారంభమైంది. ఆ క్రమంలో వచ్చినదే ఈ పుస్తకం కూడా.

అయితే తన ఉద్దేశం చరిత్రను తుడిచి వేయమని చెప్పడం కాదని, మనకి అనుకూలంకాని చరిత్రను పరిహరించమని కాదని రచయిత చెప్పుకున్నారు. చరిత్ర అంటే మంచి, చెడు రెండూ ఉంటాయి. విజయం, పరాజయం రెండూ ఉంటాయి. రెండింటిని సమంగా ఆదరించాలి. నమోదు చేసుకునే


జాగృతి డెస్క్

# విశ్వేశ్వరుడి రాక కోసం...

ప్రాధాన్యం, రెండు వర్గాల ఘర్షణ ఒకదానిని ఒకటి అధిగమించకుండా రచనను సాగించారు రచయిత. ఇన్ని ఉన్నా న్యాయం ఎవరి పక్షాన ఉండాలో తేల్చడం కష్టమేమీ కాదు. ఈ జాతికి ఆరాధ్య చరిత్ర పురుషుడు రాముడిని పునఃప్రతిష్ఠించుకోవడానికి ఐదు వందల ఏళ్ల పోరాటం సాగింది. భారతదేశంలో పుట్టిన ప్రతి హిందువు ఒక్కసారైన దర్శించాలనుకునే కాశీ విశ్వేశ్వరుడిని ఆయన వెలసిన అసలు స్థలంలో ప్రతిష్ఠించడానికి ఎన్నేళ్లు కావాలి? ఎన్నాళ్లు నిరీక్షించాలి? ఇదే రచయిత ప్రశ్న. 11వ శతాబ్దంలో హిందూ ధర్మం మీద జరిగిన దాడుల సమయంలో చనిపోయిన వారిని భక్తితో కొలుస్తున్న వారు ముస్లింలలో ఉన్నారు. ఇంతకాలం స్తబ్దుగా ఉండి ఇప్పుడు గ్యానవాపి మాదేనని చెప్పడం మతోన్మాద మని తీర్మానించే హిందువులు సెక్యులరిస్టులు, ఉదారవాదుల పేరుతో ఉన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న సంఘర్షణ ఇది.

అయోధ్య వివాదంపై న్యాయ పోరాటం సాధించిన విజయం నేపథ్యంలో హిందువులకు ఆ పంథాయే సరైనదిగా తోచింది. అందుకే దేశంలోని పలు వివాదాస్పద స్థలాల కోసం న్యాయ పోరాటాన్నే ఆశ్రయించారు. సంపత్ రచనకు బీజం ఆ నేపథ్యమే. దాదాపు 110 దేవాలయాల మీద హక్కు కోసం న్యాయ పోరాటం చేస్తున్న విష్ణుశంకర్ జైన్‌ను పుదుచ్చేరిలో సంపత్ కలుసుకోవడమే ఇందుకు నాంది. ప్రకాశదాయని కాశీ, చారిత్రక నేపథ్యం, ఒకే శివుడు–అనేక లింగాలు, కదిలిన తేనెతుట్టె, మొదలైన న్యాయపోరాటం, దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, మరింత తీవ్రంగా, నీ నిరీక్షణలో అన్న ఎనిమిది అధ్యాయాలలో విషయం ఉంది.

కాశీ మీద మొదటి దాడి (1033) నుంచి ప్రస్తుతం జరుగుతున్న పోరాటం వరకు రక్తపాతాన్ని, న్యాయపోరాటాన్ని, విదేశీయుల వెన్నుపోట్లని ఈ 342 పేజీల పుస్తకంలో పొందు పరిచారు రచయిత. 1194లో కుతుబుద్దీన్ ఐబక్, ఆపై రజియా సుల్తానా, జౌన్‌పూర్‌కు చెందిన షర్కీ వంశం, 1494–96 మధ్య సికిందర్ లోడీ ప్రతి ఒక్కరు కాశీని కాటు వేసినవారే. తరువాత మొగలులు. ఆఖరి దెబ్బ ఔరంగజేబుదే. వీరంతా హిందువుల అరణ్యరోదల నడుమ వందలాది ఆలయాలను వారి కళ్ల ముందే శిథిలాలుగా మార్చేశారు. మరొక ప్రధాన అంశం– కాశీ విధ్వంసం కాకుండా హిందువులు చూపిన ప్రతిఘటన మొదటిసారి ఇందులో చదువుతాం. వీటి వెనుక చారిత్రక ఆధారాల విషయంలో రాజీ కనిపించదు. పురాణాలలో కాశీ ప్రస్తావనలు, కాశీ వాసులు రాసినవి, కాశీ గురించి రాసినవి అనేక పుస్తకాలు, బ్రిటిష్ వారు, విదేశీ యాత్రికులు రాసి పెట్టిన వివరాలు ఇందులో కోకొల్లలుగా కనిపిస్తాయి. కాశీ రహస్యం (బ్రహ్మ వైవర్త పురాణానికి వ్యాఖ్య), కాశీఖండం (1440లో శ్రీనాథుడు అనువదించాడు), గురుచరిత్ర, దత్త మీమాంస, పరుశురామ ప్రకర్ష, రసమంజరీ పరిమళం, సిద్ధాంత కౌముది, ప్రయోగరత్న, త్రిస్థలీ సేతు వంటి ప్రస్తావన కనిపిస్తుంది.




శివా నీ నిరీక్షణలో, విక్రమ్ సంపత్
పేజీలు 342, వెల రూ. 499/–

కాశీ మూడుసార్లు పూర్తిగా నేలమట్టమై మళ్లీ తలెత్తుకుంది. ఈ మధ్యలో ఎన్ని వేల సార్లు హిందువుల గుండెలు గాయపడినాయో చెప్పడం కష్టమే. ఈ పుస్తకం చదవడం అంటే గంగతో సమంగా ముస్లింలు పారించిన హిందువుల కంటి కన్నీటి వాగును వీక్షించడం. అదే సమయంలో వారి పోరాట పటిమను కూడా చూడడం. ఎన్ని శతాబ్దాలు హిందువు ముస్లిం పాలకుల తృణీకార భావన కింద అణగిమణిగి ఉండిపోయాడో తెలుసుకోవడం. కాశీతో పాటు హిందూ పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి హిందువు విదేశీ పాలకులకు పన్ను చెల్లించడం ఒక వాస్తవం.

ఇతర మతాల మీద దాడి అంటే, ఒక క్రూరమృగం చేసినట్టే నాటి ముస్లింలు చేశారు. కాశీలో క్షేత్రపాలకుడు లాట్ భైరవ్(కాలభైరవుడి స్తూపం) ధ్వంసంతో కాశీలో ముస్లింల రక్తకాండ మొదలయింది. పురాణాల ప్రకారం లాట్ భైరవ్‌కు ఉన్న ప్రాశస్త్యం కూడా ఘనమైనది. శివుడు

---

ఆత్మ స్థైర్యం ఉండాలి. విజయం భవిష్యత్తును తీర్చి దిద్దుతుంది. పరాజయం భవిష్యత్తును తీర్చిదిద్దడమే కాకుండా గుణపాఠాలతో ముందుకు వెళ్లమని చెబుతుంది. చరిత్రపురుషుల విజయాలూ, వైఫల్యాలు కూడా అలాంటివే. వారి ముద్ర చరిత్ర మీద సుదీర్ఘంగా ఉంటుంది. అలాంటి 14 మంది చరిత్రపురుషుల, చరిత్ర కెక్కిన మహిళ జీవితాలు ఇందులో ఉన్నాయి. ఆయన శైలి సృజనాత్మక శైలితో సాగుతూ, చరిత్రను చెబుతూ ఉంటుంది.

ఈ పుస్తకంలో మొదటిగా కనింపిచే జీవిత చరిత్ర లలితాదిత్య ముక్తాపీడుడుది. కశ్మీర్‌లో ప్రస్తుతం శిథిలాలు మిగిలి ఉన్న మార్తాండ దేవాలయ ప్రాంగణం ఈయన కట్టించినదే. దీనిని 15వ శతాబ్దంలో సుల్తాన్ సికిందర్ బుత్సికన్ ధ్వంసం చేశాడు. 1909లో ఒక బ్రిటిష్ అధికారి ఈ ఆలయం గొప్పతనాన్ని వెలికి తెచ్చాడు. అరబ్‌లు కశ్మీర్ మీద దండయాత్ర చేయబోతున్నారన్న వార్త ముందే తెలుసుకున్న లలితాదిత్యుడు సింధ్ ప్రాంత గవర్నర్ అల్ ముర్రీ ఆ ప్రయత్నంలో పంజాబ్ సరిహద్దులు దాటి కశ్మీర్‌లో ప్రవేశంచకుండానే ఓడించాడు. అరబ్బులు ఉత్తర దిక్కు నుంచి దేశంలోకి ప్రవేశించకుండా నిరోధించిన తొలి భారతీయ పాలకుడు లలితాదిత్యుడు. క్రీస్తుశకం 744లో ఇతడు కొన్ని యుద్ధాలు చేసి దిగ్విజయంగా కశ్మీర్ చేరుకున్నాడు. అప్పటికి కశ్మీర్ అతిపెద్ద రాజ్యంగా అవతరించింది.

ఇలాంటి 14 మంది చరిత్రపురుషుల జీవిత గాథలు ఇందులో కనిపిస్తాయి. రాజరాజచోళు డు–రాజేంద్రచోళుడు, రాణీ నాయకీదేవి, రాణి రుద్రమ, మహా రాణా కుంభా, రాణి అబ్బక్క చౌతా, లచిత్ బర్‌ఫుకాన్, మార్తాండవర్మ, అహల్యా బాయి, వేలు నాచియార్, బేగం హజ్రత్ మహల్ వంటి వారు అందులో ఉన్నారు. చోళవంశం వేయేళ్లు అధికారంలో ఉన్న వంశంగా చరిత్ర ప్రసిద్ధిగాంచింది.

బ్రిటిష్ వారి మీద తిరుగుబాటు చేసిన మొదటి సంస్థానాధిపతి, మొదటి స్త్రీ, మొదటి రాణి వేలు నాచియార్ లేదా శివగంగ. 1857 ప్రథమ స్వాతంత్ర్య పోరాటం తరువాత భారతదేశం ఈస్టిండియా కంపెనీ నుంచి రాణి పాలన కిందకు వచ్చింది. ఆ సందర్భంగా ఒక ప్రకటన వెలువడింది. ఆ ప్రకటనకు పోటీ ప్రకటన ఇచ్చిన అయోధ్య రాణి బేగం హజ్రత్ మహల్. 1857 భీకర సమరంలో ఔట్రామ్ సేనలకు కాన్పూర్ వద్ద గట్టి నష్టం కలిగించిన వనిత హజ్రత్.

చరిత్ర అంటే చరిత్ర పురుషులను శ్లాఘించడమే కాదు, వారి ప్రతి అడుగును అంచనా వేయడం. ఆ పని విక్రమ్ చేశారు. ఇది మంచి సమయంలో వెలువడిన మంచి పుస్తకమనే చెప్పాలి. ★

ఖండించిన బ్రహ్మ ఐదో సరుస్సు లాట్ భైరవ్ కొలువుకు దగ్గరే ఉన్న కపాలమోచన్ కుండంలో పడిందని భక్తుల నమ్మకం. ఈ లాట్ భైరవ ముక్కలు చేసి ఇక్కడ ఆవును నరికారు. తరువాత గంగాతీరంలో ఒక ఆవును చంపి రక్తం ఆ పుణ్యతీర్థంలో కలిపారు. ఆ రాత్రంతా ఏ గుడిలోను ఘంటానాదం ఆగలేదు. కాశీవాసులంతా తీరం వెంట రోదిస్తూ నిరాహారంగా ఉండిపోయిన ఘటన కలచి వేస్తుంది. కానీ అంతిమంగా ఇందుకు హిందువులు ప్రతీకారం తీర్చుకున్నారు. మూడు పర్యాయాలు కాశీ నేలమట్టమైంది. నారాయణ భట్ట అనే ఆయన కాలంలో భవ్య మందిరంగా వెలిసింది. అక్బర్ దానికి సహకరించాడని రచయిత చెబుతారు. దాదాపు ఎనభయ్ ఏళ్లు సాగిన మహా నిర్మాణం. దానిని సగం కూల్చి నిర్మించినదే గ్యానవాపి. దీని చుట్టూ స్థలాన్ని నెమ్మది నెమ్మదిగా ఆక్రమించడానికి జరిగిన ప్రయత్నాన్ని ఒక అధ్యాయం అద్భుతంగా వివరించింది. లాట్ భైరవ్‌ను ధ్వంసం చేసినప్పుడు రాజపుత్రులు కొందరు గ్యానవ్యాపిని పూర్తి దహనం చేశారు. వందలాది మందిని చంపారు. రంజాన్ ఆఖరి శుక్రవారం చోటు చాలక గ్యానవ్యాపి బయట కూడా నమాజుకు కూర్చునేవారు. దీని మీద పెద్ద రగడ జరిగింది. ఎన్నోసార్లు హిందువులు ఫిర్యాదు చేశారు. హద్దులు మీరుతున్నారంటూ ముస్లింలను బ్రిటిష్ ప్రభుత్వం హెచ్చరించిన దాఖలాలు ఉన్నాయి. చివరికి జరిగింది ఏమిటి? ఇంతకాలంగా తాము గ్యానవ్యాపి (విశ్వేశ్వ రాలయానికి సమీపంగా) నమాజులు చేసుకుంటున్నాం కాబట్టి, ఆ స్థలమంతామాదేనని ప్రభుత్వానికి అర్జీ పెట్టారు. అత్యంత విషాదం– స్వతంత్రం వచ్చిన తరువాత కూడా హిందువుది అదే పరిస్థితి.

అయోధ్య చారిత్రకాధారాల విషయంలో భారతీయ చరిత్రకారులు కొంతమంది చేసిన దగా తలదించుకునేలా ఉంటుంది. కానీ 1937లో గ్యానవాపి గురించి ముస్లింల ఫిర్యాదు మేరకు పెద్ద విచారణే జరిగింది. ఆ సమయంలో కొందరు ప్రముఖుల సాక్ష్యాలను కూడా నమోదు చేశారు. ముగ్గురు చరిత్రకారులను కూడా విచారించింది న్యాయస్థానం. లండన్ యూనివర్సిటీ నుంచి 'ముఘల్ యుగంలో ప్రాంతీయ రాజ్యాల పరిపాలన' అన్న అంశంపై డాక్టరేట్ తీసుకున్న పరమాత్మ సరన్ కూడా ఉన్నారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ ఏఎస్ అల్టేకర్ మరొకరు. వీరి వ్యాఖ్యలను చదవడం మంచి అనుభవం. గ్యానవ్యాపి ప్రధాన ఆలయం నుంచి ఎలా వేరు చేశారో వారు చక్కగా చెప్పారు. వారు రాజకీయ నాయకులు, మత పెద్దల మాదిరిగా కాకుండా చరిత్రకారుల మాదిరిగా మాట్లాడారు. ఎందుకు గ్యాన్‌వ్యాపి హిందూ ఆలయమో వారు చక్కగా చెప్పారు. అయినా ఆనాడు ఫలితం దక్కలేదు.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా అది 'నేను జన్మతః హిందువుని అని చెప్పుకోవడానికి సిగ్గుపడతాను' అని నిస్సిగ్గుగా చెప్పుకున్న నెహ్రూ చేతికి వెళ్లింది. మైనారిటీలు తృప్తిగా ఉండేటట్టు చూడడమే మెజారిటీ ప్రజల బాధ్యత అన్న ధోరణి స్థిరపడిపోయింది. ఔరంగజేబు మీద కాంగ్రెస్‌లో ప్రముఖులంతా ప్రేమను ఒలకబోసేవారు. 'ఒక పుస్తకంలో ఒక లక్నో ముల్లా రాసిన విషయం ఉంది. అది ఔరంగజేబు మీద మనకందరికీ ఉన్న అపోహని తొలగిస్తుంది.' అంటారు భోగరాజు పట్టాభిసీతారామయ్య (పే.166). కాంగ్రెస్ చరిత్రనే అర్ధసత్యాలతో నింపేసిన ఈ ఘనుడి నుంచి ఇంతకంటే ఆశించలేం. నేటి తరమూ ఇందుకు భిన్నం కాదు.'కాశీలో ఆలయం, మసీదు పక్కపక్కనే ఉండడం చూసినప్పుడల్లా నాకు ఈ దేశం నిజమైన లౌకికవాదం అనే భావన కలుగుతుంది' అన్నాడు కాంగ్రెస్ ఎంపీ మణిశంకర్ అయ్యర్ (పే.173). కానీ వాస్తవాలు చెప్పేదేమిటి?

చరిత్ర మొత్తం చూస్తే కాశీ అంటే గుర్తుకు వచ్చేవి రెండు విషయాలు. ఇస్లాం మూర్ఖ భావాలకు పదే పదే బలైపోయిన కాశీ, ధ్వంసమైన ప్రతిసారీ ఉత్తుంగ తరంగంలా లేచిన విశ్వేశ్వరాలయం స్వయంగా విశ్వేశ్వరుడూ. ఆలయాలు లేచాయి, కూలాయి. అయినా ఏనాడూ హిందువులు తమ పోరాటాన్ని విరమించలేదు అంటారు రచయిత. ఈ పుస్తకం చదవడం ప్రతి హిందువు ఒక విధిగా భావించడం అవసరమనిపిస్తుంది. ★

## 'అసలేం జరిగిందంటే....'



ఐఏఎస్ అధికారిగా సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో ఎదురైన అనేక సంఘటనలు, అనుభవాలకు అక్షర రూపం ఇచ్చారు విశ్రాంత అధికారి పీవీఆర్కే ప్రసాద్. 'స్వాతి' వారపత్రికలో ధారావాహికంగా వెలువడిన ఆయన అనుభవాలను ఎమెస్కో బుక్స్ సంకలనంగా తెచ్చింది. రాష్ట్ర మంత్రి నుంచి ప్రధాన మంత్రి వరకు ఇచ్చే ఆదేశాలను అమలు చేయడం, జాతీయ స్థాయిలో చోటు చేసుకున్న కీలక పరిణామాలలో నిర్వహించవలసిన వచ్చిన తీరును ఆసక్తికరంగా వివరించారు పీవీఆర్కే. నాటి ప్రధానులు పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్, ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి,ఎన్టీ రామారావు, చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, చలనచిత్ర ప్రముఖులు అమితాబ్‌బచన్, రజనీకాంత్‌లతో అనుభవాలను, పరిణామాలను చెప్పారు.

**పే. 424, వెల: రూ.300/-**

## భారతీయ మతాలు-దేశభద్రత..



భారతీయ మతాలు దృఢత్వంపైనే దేశసమగ్రత ఆధారపడి ఉందంటారు విశ్రాంత పోలీసు ఉన్నతాధికారి డాక్టర్ కె.అరవిందరావు. ప్రపంచీకరణ తరువాత పెచ్చరిల్లిన సామ్రాజ్యవాదశక్తులు, గ్లోబల్ వామపక్షవాదులు, ఇస్లామిక్ అతివాదశక్తులు వివిధ దేశాలలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడంతో పాటు మన దేశాన్ని క్రీడాక్షేత్రంగా మార్చుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. 'భారతీయ మతాలు–దేశ భద్రత ఎదుర్కొంటున్న సవాళ్ల'ను అధిగమించడంలో సమాజంలోని వివిధ వర్గాల పాత్ర ఏమిటి?అనేది ఈ పుస్తకంలో చెబుతుంది.

**పే. 208, వెల: రూ.250/-**

# తెలుగు భాషలో సౌందర్య


ఆది శంకరులు జగన్మాతను స్తుతించిన అపూర్వ గ్రంథము – సౌందర్యానికి సాక్షీభూతమైన ఆత్మను దర్శింపజేసిన స్తోత్రరాజం 'సౌందర్య లహరి.' దేశవిదేశాలలో ఎందరో శ్రీమాత భక్తులు – సౌందర్యలహరిని పారాయణ చేయటం వింటున్నాం. సామాజిక మాధ్యమాల ద్వారా ఈ సౌందర్యలహరిని రాగమాలికలుగా అల్లి నేర్పిస్తున్న గురువులు – నేర్చుకొంటూన్న స్త్రీ పురుషులు మనకు ఎరుకయే!

పార్వతీ పరమేశ్వరుల అంశతో కాలడిలో జన్మించిన శంకరాచార్యులు ఒకసారి కైలాసం వెళ్లినప్పుడు తనకు జగజ్జనని అభిమానంతో శతశ్లోకాల ఒక గ్రంథాన్ని ఇచ్చిందనీ – దాన్ని శంకరులు తీసుకొని వెళ్తుంటే నందీశ్వరుడు సహించలేక ఆ పుస్తకాన్ని లాక్కోబోతే శంకరుని చేతిలో 41 శ్లోకాలు – మిగతా 59 శ్లోకాలు నందీశ్వరునికి దక్కాయని ఐతిహాసం.

దేవీ ప్రసాదిత 41 శ్లోకాలకు ఆచార్యులవారు 59 శ్లోకాలను కలిపి అందించినదే ఈ 'సౌందర్య లహరి'. ఇదో మహోదధి– శంకరులందించిన శివానందలహరి, సౌందర్యలహరి రెంటికి రెండే!

జగన్మాతను ఆరాధించే విద్య–శ్రీవిద్య–మంత్ర, తంత్ర, యంత్రాలతో

## చందమామ కథలు




**పె**ద్దలకు, పిన్నలకు విజ్ఞాన వినోదాలను అందించే చందమామ కథల గురించి ప్రస్తుతం 50వ పడిలోని వారికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ తరం వారితో వాటిని చదివించే క్రమంలో, ఆ పత్రిక ఆరంభం నుంచి ప్రచురితమైన కథల నుంచి ఎంపిక చేసిన వాటితో జేపీ పబ్లికేషన్స్ (విజయవాడ) సంపుటాలను సచిత్రంగా వెలువరి స్తోంది. ఆ పరంపరలో భాగంగా 1967– 2012 మధ్య కాలంలో 11 మంది రచయితలు రాసిన 77 కథలతో 11వ సంపుటి తీసుకువచ్చింది.

**పే. 144, వెల: రూ.400/-**

## మహాభారతం-జీవన సందేశం



**మ**నకున్న ప్రధాన రెండు ఇతిహాసాలు రామాయణ, భారతాలు కేవలం పురాణాలే కాదు... జీవన సందేశాలు. వాటిలోని ప్రతి కథాంశం, ప్రతి ఉపాఖ్యానం జీవిత విలువను చాటిచెప్పేవే. ఆ మహాగాథలపై అనేక రచనలు వచ్చాయి. టెలివిజన్‌లోనూ ధారావాహికలుగా ప్రేక్షకులను అలరించాయి. మహాభారత ధారావాహికలోని పాత్రలు.. ముఖ్యంగా శ్రీకృష్ణుడి పాత్ర చిత్రీకరణ, ప్రతి ఘట్టంలో ఒక సందేశాన్నో, నీతినో వివరించిన తీరుపై వెలువడిన పుస్తకం 'మహాభారతం–జీవన సందేశం'. రచయిత లింగం సుధాకర్ రెడ్డి 142 అంశాలను విశ్లేషించారు.

**పే. 349, వెల: రూ.250/-**


## 108 చిన్న కథలు




**నే**టి బాలలే రేపటి పౌరులు అని అంటారు. యాంత్రిక జీవన విధానంలో చిక్కుకున్న బాలలకు, వ్యక్తిత్వ వికాసం గురించి తెలియ చెప్పాల్సిన అవసరం ఉంది. అందుకు సాధనం చిన్న కథ. వ్యక్తిత్వ వికాసాన్ని ఉపన్యాసంలా కాకుండా, కథగా చెబితే ప్రయోజన కరంగా ఉంటుం దంటారు రచయిత, సంకలనకర్త ఇందుకూరి నాగేంద్రశర్మ. ముఖ్యంగా 10–17 ఏళ్ల మధ్య వయసుగల వారిని దృష్టిలో పెట్టుకొని రాసిన కథలలో 108ని ఎంపిక చేసి 'సాహిత్య నికేతన్' (హైదరాబాద్) సంపుటిని తెచ్చింది.

**పే. 168, వెల: రూ.200/-**

## 'ఇండియాస్ గ్లోరియస్ సైంటిఫిక్ ట్రెడిషన్' - సురేష్ సోనీ




**శా**స్త్రీయత, విజ్ఞానం అనేవి పాశ్చాత్య దేశం నుంచే పుట్టుకు వచ్చి, మనలను నాగరీకులను చేశాయని అనుకోవడమే కాదు వాదించే వారందరి కోసం, ముఖ్యంగా నేటి తరం కోసం వాస్తవాలను వెలుగులోకి తేవాలనే ఉద్దేశంతో రచయిత సురేష్ సోనీ రాసిన పుస్తకం చాలా వివరణాత్మక మైనది. ప్రస్తుత తరం తమ ఘన చరిత్రను తెలుసుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం, గర్వంతో ముందుకు కదలాలనే ఉద్దేశంతో తాను ఈ పుస్తకం రాశానని రచయిత స్వయంగా పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో ప్రాచీన భారతదేశం సాధించిన ప్రగతి మనం అవునన్నా కాదన్నా ఆలయాల నిర్మాణ రూపంలోనే కాదు, జీవరాశుల వర్గీకరణ, ఆయుర్వేదం సహా మన జీవనవిధాన రూపకల్పనలో, ఆహారపు అలవాట్లలో కనిపిస్తుంది. సైన్సు పట్ల ఆసక్తి ఉన్నా, లేకున్నా మన పూర్వీకులు ఎంత మేధావులో, ఎన్ని రంగాలలో వారు లోతైన పరిశోధనలు చేసి, ఎన్ని అంశాలను ఆవిష్కరించి, సర్వేభవంతు సుఖినః అన్నారో రచయిత చక్కగా వివరించారు. చదవదగ్గ పుస్తకం.

**పే. 244 వెల: రూ. 300/-**

## లహరి

అమ్మను అర్చించే సాధనం! ప్రస్తుత గ్రంథం 'సౌందర్యలహరి' ఓ 40 పేజీలలో శంకరులు వ్రాసిన నూరు శ్లోకాలకు తెలుగు అనువాదం!

రచయిత నవీన చంద్ర–కెనడా వాస్తవ్యులు. ఓ విజ్ఞానవేత్త –ప్రవచనకర్త– విదేశంలో ఉన్న తెలుగు భాషా అభిమానులు – బహుగ్రంథకర్త.

పుస్తక ప్రారంభంలోని ఇరువై పేజీలలో విదుషీమణులు డా॥ రాజేశ్వరీ దివాకర్ల, రచయిత్రి శ్రీమతి రంగరాజు పద్మజ, వేణి కొలిపాక అందించిన ముందుమాటలు ఈ గ్రంథాన్ని పూర్తిగా పరిచయం చేశారు. ఇవన్నీ స్వేచ్ఛా ఛందస్సులో అల్లిన 'పద్యాలు' వంటి కవితలు.

స్థాలీపులాకంగా ఏ పద్యాన్ని తీసుకొన్నా డా. నవీన చంద్రకు సౌందర్యలహరి పై ఉన్న పట్టు, భక్తి కనిపిస్తుంది.

"మహీం మూలాధారే కమపి మణిపూరే హుతవహం" అనే 9వ శ్లోకం చాలా మహత్వపూర్ణ మైనది. దానిని ఇలా అనువదించారు డా. నవీన చంద్ర.

"మహి నుండి కదిలి, అందుండి అగ్ని,
అటు నుండి వాయు, వందుండి నింగి
మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము పిదప
బ్రహ్మరంధ్రము చేరి తల్లి కూడు శివుని॥

ఈ అనువాద పద్యానికి ఓ శాస్త్రవేత్తగా వివరించే 'గ్రాఫిక్స్' ఇవ్వటం ప్రత్యేకత.

"ఆకాశాత్ వాయుః – వాయో అగ్నిః" అన్న తైత్తిరేయ ఉపనిషత్తు వాక్యాలను జోడించి వీరి వివరణ సాగింది! భూ భౌతికశాస్త్రం ప్రకారం దీనిలోని శాస్త్రీయతను రచయిత వివరించారు.

సంస్కృత శ్లోకాల 'సౌందర్య లహరి' తెలుగు భావాన్ని కవితలుగా అందించిన ఈ పుస్తకాన్ని చదివితే శంకరులు అర్థమవుతారు. వారి కవితాశక్తికి దగ్గర అవుతారు – అమ్మవారి సౌందర్యానికి పాదాక్రాంతులవుతాము.





చక్కటి ముద్రణ, రంగులలో అమ్మవారి, అయ్యవారి చిత్రాలతో నెల్లుట్ల నవీనచంద్ర ఈ అద్వితీయ గ్రంథాన్ని – చదువరులకు అందించినందుకు కృతజ్ఞతలు. కెనడా దేశంలో తెలుగు వెలుగులు ప్రసరింపజేస్తున్న ధన్యులు వీరు.

వెల 100 రూ. అన్ని పుస్తకాల షాపులలో ఈ అపురూప పుస్తకం లభిస్తుంది.

సమీక్షకులు: బి.ఎస్. శర్మ.


## 'రీక్లైమింగ్ హిందూ టెంపుల్స్.. ఎపిసోడ్స్ ఫ్రమ్ యాన్ అప్రెసివ్ ఎరా' – చాందినీ సేన్ గుప్తా




మన ప్రాచీన ఆలయాల విధ్వంసం గురించి 'చదువుకున్నవారి' మనసులో ఉండే సందేహాలను పెకిలించి పారేయాలంటే ఈ పుస్తకం చదవక తప్పదు. ఇస్లామిక్ దాడులు భారతీయ సంస్కృతి, ధర్మం, సామాజిక, ఆర్థిక వ్యవస్థలకు చేసిన హానిని ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చేందుకు రచయిత చేసిన ప్రయత్నం అభినందనీయమైనది. ముఖ్యంగా, మధ్య యుగాలలో ఇస్లామిక్ పాలనను సువర్ణకాలంగా, సెక్యులర్ పాలనగా అభివర్ణించే చరిత్రకారుల అబద్ధాలను రచయిత తుత్తునియలు చేశారు. మొత్తం తొమ్మిది అధ్యాయాలుగా రచించిన ఈ పుస్తకంలో సింధు, ముల్తాన్‌పై దాడులు, కురుక్షేత్ర నుంచి సోమనాథ వరకూ ఆలయాల విధ్వంసాన్ని, మూడవ అధ్యాయంలో చీకటి యుగానికి పునాదులు ఎలా పడ్డాయి, నాలుగులో ఇల్బరీ తుర్కులు చేసిన ఆలయ విధ్వంసాలు, ఐదులో ఖిల్జీల ఆగ్రహం, ఆరులో తుగ్లక్ వంశపు ధర్మాంధత, మతోన్మాదం, ఏడులో ప్రాంతీయ సుల్తానులు ఆలయాలను ధ్వంసం చేసి, అపవిత్రం చేసిన తీరు, ఎనిమిదిలో విగ్రహాల, మూర్తుల ధ్వంసకుడు భట్ షికాన్ గురించి, తొమ్మిదిలో మూర్తి ఆరాధనను ద్వేషించే లోడీల చేతుల్లో విధ్వంసమైన విగ్రహాలు, ఆలయాలను చిత్రాలతో సహా ప్రచురించి, వివరించిన తీరు ఆద్యంతం ఆసక్తిదా యకంగా ఉంది. వర్తమానంలో మసీదుల కింద ఆలయాలు లభ్యమవుతున్న తరుణంలో అవి ఎలా కిందకు వెళ్లాయో తెలుసుకోవాలంటే ఈ పుస్తకం చదవాల్సిందే.

**పే. 221 వెల: రూ. 299/-**


## 'రీక్లైమింగ్ భారత వర్ష' – సందీప్ బాలకృష్ణ




పూర్తిగా వలసవాద విద్య మత్తులో ఉన్న మనను తట్టి నిద్రలేపేందుకు చరిత్రకారుడు సందీప్ బాలకృష్ణ చేసిన ప్రయత్నమే 'రిక్లైమింగ్ భారత వర్ష' పుస్తకం. ధరమ్‌పాల్‌కు అంకితం చేసిన ఈ పుస్తకాన్ని – 1. క్లాసికల్ భారతవర్ష (ఇస్లామిక్ ముష్కరుల దాడికి ముందు) 2. కలోనియల్ ఇండియా (పలు విదేశీ పాలకుల పాలనలో భారత్) 3. పోస్ట్ కలోనియల్ ఇండియా (వలసవాదులు భారత్‌ను విడిచివెళ్లినప్పటికీ వారు మనపై వేసిన ముద్రలు, ప్రభావాలు) అని మూడు భాగాలుగా విభజించి, లోతుగా చేసిన విశ్లేషణలు భారత చరిత్రను భిన్న కోణంలో చూపుతాయి. గత దశాబ్ద కాలంగా భారతదేశంలో చోటు చేసుకుంటున్న సానుకూల పరిణామాలే తన పుస్తకానికి ఆ శీర్షికను ఇచ్చేలా ప్రేరణను ఇచ్చాయని రచయిత వివరిస్తారు. మన జాతి ఎంతటి సుసంపన్నమైన సంస్కృతి కలిగినదో, విదేశీ ముష్కరులు దానిని ఎలా ధ్వంసం చేశారో, మనసులను కలుషితం చేశారో తెలుసుకునేందుకు ప్రతి భారతీయుడూ చదువవలసిన పుస్తకమిది. నిన్నటివరకూ మనం చదువుకున్న చరిత్ర అంతా వామపక్ష, వలసవాద కంపుతో నిండినదనే విషయాన్ని ప్రతి అక్షరం ద్వారా రచయిత తెలియచేశారు.

**పే. 299 వెల: రూ. 599/-**


## 'కానిస్టిట్యూషన్, కల్చర్ అండ్ నేషన్' – కల్‌రాజ్ మిశ్ర




'ఒక జాతి లేదా రాష్ట్రం దానికదే సజీవ తత్వశాస్త్రం, అత్యంత సూక్ష్మమైన దృక్పథం కలిగిన, వివక్షరహిత దేశంగా భారత్ నాకు కనిపిస్తుంది, అంటారు కలరాజ్ మిశ్ర తన 'కానిస్టిట్యూషన్, కల్చర్ అండ్ నేషన్' అన్న పుస్తకంలో. తన ఈ వాదనను వేదాలలోని అంశాలు మొదలు కొవిడ్ పరిస్థితిలో అనేకులు వివక్షారహితంగా చేసిన సేవ వరకూ సోదాహరణంగా పట్టి చూపిన వైనం ఆసక్తికరంగా ఉంది. వైదిక సంస్కృతి భగవంతుడు మనకిచ్చిన రాజ్యాంగ మంటూ, నాయకుల, ప్రజల, సమకాలీన వెలుగులో మన సంస్కృతిని చూపుతూ వివరించిన తీరు విడవకుండా చదవాలనిపించేలా ఉంటుంది.

**పే. 188, వెల: రూ. 350/-**

## 'హిందుత్వ ఫర్ ది ఛేంజింగ్ టైమ్స్' – జె. నందకుమార్




మానవ జీవితంలో వర్గీకరణలను హిందుత్వం విశ్వసించదు, ఈ రకమైన విభజనను వామపక్షవాదులు కుట్రపూరితంగా చేశారన్న విషయాన్ని పట్టి చూపుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా హిందుత్వ ఎలా ఉండాలో రచయిత జె. నందకుమార్ తన ఈ రచనలో వివరించారు. 'ఇజా'లకు పరిమిత పరిధి ఉంటుందనే విషయాన్ని పట్టి చూపుతూ, సనాతన ధర్మమైన హిందుత్వ విస్మృతిని, ప్రజాస్వామ్యం, నెహ్రూ సెక్యులరిజం, వ్యాపారంలో ధర్మం సహా విద్య, ఉదారవాదులు, వారి అసహనం, హిందుత్వలో ప్రకృతి, పర్యావరణం, బహు సంస్కృతీపరత్వం వర్సెస్ హిందూ ఏకతావాదం సహా మారని హిందూ రాష్ట్ర సారం, ధర్మరాజ్య భావన, హిందువు దృష్టిలో ఆర్థికవ్యవస్థ అన్నవి తొలి భాగం కాగా, రెండవ దానిలో అగోచరమైన వలసవాద ప్రభావం అన్న విషయాన్ని, మూడులో వామపక్షాల కథనాలకు వ్యతిరేకంగా పోరాటం, నాలుగవ భాగంలో తార్కిక హిందువుల ఉదాహరణలు, భావనలు, ఐదవ భాగంలో డా॥ అంబేడ్కర్‌ను గొంతుకలేని వారి గొంతుకగా, జర్నలిస్టుగా చూపడంతో పాటు ఇస్లాం, క్రైస్తవంపై ఆయన అభిప్రాయాల వివరణ, ఆరులో న్యాయస్థానాలు మన సంప్రదాయాలకు వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పులపై చర్చ, నమ్మకం/ విశ్వాసానికి సంబంధించిన విషయాలను కోర్టులు నిర్ణయించలేవని వాదించడంతో పాటు ఏడవ భాగంలో ఆర్ఎస్ఎస్ సహ ప్రచార ప్రముఖ్‌గా తాను పలు పత్రికలకు వివిధ అంశాలపై ఇచ్చిన ఇంటర్వ్యూలను ప్రచురించారు. సమాజంలో నేటికీ చర్చనీయాంశాలుగా ఉన్న అనేక అంశాలను కొత్త కోణంలో, తార్కికంగా చూపుతూ, పాఠకుడి చేత తను చదివేది అంతా నిజమే కదా అనిపించేంత ఆసక్తికరంగా జె.నందకుమార్ మలచిన ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా యువత చదివి, వాస్తవాలను తెలుసుకోవడం నేటి అవసరం.

**పే. 217, వెల: రూ. 399/-**

### పై పుస్తకాలకు

**సాహిత్యనికేతన్,** బర్కత్‌పురా: 040-27563236, 9290127329, 8179163198

**సాహిత్యనికేతన్,** కోఠీ: 9440589722

**సాహిత్యనికేతన్,** విజయవాడ: 8333812687

మనదేశంలో క్రీడలే జీవితంగా భావించే క్రీడాకారులు అతికొద్దిమంది మాత్రమే కనిపిస్తారు. అలాంటి వారిలో భారత జిమ్నాస్టిక్స్ ధీర దీప కర్మాకర్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈశాన్య భారత రాష్ట్రం త్రిపుర నుంచి అంతర్జాతీయస్థాయికి ఎదగడంతో పాటు భారత పతాకాన్ని రెండున్నర దశాబ్దాలపాటు రెపరెపలాడించిన దీప ఓ శిక్షకురాలిగా సరికొత్త జీవితం ప్రారంభించాలని నిర్ణయించింది.



# భారత జిమ్నాస్టిక్స్ 'ధీర' దీప కర్మాకర్!

దీప కర్మాకర్ భారత జిమ్నాస్టిక్స్ క్రీడకు చిరునామా. 31 సంవత్సరాల తనజీవితంలో గత 25 సంవత్సరాలుగా అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిథ్యం వహిస్తూ పతకాలు సాధించి పెట్టిన ఏకైక క్రీడాకారిణి. త్రిపురలోని మారుమూల ప్రాంతం నుంచి ప్రపంచస్థాయికి దూసుకొచ్చిన ఆమె తన క్రీడాజీవితానికి వీడ్కోలు పలికినా ఓ శిక్షకురాలిగా కొత్త జీవితాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది.

**ఆరేళ్ల చిరుప్రాయం నుంచే....**

క్రీడాసంస్కృతి, క్రీడాసౌకర్యాలు అంతగా లేని త్రిపురలోని ఓ క్రీడాకుటుంబం నుంచి వచ్చిన దీప కర్మాకర్ ఆరేళ్ల చిరుప్రాయంలోనే జిమ్నాస్టిక్స్ క్రీడలో అడుగుపెట్టింది. తండ్రి వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో శిక్షకుడిగా ఉన్నా తాను మాత్రం జిమ్నాస్టిక్స్ వైపే మొగ్గు చూపింది. చైనా, జపాన్, రష్యా, అమెరికా, యూరోపియన్ దేశాల ఆధిపత్యం అధికంగా ఉండే జిమ్నాస్టిక్స్‌లో తనకంటూ ఓ ప్రత్యేకస్థానం సాధించడం ద్వారా భారత జిమ్నాస్టిక్స్ కే ఖ్యాతి తెచ్చింది.

శరీరాన్ని విల్లులా వంచుతూ, ఒంటివిరుపుల విన్యాసాలతో అత్యంత మెరుపువేగంతో సాగే ఈ క్రీడలో భారత్‌కు ఏమాత్రం చరిత్ర కానీ, గొప్పగొప్ప రికార్డులు కానీ, నేపథ్యం కానీ లేనేలేవు. అలాంటి క్రీడలో ఓ మహిళ ఒలింపిక్స్‌లో నాలుగో స్థానం, ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించడం అంటే మాటలు కాదు. ఆ అపురూప విజయాలు సాధించిన దీప భారత జిమ్నాస్టిక్స్ 'ధీర'గా, ధృవతారగా నిలిచింది.

క్రీడాకారులూ మనుషులే. అడ్డదారుల్లో డబ్బు ఊరికే వస్తుందేమో కానీ..విజయాలు, అవార్డులు, రికార్డులు, బంగారు పతకాలు మాత్రం ఉత్తపుణ్యానికి రావనటానికి దీప కర్మాకర్‌ను మించిన నిదర్శనం మరొకరు ఉండరు. ప్రముఖ శిక్షకుడు బీఎస్ నంది శిక్షణలో రాటుదేలుతూ వచ్చిన దీపకు ప్రోత్సాహం అంతంత మాత్రంగా ఉన్నా జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటూ పాతికేళ్లుగా ప్రస్థానం కొనసాగిస్తూ వచ్చింది. ప్రపంచంలోని నలుగురు అత్యుత్తమ జిమ్నాస్ట్‌లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకొన్న దీప గ్లాస్గో వేదికగా ముగిసిన 2014 కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. అదే ఏడాది జరిగిన ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీలలో కాంస్యం, 2015 ప్రపంచ ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ పోటీలలో 5వ స్థానం సంపాదించింది.

**వెంట్రుక వాసిలో చేజారిన ఒలింపిక్స్ పతకం..**

2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొనడమే కాదు..వాల్టింగ్ విభాగంలో నాలుగోస్థానం సాధించిన భారత తొలి మహిళా జిమ్నాస్ట్‌గా దీప చరిత్ర సృష్టించింది. వాల్ట్ విభాగం ఫైనల్స్ చేరడంతో పాటు వెంట్రుకవాసి (0.15 పాయింట్ల) తేడాతో కాంస్య పతకం చేజార్చుకొంది.

**మోకాలిశస్త్రచికిత్స, 21 మాసాల నిషేధం..**

కష్టాలు ఒకదాని వెనుక ఒకటిగా వస్తాయని దీప కర్మాకర్‌కు సైతం అనుభవమయ్యింది. 2017లో మోకాలి శస్త్రచికిత్సతో ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. దీనికితోడు చికిత్స కోసం వాడిన ఔషధాల కారణంగా డోప్ పరీక్షలో దోషిగా తేలడంతో భారత ఒలింపిక్స్ సంఘం 21 మాసాల నిషేధం విధించడంతో దీప క్రీడాజీవితం ముగిసి పోయిందని అందరూ భావించారు. జిమ్నాస్ట్‌గా దీపను క్రీడాభిమానులు మాత్రమే కాదు..భారత ఒలింపిక్స్ సంఘం సైతం దాదాపుగా మరచిపోయింది.

2018 జులైలో టర్కీలోని మెర్సిన్ వేదికగా జరిగిన ప్రపంచకప్ చాలెంజ్ జిమ్నాస్టిక్స్ పోటీలలో బంగారు పతకం సాధించడం ద్వారా పడిలేచిన కెరటంలా దూసుకొచ్చింది. అంతేకాదు.. తాష్కెంట్‌లో 2024 ఆసియా జిమ్నాస్టిక్స్ పోటీల వాల్టింగ్ విభాగంలో స్వర్ణపతకం సాధించడం ద్వారా సంచలనం సృష్టించింది.

30 సంవత్సరాల వయసులో ఆసియా జిమ్నాస్టిక్స్ టైటిల్ సాధించిన భారత తొలి, ఏకైక మహిళగా చరిత్ర సృష్టించింది. కొరియా, జపాన్, ఉజ్బెక్ జిమ్నాస్ట్‌ల నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న ఆమె 13.566 పాయింట్లతో అగ్రస్థానంలో నిలవడం ద్వారా స్వర్ణ పతకం కైవసం చేసుకొంది. గతంలో నాలుగు కాంస్య పతకాలు మాత్రమే సాధించిన దీపకు ఇదే తొలి స్వర్ణం. భారత జిమ్నాస్టిక్స్ చరిత్రలో ఏదో ఒక పతకం సాధించిన జిమ్నాస్ట్ లలో అశీశ్ కుమార్ ( 2006- ఫ్లోర్ ఎక్సర్ సైజెస్ ), ప్రణతి నాయక్ ( 2019, 2022 మహిళల వాల్ట్ ) మాత్రమే ఉన్నారు.

2024 పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న దీప ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. 31 సంవత్సరాల వయసులో రిటైర్మెంట్ ప్రకటించింది. క్రికెట్, బ్యాడ్మింటన్, హాకీ, విలువిద్య, షూటింగ్ క్రీడలతో పోల్చిచూస్తే జిమ్నాస్టిక్స్‌కు ఏమాత్రం ఆదరణ, ప్రోత్సాహం లేకున్నా తాను ఎంచుకొన్న క్రీడలో రెండున్నర దశాబ్దాల పాటు కొనసాగిన దీపకు జేజేలు చెప్పాల్సిందే. భారత తొలి జిమ్నాస్టిక్స్ క్రీడాకారిణిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకొన్న దీప ఓ శిక్షకురాలిగా అత్యుత్తమ స్థాయిలో రాణించాలని, తాను సాధించలేని లక్ష్యాలను తన శిష్యపరంపర ద్వారా నెరవేర్చు కోవాలని కోరుకొందాం.. ★



కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# బాంగ్లాదేశ్ హిందువులకు

బాంగ్లాదేశ్‌లో హిందువులపైన జరుగుతున్న దాడులకు, ఇస్కాన్ సన్యాసి స్వామి చిన్మయకృష్ణదాస్ అరెస్టుకు నిరసనగా హిందూ సంస్థల ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలలోని అన్ని పట్టణాలలో డిసెంబర్ 4 న జరిగిన భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శనల చిత్రమాలిక.



భాగ్యనగర్



నల్గొండ




పాలమూర్



మెదక్




ఖమ్మం




కరినగర్




వరంగల్

# సంఘీభావంగా....



పశ్చిమ గోదావరి
బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న మారణకాండని ఖండిస్తూ...
బంగ్లాదేశ్ హిందూ రక్షావేదిక
పశ్చిమగోదావరి జిల్లా
నిరసన ర్యాలీ
SAVE HINDUS IN BANGLADESH
విశాఖ
నెల్లూరు
SAVE HINDUS IN BANGLADESH
నంద్యాల
గుంటూరు
బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి
SAVE HINDUS IN BANGLADESH
భారీ ర్యాలీ
ఇందూరు

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## గణపేశ్వరాలయం కూసుమంచి




ఖమ్మం జిల్లా కూసుమంచిలో ఈ దేవాలయం కొలువుదీరింది. కాకతీయ, ముసునూరి కాలపు శివాలయాల వాస్తు పద్ధతికి నిలువెత్తు నిదర్శనంగా నిలచే రామప్ప దేవాలయం వంటి నక్షత్రాకార పునాది ప్రణాళికతో ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. ప్రాచీన కట్టడం ఇది. గర్భాలయం 12 అడుగుల ఎత్తు, 6.3 అడుగుల కైవారంతో ఏకశిలారూపంగా శివలింగం, కింద మూడు అడుగుల విస్తీర్ణంతో పానవట్టం నిర్మించారు. ఈ శివలింగం ఆసియా ఖండంలోనే మూడవ ఎత్తైనదిగా చెబుతారు. ఈ ఆలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి రోజున పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా జరుగుతుంది.

## కథ | విజయగర్వం పనికిరాదు!



అనగనగా ముమ్మిడివరం అనే ఒక ఊరు.

ఆ ఊళ్లో సత్తయ్య అనే రైతు ఉండేవాడు.

ఆ రైతు తన ఇంట్లో రెండు కోడి పుంజుల్ని పెంచుకుంటున్నాడు.

వాటికి రోజు బలిష్టమైన ఆహారాన్ని పెట్టేవాడు. దీంతో అవి చాలా పుష్టిగా తయారయ్యాయి

ఒకరోజు ఆ కోడి పుంజుల్లో వాటిల్లో వాటికి నేనే బలవంతుడిని అంటే నేనే బలవంతుడిని అనే గొడవ జరిగింది.

సరే ఎవరు బలవంతుడో ఇప్పుడే తేల్చుకుందామని రెండూ పోట్లాడుకోవడం మొదలుపెట్టాయి.

చాలా సేపటికి ఒక కోడిపుంజు తీవ్రంగా గాయపడి

## పద్యము

పరహితమైన కార్యమతి భారతముతోడిదియైన పూను స
త్పురుషుడు లోకము ల్పొగడ, పూర్వము నందొక రాలవర్షమున్
కురియగ చొచ్చినన్ గదిసి గొబ్బున గోజన రక్షణార్థమై
గిరి నొక కేల నెత్తెనట కృష్ణుడు ఛత్రము భాతి భాస్కరా!

**భావం :** లోకులకు హితాన్ని కలిగించే పని ఎంత కష్టమైనది అయినా మంచివాడు పూనుకుంటాడు. పూర్వం రాళ్ల వర్షం కురిసినప్పుడు గోవులను, గోపాలకులనూ రక్షించటానికి కృష్ణుడు కొండనే ఎత్తి గొడుగుగా పట్టాడు.

## శ్లోకము

దేశరక్షా సమం పుణ్యం, దేశరక్షా సమం వ్రతమ్
దేశరక్షా సమం యోగో దృష్టోనై వచనై వచ

**భావం :** దేశరక్షణతో సమానమైన పుణ్యం, దేశరక్షణతో సమానమైన వ్రతం, దేశరక్షణతో సమానమైన యజ్ఞం ఎక్కడా చూడలేము. అంటే దేశరక్షణయే సర్వశ్రేష్ఠ కార్యము.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ధర్మశాల | పశ్చిమ బెంగాల్ |
| చక్రాట | హిమాచల్ ప్రదేశ్ |
| డార్జిలింగ్ | తమిళనాడు |
| గుల్ మార్గ్ | ఉత్తరాఖండ్ |
| ఊటి | జమ్ముకశ్మీర్ |

జవాబులు : ధర్మశాల–హిమాచల్ ప్రదేశ్, చక్రాట–ఉత్తరాఖండ్, డార్జిలింగ్–పశ్చిమ బెంగాల్, గుల్ మార్గ్–జమ్ముకశ్మీర్, ఊటి–తమిళనాడు.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### బ్రజ్‌కిశోర్ ప్రసాద్



బిహార్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది. 1877లో సివాన్ జిల్లాలో జన్మించారు. చిన్ననాటి నుండే స్వాతంత్ర్యోద్యమం పట్ల ఆసక్తిగా ఉండేవారు. 1915లో మహాత్మాగాంధీని కలుసుకున్నారు. ఉద్యమంలో ఆయనతో కలిసి నడిచారు. మహాత్మాగాంధీ చంపారన్, ఖేడా సత్యాగ్రహాలు చేపట్టడంలో ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఈ సత్యాగ్రహాన్ని జయప్రదం చేసేందుకు మహాత్మాగాంధీ.. రాజేంద్ర ప్రసాద్, అనురాగ్ నారాయణ్ సిన్హాలతో పాటు ప్రసాద్‌ను కూడా ఎంచుకున్నారు. గాంధీజీ 'ది స్టోరీ ఆఫ్ మై ఎక్స్‌పెరిమెంట్స్ విత్ ట్రూత్' పుస్తకంలో 'ది జెంటిల్ బిహారీ' అనే పేరుతో ఒక పూర్తి అధ్యాయాన్ని ప్రసాద్ కోసమే కేటాయించారు. బ్రజ్ కిశోర్ 1946లో మరణించారు.



దెబ్బలకు తాళలేక దూరంగా పారిపోయింది.

గెలిచిన కోడిపుంజు విజయ గర్వంతో పెద్దగా అరవడం మొదలుపెట్టింది.

అప్పుడే పొలం నుంచి వచ్చి కునుకు తీస్తున్న సత్తయ్యకు కోడిపుంజు అరుపులు చికాకు పెట్టాయి.

దాంతో పక్కనున్న కర్ర విసరడంతో ఆ దెబ్బకు గెలిచిన కోడిపుంజు కాలు విరిగింది.

ఆ దెబ్బతో దానికి బుద్ధొచ్చింది. విజయగర్వాన్ని ఎప్పుడూ ప్రదర్శించవద్దని తెలుసుకుంది. ★

## జనరల్ నాలెడ్జ్

1. నిప్పును చూసి భయపడటాన్ని ఆంగ్లంలో ఏమంటారు?
2. జాతీయ పౌష్టికాహార సంస్థ ఎక్కడుంది?
3. ముచికుంద్ అని ఏ నదిని పిలుస్తారు?

జవాబులు : 1. పైరోఫోబియా; 2. హైదరాబాద్; 3. తపతి

## మెదడుకు మేత



ఆకాశాన పటం..
కింద తోక..
ఏమిటది?

జవాబు : గాలిపటం

## మంచిమాట



సాకులు చెప్పడం
నేర్చినవారూ
ఇంకేమీ నేర్చుకోలేరు.



# వారఫలాలు

16-22 డిసెంబర్ 2024

## మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

మొదట్లో వివాదాలు నెలకొన్నా సర్దుబాటు కాగలవు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. ముఖ్యమైన కార్యక్రమాలలో విజయం సాధిస్తారు. వ్యాపారులు సమస్యలు అధిగమించి లాభాలబాటలో పయనిస్తారు. రాజకీయవేత్తలు, సాంకేతిక నిపుణులకు మరింత అనుకూలత ఉంటుంది. 18,19తేదీల్లో బంధు విరోధాలు. మనశ్శాంతి లోపిస్తుంది. అంగారక స్తోత్రం పఠించండి.

## వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆదాయానికి మించి ఖర్చులు ఉంటాయి. సోదరులు, స్నేహితులతో తగాదాలు. శారీరక రుగ్మతలు బాధిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు. ప్రత్యర్థుల నుంచి కూడా సమస్యలు. వ్యాపారులకు సామాన్య లాభాలు ఉంటాయి. ఉద్యోగస్తులకు బదిలీలు, మార్పులు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు పర్యటనలు వాయిదా పడతాయి. 19,20 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

## మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

రాబడి ఆశాజనకంగా ఉంటుంది. కాంట్రాక్టర్లకు శుభవార్తలు అందుతాయి. వాహన యోగం. చర్చలు సఫలం. ప్రముఖ వ్యక్తులు పరిచయం కాగలరు. ఇంటి నిర్మాణయత్నాలలో కదలికలు. వ్యాపారులు మరింతగా లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. కళాకారులు సత్కారాలు అందుకుంటారు. 21,22 తేదీలలో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. దక్షిణా మూర్తి స్తోత్రాలు పఠించండి.

## కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

రహస్య సమాచారం తెలుసుకుంటారు. ఆశించిన ఆదాయం సమకూరి ఉత్సాహంగా గడుపు తారు. కుటుంబసమస్యల నుంచి బయటపడతారు. విద్యార్థులకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. యత్నకార్యసిద్ధి. అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు రాగలదు. వ్యాపారులు లాభాల బాటలో పయనిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి దక్కుతుంది. 19,20 తేదీలలో ఖర్చులు అధికం. సోదరులతో కలహాలు. అంగారకస్తోత్రం పఠించండి.

## సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ప్రారంభంలో కొద్దిపాటి చికాకులు, సమస్యలు తప్పకపోవచ్చు. సోదరులు సోదరీలతో ఉత్సాహంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉద్యోగయోగం. స్థిరాస్తి వివాదాలు పరిష్కారం. వాహనయోగం. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులు కొత్త పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు ప్రమోషన్లు లభిస్తాయి. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు. మానసిక ఆందోళన. నృసింహస్తోత్రాలు పఠనం ఉత్తమం

## కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆస్తి వ్యవహారాలలో కొత్త అగ్రిమెంట్లు. ఆదాయం ఆశాజనకం. అనుకున్న కార్యక్రమాలు విజయవంతం. ఇంటి నిర్మాణప్రయత్నాలు ముమ్మరం. చిరకాల ప్రత్యర్థులు స్నేహితులుగా మారతారు. వ్యాపారులు లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు రాగలవు. కళాకారులకు సన్మానాలు. 20,21తేదీల్లో వివాదాలు. మానసిక అశాంతి. కనకదుర్గా దేవి స్తోత్రాలు పఠించండి.

## తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆలోచనలు తక్షణం అమలు చేస్తారు. ఆదాయం సంతృప్తినిస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు. స్థిరాస్తి వివాదాలు, కోర్టు వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. వ్యాపారులకు లాభాలు అందుతాయి. నూతన పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు నూతనోత్సాహం, విదేశీ పర్యటనలు. 16,17 తేదీల్లో ఖర్చులు. మానసిక ఆందోళన. విష్ణుధ్యానం చేయండి.

## వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

దూరపు బంధువులను కలుసుకుని ముఖ్య విషయాలు చర్చిస్తారు. సోదరుల నుంచి ధనలాభాలు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులకు భాగస్వాములతో తగాదాలు తీరతాయి. ఉద్యోగస్తులు కోరుకున్న మార్పులు పొందుతారు. కళాకారులకు అవకాశాలు అప్రయత్నంగా దక్కుతాయి. 18,19 తేదీలలో బంధువిరోధాలు. శారీరక రుగ్మతలు. శివస్తోత్రాలు పఠించండి.

## ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

అనుకున్న రాబడి దక్కి అవసరాలు తీరతాయి.




సింహంభట్ల సుబ్బారావు

6300674054


ఆప్తులు, బంధువులతో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. పరపతి కలిగిన వ్యక్తులతో పరిచయాలు. శత్రువులు కూడా స్నేహితులుగా మారతారు. వ్యాపారులకు మరింత లాభాలు చేకూరుతాయి. ఉద్యోగులు ఒత్తిళ్ల నుంచి బయటపడతారు. సాంకేతిక నిపుణుల యత్నాలు సఫలం. 19,20తేదీల్లో అనుకోని ఖర్చులు. కుటుంబ సమస్యలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

## మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

కార్యక్రమాలు సజావుగా కొనసాగుతాయి. కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారు. జీవితభాగస్వామితో వివాదాలు సర్దుబాటు కాగలవు. దేవాలయాలు సందర్శిస్తారు. కాంట్రాక్టర్లకు ఊహించని టెండర్లు వ్యాపారులకు ఆశించిన లాభాలు అందుతాయి. కొత్త భాగస్వాములు చేరతారు. ఉద్యో గులకు ఉన్నతస్థితి. రాజకీయ వేత్తలకు పదవీయోగాలు. 21,22 తేదీల్లో మానసిక అశాంతి. ఆదిత్య హృదయం పఠించండి.

## కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

నూతన వస్తులాభాలు. స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి చేకూరుతుంది. రియల్ఎస్టేట్‌ల వారికి ఉత్సాహవంతంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు నూతన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగస్తులకు ఊహించని ఇంక్రిమెంట్లు రాగలవు. కళాకారులకు సత్కారాలు. 16,17తేదీలలో వివాదాలు. శారీరక రుగ్మతలు. అంగారకస్తోత్రం పఠించండి

## మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే. ఆలోచనలు అమలు చేస్తారు. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, బంధువులతో సత్సంబంధాలు. కొన్ని వివాదాలు, సమస్యలు నేర్పుగా పరిష్కరించుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు. వ్యాపారులు నూతన పెట్టుబడులతో ముందడుగు వేస్తారు. ఉద్యోగులకు పైస్థాయి అధికారులనుంచి సహాయం. పారిశ్రామికవేత్తలు విదేశీ పర్యటనలు. 17,18తేదీల్లో ఖర్చులు. శివస్తోత్రాలు పఠించండి.

# పదరసం-492

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | | 5 |
| | ■ | | ■ | | ■ | | ■ | ■ | |
| 6 | | | ■ | 7 | | | ■ | 8 | |
| | ■ | ■ | 9 | | ■ | ■ | 10 | ■ | |
| 11 | 12 | | | ■ | ■ | 13 | | 14 | |
| ■ | | ■ | 15 | 16 | | | ■ | | ■ |
| 17 | | | ■ | | ■ | 18 | | | |
| ■ | | ■ | 19 | | 20 | | ■ | | ■ |
| 21 | ■ | 22 | | ■ | | ■ | 23 | | |
| 24 | | | ■ | 25 | | | ■ | | ■ |

## ఆధారాలు

**అడ్డం**

1) విషయంపై గ్రహింపు, పక్షాల ఒప్పందం (5)
4) మహాభారతంలో శంతనుడి భార్య (4)
6) ఒక నది (3)
7) సహకారం (3)
8) ఆలస్యం (2)
9) అంతులేని క్షుద్బాధ (2)
11) గోదావరినది పుట్టిన ప్రదేశం (4)
13) చెలామణి (4)
15) నాణేలు ముద్రించు కార్యాలయం (4)
17) రక్షణకై ధరించే లోహపు తొడుగు, మంత్రం (3)
18) చెల్లాచెదురైన ఖైదు (4)
19) తగినంత స్థలం లేకుండుట, ఏమిచేయాలో తోచని స్థితి (4)
22) సోపానాలు (2)
23) ఎనిమిది వీసెల తూకం (3)
24) కుట్రతో చేతులు కలుపు (3)
25) వెడల్పైన అంగవస్త్రం (3)

**నిలువు**

1) బిచ్చగాని పాత్ర,ఎంతతీసినా తరుగులేనిది(5)
2) పగిలి పోయిన పెద్ద ఢంకా (3)
3) దీనిని తొక్కివచ్చాడు అంటే అదృష్టవంతుడంటారు (4)
4) సరాసరి (3)
5) వ్యతిరేకించి ఎదురు తిరుగుట (5)
9) పటాపంచలైన అడ్డంకి (3)
10) పూరిపాకలకు వాడే గడ్డి (2)
12) తలక్రిందులైన సేద్యం (4)
13) పిల్లికి... ఎలుకకు ప్రాణసంకటం అని సామెత (4)
14) వ్యాసుని మరొకపేరు (6)
16) దర్జీల వద్ద తప్పనిసరి పనిముట్టు (3)
19) సాధారణంగా ఉత్తరాల ముగింపులో ఈ పదం ఉండడం రివాజు (2)
20) రక్షించు (3)
21) అబద్ధం (2)
22) తెగ తినడాన్ని ఇలా అనడం రివాజు (2)

## పదరసం - 491 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పు[1] | ల | క[2] | రిం | త[3] | ■ | అ[4] | స | మ్మ | తి[5] |
| డ | ■ | మ | ■ | క్ష[6] | రీ | ప | ■ | ■ | మ్మి |
| మి[7] | ళి[8] | తం | ■ | శి | ■ | కా | ■ | బ[9] | రి |
| ■ | వ | ■ | క[10] | ల | వ[11] | రం | ■ | ట్ట | ■ |
| అ[12] | ర | కొ | ర | ■ | రు | ■ | శ[13] | బ | రి |
| ల | ■ | ■ | చా[14] | రు | డు | ■ | ■ | య | ■ |
| వి[15] | డు[16] | ద | ల | ■ | ■ | వ[17] | ల[18] | లు | డు[19] |
| ■ | గా | ■ | నం[20] | త్త | పె[21] | ■ | డ | ■ | వీ |
| ■ | జి | ■ | ■ | ■ | న | ■ | క[22] | వ | డ |
| అం[23] | గి | లి | ■ | పె[24] | ద్ద | రి | కం | ■ | కొం |

గోదాదేవిని మధురభక్తికి ప్రతీక, లోకహితైషి అని ఆధ్యాత్మికవేత్తలు సంభావిస్తారు. సమాజ హితమైనదే సాహిత్యమనే ఆలంకారికుల అభిప్రాయం ప్రకారం, ఆమె ఆలపించిన తిరుప్పావై పాశురాలలో సమాజశ్రేయస్సు కనిపిస్తుంది. శ్రీరంగనాథుని పెళ్లాడాలన్న మనోవాంఛతో పాటు సాహిత్యం ద్వారా సమాజ హితాన్ని కోరిన సౌజన్యమూర్తిగా ఆమె సాక్షాత్కరిస్తారు. 'ఏడాదికి మూడు పంటలు పండాలి. చాలినంత వర్షం కురవాలి. గోవులు సమృద్ధిగా పాలు ఇవ్వాలి. ఏ సందర్భంలోనూ 'లేదు' అనే మాట వినిపించకూడదు' అని ఒక పాశురంలో ఆకాంక్షించడం గోదామాత లోక కల్యాణాభిలాషకు ఉదాహరణ.



# గోదాదేవీ! నమోస్తుతే...

సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన నాటి నుంచి నెలరోజుల కాలాన్ని ధనుర్మాసం అంటారు. **'మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరః'** (భగవద్గీత :10-35) అన్నాడు భగవానుడు. 'మార్గం' అంటే ఉపాయం/దారి. 'శీర్షం' అంటే శిరస్సు/ప్రధానం. మార్గశీర్షం అంటే భగవత్ ప్రాప్తిని కలిగించే శ్రేష్ఠమైన మార్గమని పూర్వాచార్యులు నిర్వచించారు. శ్రీమన్నారాయణుడి స్వరూపంగా భావించే ఈ మాసంలో ఆయనను ఆరాధించడం వల్ల వెయ్యేళ్లపాటు చేసే శుభకర్మల ఫలితం లభిస్తుందని బ్రహ్మాండ, స్కాంద, ఆదిత్య పురాణాలు పేర్కొంటున్నాయి.

తమిళనాడులో శ్రీవిల్లిపుత్తూరులో ముకుందాచార్యులు, పద్మావతి దంపతుల పుత్రుడు భట్టనాథుడు (విష్ణుచిత్తుడు) తన జీవితాన్ని భగవత్ సేవకు అంకితం చేశారు. వటపత్రసాయికి నిత్యం తులసి, పూలమాలలను సమర్పిస్తూ, తాను రాసిన కీర్తనలు (తిరుపల్లాణ్డు) గానం చేసేవారు. ఆయన రంగనాథుడికి కైంకర్యం కోసం పెంచుతున్న తులసివనంలో కర్కాటక మాసం, పుబ్బ నక్షత్రంలో చిన్నారి లభించింది. భూమిని 'గో' అంటారు. ఆమె భూదేవి అంశ కనుక, 'గోదా' అనే పేరు కలిగిందని వ్యవహారంలో ఉంది. విష్ణుచిత్తులు 'ఆండాళ్' (కాపాడునది) అని సంబోధించారు. తనను తరింప చేసేందుకు ఆమె తన కుమార్తెగా లభించిందని ఆయన భావన. బాల్యం నుంచే కుమార్తెకు శ్రీకృష్ణ వైభవాన్ని వినిపిస్తుంటే మైమరచి ఆలకించేది. శ్రీకృష్ణుడు ఆడిపాడిన గోపికలలో తాను ఒకరిగా, ఉద్యానవనంలోని తండ్రి కుటీరాన్నే యదునందనుడి రాజ్యంగా భావించుకునేది. ద్వాపరంలో యాదవ కన్యలు జరిపిన ఉత్సవాలను మానసికంగా తనకు అన్వయించుకుంటూ, ఆ అనుభూతికి అక్షరరూపం ఇచ్చింది. అదే 'తిరుప్పావై'. మంచి అలవాట్లతో జీవించాలని, తోటివారికి సాయపడాలని, భగవంతుడిని ఆరాధించాలని ఈ పాశురాలు ప్రబోధిస్తాయి.

లోక శ్రేయస్సుతో పాటు స్వకల్యాణాన్ని అపేక్షించిన గోదాదేవి ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడిని ప్రసన్నం చేసుకునేందుకు ధనుర్మాస వ్రతం పాటించి, రోజుకొకటి కీర్తన చొప్పున (తమిళంలో పాశురాలు) మాసం పాటు ముప్పయ్ కీర్తనలు ఆలపించడం మరో ప్రత్యేకత. ద్వాపరంలో గోకులంలో గోపకాంతలు ఆచరించిన కాత్యాయని వ్రతం గురించి పెరియాళ్వార్ ద్వారా తెలుసుకున్న ఆమె, తాను అవతరించిన శ్రీవిల్లిపుత్తూర్‌ను గోకులంగా, గర్భాలయంలోని వటపత్రసాయిని శ్రీ కృష్ణుడుగా భావించి వ్రతాన్ని ఆచరించారు.

దీనినే శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం, సిరినోము అనీ అంటారు. 'తిరుప్పావై' అనే ఈ తమిళ పదానికి 'తిరు' అంటే శ్రీ, శ్రీప్రదం, లక్ష్మి, సంపద, శ్రేష్ఠం, ఐశ్వర్యం, మోక్షం అనే అర్థాలు ఉన్నాయి. 'పావై' అంటే పాట(లు)లేక వ్రతమని అర్థం. ఈ వ్రత నిర్వహణకు అందరూ అర్హులే. **'యద్య దాచరతి శ్రేష్ఠః తత్తదేవేతరో జనః'** (3-21) అని గీతాచార్యుడే అన్నట్లు శిష్టజనుల ఆచరణ తీరును చూసి పాటించాలి. ధనుర్మాస వ్రతాన్ని ఆచరించేవారు రోజుకో పాశురం గానం చేస్తారు. దీక్ష, పట్టుదల, నియమం, అనుష్ఠానం, ఉపవాసం, పారాయణం, పూజాది ధార్మిక కార్యకలాపమే వ్రతమని పెద్దలు నిర్వచించారు. శ్రద్ధ, ఏకాగ్రత, చిత్తశుద్ధితో లోకహితం కోసం చేసే వ్రతం చక్కని ఫలితాన్నిస్తుందనేందుకు గోదా అనుభవమే నిదర్శనం.

ధనుర్మాసమంతా చేసే పూజలను సాక్షాత్ శ్రీకృష్ణుడే స్వీకరిస్తాడని భక్తుల విశ్వాసం. భారతీయ భక్తి సాహిత్యంలో ఆళ్వార్ దివ్యప్రబంధాలు అత్యంత ప్రముఖ స్థానాన్ని అలంకరించగా, శ్రీకృష్ణుడిని స్తుతిస్తూ గోదాదేవి గానం చేసిన పాశురాలు 'తిరుప్పావై' దివ్యప్రబంధంగా శిఖరాయమానంగా వెలుగొందుతోంది. తిరుమలేశుడికి సుప్రభాతం బదులు సాక్షాత్ భూదేవి అవతారిణి ఆండాళ్ రాసిన తిరుప్పావై పాశురాలను ఈ ధనుర్మాసమంతా వినిపిస్తారు. స్వామిని తులసీ దళాలకు బదులుగా బిల్వ పత్రాలతో అర్చిస్తారు. గోదామాతను సోదరిగా గౌరవించిన రామానుజాచార్యులు ఈ కట్టడి చేశారని వేంకటాచల స్థలపురాణం పేర్కొంటోంది.


## ఆముక్తమాల్యద



స్వామి సేవకోసం పెరియాళ్వార్ సిద్ధపరచిన పూలమాలలను గోదాదేవి ముందుగా ధరించేది. అది తెలియని ఆయన వాటినే స్వామికి సమర్పించేవారు. ఒకరోజు దండలో కనిపించిన శిరోజం కూతురిదిగా గ్రహించి, స్వామి పట్ల తన అపచారానికి కలత చెంది ఆరోజు ఆలయానికి మాలలు పంపలేదు. అదే రోజు రాత్రి శ్రీరంగనాథుడు ఆయనకు కలలో కనిపించి 'గోదా ధరించిన మాలలే నాకు ఇష్టం. ఆమెను పరిణయమాడతాను' అని అభయం ఇచ్చాడు. ఆయనను పరిణయమాడిన ఆండాళ్ శ్రీవారిలో ఐక్యమై, 'రంగనాయకి'గా ఆరాధనీయ అయ్యింది. ఆమెకు 'శూడికొడుత్త నాచ్చియార్, ఆముక్తమాల్యద' అనే పేర్లు బాగా ప్రాచుర్యంలో ఉన్నాయి. స్వామి కోసం తయారైన పూలమాలలు ఆమె ధరించిన తర్వాతే స్వామికి చేరేవి కాబట్టి ఆమెకు 'శూడి కొడుత్త నాచ్చియార్' (సంస్కృతీకరణ రూపం 'ఆముక్తమాల్యద) అని వ్యవహారంలోకి వచ్చింది. రామానుజాచార్యుల శిష్యులు అనంతాచార్యులు ఆమెను మొదటిసారిగా 'ఆముక్తమాల్యద' అని వ్యవహరించినట్లు ఆయన కావ్యం 'ప్రసన్నామృతం' పేర్కొంటోంది. అనంతర కాలంలో శ్రీకృష్ణదేవరాయలు ఆ పేరునే శీర్షికగా కావ్యరచన చేశారు.




డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్,

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు













వెల : ₹.300/- వెల : ₹.200/- వెల : ₹.100/- వెల : ₹.360/- వెల : ₹.200/-















వెల : ₹.499/- వెల : ₹.300/- వెల : ₹.120/- వెల : ₹.300/- వెల : ₹.250/-












వెల : ₹.350/- వెల : ₹.799/- వెల :₹.399/- వెల : ₹.549/- వెల : ₹.400/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 08

## జయ జయహే తెలంగాణ.. జననీ జయకేతనం...



# తెలంగాణ తల్లి

ప్రారంభకులు :
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
**శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు**

తేది : 09 డిసెంబర్, 2024
సమయం : సాయంత్రం 6 : 05 గం.లకు,
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం